తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం 15.01.2024 | సంపుటి : 10 సంచిక : 186 | పేజీలు : 12 వెల: రూ. 4/-
Follow :
RNI NO.APTEL / 2013 /50370
హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి 9848328698

సామాన్యుని స్వరం
జనం గోసల గొంతుక జనంసాక్షి ఇది ప్రజల ఛానల్
JANAMSAKSHI TV

## భారీ పెట్టుబడులే లక్ష్యంగా

# సీఎం రేవంత్ దావోస్ పర్యటన



### 70 అంతర్జాతీయ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతో భేటి అయ్యే అవకాశం

### వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో తెలంగాణ బలాబలాలు, ప్రాధాన్యతలను చాటి చెప్పనున్న రేవంత్‌రెడ్డి

### తెలంగాణ ఏర్పడిన తర్వాత వరల్డ్ ఎకనామిక్ ఫోరానికి వెళ్ళే బృందానికి తొలిసారి నేతృత్వం వహిస్తున్న ముఖ్యమంత్రి

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణకు భారీఎత్తున పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా తమ దావోస్ పర్యటన సాగునున్నది.తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అనుకూలతలు, బలాబలాలు, తమ ప్రాధాన్యతలను వరల్డ్ ఎకనామిక్ ఫోరం వేదిక ద్వారా చాటి చెప్పబోతోంది. ఈ నెల 15 నుంచి 19వ తేదీ వరకు స్విట్జర్లాండ్ లోని దావోస్ లో జరగనున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం 54వ వార్షిక సమావేశంలో పాల్గొనడానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ అధికారిక బృందం వెళ్తున్న విషయం తెలిసిందే.. వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సమావేశంలో పాల్గొనాల్సిందిగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన కొద్ది రోజుల్లోనే ఆహ్వానం అందింది తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రపంచ ఆర్థిక ఫోరం సమావేశానికి వెళ్తున్న రాష్ట్ర అధికారిక బృందానికి ముఖ్యమంత్రి నేతృత్వం వహించడం ఇది తొలిసారి. ఈ బృందంలో ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి తో పాటు ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి కూడా ఉన్నారు. విదేశీ, భారతీయ పారిశ్రామికవేత్తలను కలుసుకొని కొత్త ప్రభుత్వ విజన్ ప్రాధాన్యతలను వివరిం చడానికి వరల్డ్ ఎకనామిక్ ఫోరం అవకాశం ఇస్తుంది. ఐటీ రంగంలో అగ్రగామిగా, లైఫ్ సైన్సె స్ రంగానికి హబ్ గా ఉన్న తెలంగాణ బలాలను ప్రపంచానికి చాటి చెప్పి పెట్టుబడులను ఆకర్షించడానికి ఇది చక్కటి వేదిక. మూడు రోజుల దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి దాదాపు 70 మందికి పైగా పారిశ్రామిక దిగ్గజాలను కలవబోతున్నారు.తాము సమావేశం కాబోతున్న వారిలో నొవర్తీస్, మెడ్ ట్రానిక్స్, ఆస్ట్రాజనిక, గూగుల్, యుబర్, మాస్టర్ కార్డ్, బేయర్, ఎల్డీసీ, యూపీఎల్ తదితర అంతర్జాతీయ కంపెనీల సీఈఓ లు, సీఎక్సోఓ లు ఉన్నారని తెలిపారు. భారత్ కు చెందిన టాటా, విప్రో, హెచ్ సీఎల్ టెక్, జేఎస్ డబ్లు, గోద్రెజ్, ఎయిర్ టెల్, బజాజ్ వంటి సంస్థల ప్రతినిధులతో భేటీ అవ్వడమే కాకుండా సిఐఐ, నాస్కం వంటి వ్యాపార ఛాంబర్స్ ప్రతినిధులతో సమావేశం అవుతారు. దావోస్ పర్యటన విజయవంతం కావడానికి ఏ ఒక్క అవకాశాన్ని కూడా వదిలికుండా ఫార్మా, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, డిఫెన్స్ మరియు ఏరోస్పేస్, ఆహార శుద్ధి, పునరుత్పాదక ఇంధనం వంటి రంగాల్లో పెట్టుబడుల ఒప్పందాలపై సంతకాలు చేసే అవకాశం ఉంది తొలిసారి దావోస్ పర్యటనలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మిగతా 2లో..

### మతసామరస్యం,శాంతిపునరుద్ధరణకే

# ఈ యాత్ర:రాహుల్

### ప్రజాహృదయాలను అధ్యయనం చేస్తా

### మణిపూర్‌లో 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' షురూ



**ఇంఫాల్(జనంసాక్షి):**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో 'భారత్ జోడో న్యాయ్ యాత్ర ప్రారంభమైంది.మణిపూర్‌లోని తౌబాల్ జిల్లా లో దీనికి శ్రీకారం చుట్టారు. యాత్ర ప్రారంభో త్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాహుల్ ప్రసంగించారు. రాష్ట్రంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైందని పేర్కొన్నారు. అల్లర్లతో అట్టుడికిన మణిపూర్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇంతవరకూ సందర్శించలేదని విమర్శిం చారు. ఈ రాష్ట్రం భారత్‌లో అంతర్భాగం కాదని భావిస్తున్నారేమో నని వ్యాఖ్యానించారు.రాజ్యాంగ ప్రవేశికను రక్షించేందుకు రాహుల్ పోరాడుతు న్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. భాజపా మతాన్ని రాజకీయాలతో కలుపుతూ.. ప్రజలను రెచ్చగొడుతోందని ఆరోపిం చారు. తాము లౌకికవాదం, సమానత్వం, సామా జిక న్యాయం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. మణిపూర్ ప్రజల ఓట్లను అడిగేందుకే ప్రధాని మోదీ ఇక్కడికి వచ్చారని, కానీ.. వారు బాధలో ఉన్నప్పుడు రాలేదని మర్శించారు.అంతకుముందు ఇంఫాల్ విమానాశ్రయానికి చేరుకున్న రాహుల్ గాంధీకి కాంగ్రెస్ మద్దతుదారులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఆయన నేరుగా 'ఖోం గ్జోమ్ యుద్ధ స్మారకం' వద్దకు వెళ్లారు. 1891 ఆంగ్లో- మణిపూర్ యుద్ధంలో అమరులైనవారికి నివాళులర్పించారు. అనంతరం

మిగతా 2లో..

# నాలుగు ఎమ్మెల్సీ అభ్యర్థుల కసరత్తు పూర్తి


### గవర్నర్ కోటాలోనే కోదండరాం • తుది దశకు చేరుకున్న కసరత్తు

### నామినేటెడ్ పదవుల భర్తీ అంశమూ కొలిక్కి



**హైదరాబాద్, జనవరి 14 (జనంసాక్షి) :** కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక, నామినేటెడ్ పదవుల భర్తీ అంశం తుదిదశకు చేరింది. పేర్లు ఖరారు చేసేందుకు ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళ్లగా.. గవర్నర్ కోట కింద రెండు, ఎమ్మెల్యే కోటా కింద రెండు ఎమ్మెల్సీలు భర్తీ చేసేందుకు కసరత్తు చేసినట్టు తెలిసింది. నాలుగు ఎమ్మెల్సీల్లో గవర్నర్ కోటాలో ఒకటి తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాంకు, మిగిలిన మూడు బీసీ, మైనార్టీ, ఓసీకి ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం.రేవంత్, దీపా దాస్ మున్షీ, సునీల్ కనుగోలు ఇప్పటికే ఒక దఫా సమావేశమై ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై చర్చించారు. శాసనసభ ఎన్నికల సమయంలో టికెట్లు ఇవ్వలేని నాయకులకు ఎమ్మెల్సీలు, నామినేటెడ్ పదవులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా రాష్ట్ర ఇన్‌ఛార్జి కార్యదర్శులు ఓ జాబితాను రేవంత్ రెడ్డి, దీప దాస్‌మున్షి, సునీల్ కొనుగోలు ఇచ్చినట్లు సమాచారం. దీనిపై చర్చించిన ఈ ముగ్గురు నిర్ణయానికి వచ్చిన పేర్లపై తాజాగా కేసీ వేణుగోపాల్‌తో సమాలోచనలు చేసినట్టు తెలిసింది. నేడో లేదా రేపో తుదిజాబితాపై అధిష్ఠానంతో ఆమోదముద్ర వేయించి ప్రకటించే అవకాశం ఉంది. ఎమ్మెల్యే కోటా ఎంపిక పూర్తి కాగానే ఈ నెల 18 లోపు సంబంధిత అభ్యర్థులు నామినేషన్లు వేయాల్సి ఉంది. శాసనసభలో ఉన్న బలాబలాలను పరిశీలనలోకి తీసుకున్నట్లయితే ఎమ్మెల్యే కోటా రెండు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయంగా కనిపిస్తోంది. ఇక రాష్ట్రంలో 30 నామినేటెడ్ కార్పొరేషన్ పదవులు కూడా కాంగ్రెస్ ఖరారు చేసినట్టు తెలుస్తోంది. అయితే సీఎం విదేశీ పర్యటన తర్వాతే నామినేటెడ్ పోస్టులపై ప్రకటన రానుంది.

## సెలవు



ప్రజలకు, పాఠకులకు, ప్రకటన కర్తలకు **సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు.** పండుగ సందర్భంగా కార్యాలయానికి సెలవు. కావున రేపటి సంచిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం



### ఎగుమతులపై నిషేధం కొనసాగుతుంది

**కేంద్రమంత్రి పీయూష్ గోయల్**

**ఢిల్లీ(జనంసాక్షి):** గోధుమలు, బియ్యం, పంచదార ఎగుమతులపై ఉన్న ఆంక్షల్ని ఎత్తి వేసే ప్రతిపాదన ప్రస్తుతం

మిగతా 2లో..

# బీఆర్ఎస్, బీజేపీలు ఒక్కటే

### బండి వ్యాఖ్యలతో అది మళ్లీ రుజువైంది:మంత్రి పొన్నం

- కరీంనగర్ స్మార్ట్ సిటీపనుల్లో అక్రమాలు జరిగితే గంగుల, బండి సంజయ్‌లు స్పందించలేదు
- ఎంపీ ఎన్నికల్లో వారికి ఓట్లడిగే హక్కులేదని వ్యాఖ్య



**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):** పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కేసీఆర్‌కు అమ్ముడుపోతారన్న బీజేపీ ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు.బండి సంజయ్ వ్యాఖ్యలతో బీఆర్ఎస్, బీజేపీలు ఒకటేనని మరోసారి బయటపడిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ రెండుగా చీలి పోతుందని చెప్పారు. మంగళ సూత్రాలు అమ్మిన సంజయ్‌కి ఇప్పుడు లక్షల రూపాయలతో కటౌట్స్ పెట్టుకునే డబ్బులు ఎక్కడివని ప్రశ్నించారు. కరీంనగర్‌లో ఆదివారం పొన్నం మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. కరీంనగర్ పార్లమెంటుకు బండి సంజయ్ తెచ్చిన నిధులు శూన్యమని పొన్నం విమర్శించారు.'శాస్త్రం ప్రకారం ప్రాణప్రతిష్ఠ పండితులు చేస్తారు. అయోధ్య దేవాలయం నిర్మాణం ఇంకా పూర్తి కాకుండానే

మిగతా 10లో..

### కాంగ్రెస్‌ను కూల్చేందుకు కేసీఆర్ ప్రయత్నాలు

**బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు**



10లో

### బీజేపీ, కాంగ్రెస్ మళ్లీ కలుస్తాయి:కేటీఆర్

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో రాజకీయం హీటెక్కుతోంది. రానున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. కాంగ్రెస్ పార్టీలో చాలా మంది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

మిగతా 2లో..

# ఎంపీ ఎన్నికల్లో సత్తా చాటుతాం

### 13 నుంచి 14 సీట్లు గెలుస్తాం: మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



**హైదరాబాద్(జనంసాక్షి):**గత బీఆర్ఎస్ ప్రభుత్వం హుజూర్నగర్ నియోజకవర్గాన్ని ఇండస్ట్రియల్ పార్కుగా అభివృద్ధి చేస్తామని మోసం చేసిందన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఐదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని... అప్పు చేసి కట్టిన కాళేశ్వరం మూడేండ్లలోనే కూలిపోయిందని ఉత్తమ్ మండిపడ్డారు. జనవరి 14వ తేదీ ఆదివారం సూర్యాపేట జిల్లా మేళ్ల చెరువు మండల కేంద్రంలో శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు మంత్రి ఉత్తమ్. ఈ సందర్భంగా ఆలయ పండితులు.. మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో 13 నుంచి14 లోక్‌సభ స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. నల్గొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మూడు లక్షల మెజారిటీతో విజయం సాధిస్తారని ఆయన జోష్యం చెప్పారు. ఈ ప్రాంత అభివృద్ధి కొరకు ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. గత పదేళ్లలో కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నేతలే లాభపడ్డారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పూర్తిగా అవినీతిమయం.. లిఫ్ట్

మిగతా 10లో..

# మార్చి 15న నాటికి భారత్ బలగాలను ఉపసంహరించండి

- భారత అధికారులను కోరిన మాల్దీవుల ప్రతినిధులు
- మాది చిన్న దేశమయినంతమాత్రాన బెదిరించడం సరికాదు
- మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు




**మాలే (జనంసాక్షి):**మాల్దీవుల నుంచి భారత సైన్యాన్ని వెనక్కి పిలిపించాలన్న అభ్యర్థనపై ఇరు దేశాల అధికారులు ఆదివారం మాలేలోని విదేశాంగ శాఖ కార్యాలయంలో సమావేశమై చర్చించారు.మార్చి 15 నాటికి ఉపసంహరణ ప్రక్రియ పూర్తి చేయాలని తమ అధ్యక్షుడు చెప్పినట్లు మాల్దీవుల అధికారులు భారత హైకమిషనర్‌కు తెలిపారు. దాంతోపాటు భారత్‌తో చేసుకున్న ద్వైపాక్షిక ఒప్పందాలను కూడా సమీక్షించనున్నట్టు ఆ దేశ సమాచార వ్యవహారాల మంత్రి ఇబ్రహీం ఖలీల్ స్థానిక వార్తా పత్రికకు వెల్లడించారు . గతంలో మానవతా అవసరాల కోసం భారత్ ఇచ్చిన రెండు హెలికాప్టర్లను వినియోగించడం ఆపేయాలని అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు ఆదేశించినట్లు తెలిపారు. ప్రస్తుతం మాల్దీవుల్లో 77 మంది భారత సైనిక సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. గతేడాది నవంబరులో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని

మిగతా 2లో..

# ప్రపంచాన్ని వణికిస్తున్న మరో వైరస్

### గబ్బిలాల్లో గుర్తించిన శాస్త్రవేత్తలు • మానవులకు సోకే ప్రమాదముందని హెచ్చరిక



**జెనీవా(జనంసాక్షి):** గబ్బిలాల నుంచి మానవులకు సోకే ప్రమాదం ఉన్న మరో కొత్త వైరస్‌ను థాయ్‌లాండ్‌లో గుర్తించినట్లు న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న 'ఎకోహెల్త్ అలయన్స్' అనే పరిశోధనా సంస్థ తెలిపింది. దీన్ని ఇంతకు ముందెప్పుడూ చూడలేదని ఇటీవల జరిగిన 'ప్రపంచ ఆరోగ్య సంస్థ సమావేశంలో శాస్త్రవేత్త డాక్టర్ పీటర్ దస్జాక్ వెల్లడించారు. చైనాలోని వుహాన్ ల్యాబ్‌లో గతంలో పరిశోధనలు జరిపిన ఈ ఎకోహెల్త్‌పై గతంలో అనేక వివాదాలు చుట్టుముట్టాయి.

మిగతా 10లో..

# ఎదురుదాడి తప్ప మరో మార్గం లేదు



### హౌతీలపై సైనిక చర్యను సమర్థించుకున్న బ్రిటన్

**బ్రిటన్(జనంసాక్షి):** ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలపై దాడుల విషయంలో హౌతీలపై సైనిక చర్య తప్ప తమకు మరో మార్గం లేదని బ్రిటన్ విదేశాంగ మంత్రి డేవిడ్ కామెరూన్ పేర్కొన్నారు.అమెరికాతో కలిసి దాడులు చేయడానికి ముందు.. హౌతీలను పలు మార్లు

మిగతా 2లో..



## మతసామరస్యం,శాంతిపునరుద్ధరణకే ఈ యాత్ర: రాహుల్

'న్యాయ్ మైదాన్'కు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. మణిపుర్ నుంచి ముంబయి వరకు సాగే యాత్రను ప్రారంభించారు.'భారత్ జోడో న్యాయ్ యాత్ర' మొత్తం 110 జిల్లాలు, 100 లోక్‌సభ స్థానాలు, 337 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 67 రోజుల పాటు 6,713 కిలోమీటర్ల మేర కొనసాగనుంది. మార్చి 20 లేదా 21 తేదీల్లో ముంబయిలో ముగుస్తుంది. దీని ద్వారా సార్వత్రిక ఎన్నికల ముందు నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఎన్నికలకు దీనికి సంబంధం లేదని, ఇదో సైద్ధాంతిక యాత్ర అని పేర్కొంది.



# భారీ పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ దావోస్ పర్యటన

దక్కింది ఆయనను వరల్డ్ ఎకనామిక్ ఫోరం కాంగ్రెస్ సెంటర్ లో మాట్లాడవలసిందిగా ఆహ్వానించారు. అక్కడ జరగబోయే చర్చగోష్టిలో పురోగమిస్తున్న వైద్యరంగంపై అభిప్రాయాలను పంచుకుంటారు. "ఫుడ్ సిస్టమ్స్ అండ్ లోకల్ యాక్షన్" అనే అంశంపై జరగనున్న అత్యున్నత స్థాయి సదస్సులో పాల్గొని అగ్రి - ఎకానమీ పై వాతావరణ మార్పుల ప్రభావం రైతుల జీవనోపాధిని పరిరక్షించడానికి వాతావరణం ప్రకారం సాగే వ్యవసాయాన్ని ప్రోత్సహించే చర్యలపై ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. ఏఐ పరిశ్రమ వర్గాలు ఏర్పాటు చేస్తున్న చర్చా వేదికలో "డెవలపింగ్ స్కిల్స్ ఫర్ ఏఐ" అనే అంశంపై తాను మాట్లాడడమే కాకుండా టెక్ కంపెనీలు, వర్తక సంస్థలు, ప్రవాసీ భారతీయ పారిశ్రామికవేత్తలను కూడా కలుసుకుంటారు. ఈ పర్యటనలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం అధ్యక్షుడు బ్రెండే బోర్జ్ తో సమావేశం అవుతామని ప్రకటించారు. తెలంగాణతో వరల్డ్ ఎకనామిక్ ఫోరంకు బలమైన వ్యవస్థీకృత సంబంధాలు ఉన్నాయని, హెల్త్ కేర్ మరియు లైఫ్ సైన్సెస్ రంగంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరానికి సంబంధించిన సెంటర్ ఫర్ 4త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ (సీ4ఐఆర్) సదస్సు హైదరాబాదులో జరగబోతున్న విషయాన్ని గుర్తు చేశారు. వ్యవసాయం ఆహార శుద్ధి రంగాల్లో సాంకేతిక ఉపక్రమణలకు ఆ సంస్థ క్రియాశీలకంగా మద్దతిస్తోంది

## ఎగుమతులపై నిషేధం కొనసాగుతుంది

ప్రభుత్వానికి లేదని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ స్పష్టం చేశారు.అలాగే గోధుమలు, పంచదారను దిగుమతి చేసుకునేదీ లేదని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని విలేకరుల సమావేశంలో వెల్లడించారు. దేశంలో పెరుగుతున్న ధరల్ని నియంత్రించే చర్యల్లో భాగంగా ప్రభుత్వం అనేకమార్లు ఎగుమతులపై ఆంక్షలు విధిస్తూ వచ్చింది. 2022 మే నెలలో గోధుమ ఎగుమతులపై ఆంక్షలు విధించింది. 2023 జులై నుంచి బాస్మతీయేతర ఎగుమతులపై, 2023 అక్టోబరులో పంచదార ఎగుమతులపై ఆంక్షల్ని పొడిగిస్తూ వచ్చింది. ఈ మూడింటిపై ప్రస్తుతం అమల్లో ఉన్న ఆంక్షల్ని ఎత్తివేయబోమని కేంద్రం స్పష్టం చేసింది.

## మాంజా దారం మెడకు చుట్టుకొని సైనికుడి మృతి

### హైదరాబాద్‌లో పండగవేళ విషాదం



హైదరాబాద్(జనంసాక్షి): మాంజా దారం మెడకు చుట్టుకొని సైనికుడు మృతి చెందిన ఘటన హైదరాబాద్ లంగర్‌హౌస్‌లో చోటు చేసుకుంది. విశాఖపట్నానికి చెందిన కోటేశ్వరరెడ్డి కొన్నాళ్లుగా సైన్యంలో పనిచేస్తున్నారు.విధులు ముగించుకొని ద్విచక్రవాహనంపై ఇంటికి తిరిగి వెళ్తుండగా లంగర్‌హౌస్ పైవంతెన వద్ద పతంగుల మాంజా దారం మెడకు చుట్టుకొని తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే సమీప ఆస్పత్రిలో చేర్పించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# ఎదురుదాడి తప్ప మరో మార్గం లేదు

హెచ్చరించామని తెలిపారు. కీలకమైన జల రవాణా మార్గాన్ని హౌతీలు అడ్డుకుంటే.. యూకేలో నిత్యావసరాల ధరలు పెరిగిపోతాయన్నారు. స్వేచ్ఛాయుత సముద్రయానాన్ని రక్షించేందుకు తాము అమెరికాతో కలిసి దాడుల్లో పాల్గొన్నట్లు వివరించారు. "భవిష్యత్తులో హౌతీలు తీరు మార్చుకోకుండా దాడులు కొనసాగిస్తే.. బ్రిటన్ దళాలు మరోసారి యెమెన్‌పై దాడి చేయడానికి వెనుకాడవు. మా మిత్ర దేశాలతో చర్చలు జరుపుతున్నాం. మేం చెప్పిన మాటలను చేతల్లో కూడా చూపిస్తాం. హమాస్‌కు మద్దతుగా దాడులు చేస్తున్నామంటూ హౌతీలు చెప్పటం సరికాదు. ప్రపంచ దేశాలకు చెందిన అన్ని నౌకలపై వారు దాడులు చేస్తున్నారు. భవిష్యత్తులో కూడా మా సంకీర్ణ దళాల కార్యాచరణ ఇలాగే కొనసాగుతుంది. ఇరాన్ సాయంతో పెంచుకున్న హౌతీల సామర్థ్యాలను ధ్వంసం చేస్తాం" అని కామెరూన్ హెచ్చరించారు.బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ అంతర్గతంగా వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. హౌతీలపై దాడుల విషయంలో ప్రభుత్వం పార్లమెంట్‌కు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని ప్రతిపక్షాలు విమర్శించాయి. ఈ దాడులపై సునాక్ సోమవారం ఎంపీల ఎదుట ప్రకటన చేయనున్నారు. ప్రపంచం చాలా అస్థిరతలో ఉందన్నారు. దాడులు చేయకుండా చూస్తూ ఊరుకొని.. ఆ తర్వాత పరిణామాలను ఎదుర్కొనే స్థితిలో బ్రిటన్ లేదన్నారు.మరోవైపు శనివారం అమెరికా దళాలు చేసిన దాడులు తమపై ఏమాత్రం ప్రభావం చూపలేదని హౌతీల ప్రతినిధి వెల్లడించారు.

### ఇంకా అట్టుడుకుతున్న పశ్చిమాసియా

**గాజాస్ట్రిప్(జనంసాక్షి):**భీకర దాడులు.. ఆకలి కేకలు.. 23 వేలకుపైగా మరణాలు.. లక్షలాదిమంది నిరాశ్రయులు.. విస్తరిస్తున్న ఘర్షణలు.. వీటన్నింటికీ ఎప్పుడు తెరపడుతుందో తెలియని దుస్థితి - ఇదీ ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య యుద్ధం సాగుతున్న తీరు.అక్టోబరు 7న హమాస్ దాడులకు టెల్‌అవీవ్ ప్రతిస్పందనతో మొదలైన ఈ పోరు.. ఆదివారంతో 100 రోజులకు చేరుకోనుంది. 1948లో ఇజ్రాయెల్ ఏర్పడిన తర్వాత ఈ దేశానికి, పాలస్తీనీయులకు మధ్య సాగుతున్న ఈ సుదీర్ఘ ఘర్షణ.. పశ్చిమాసియాలోనూ యుద్ధ జ్వాలలు రేపుతోంది. దక్షిణాఫ్రికా ఫిర్యాదుతో ఈ వ్యవహారం అంతర్జాతీయ కోర్టుకూ చేరింది.హమాస్ మిలిటెంట్ల దాడుల్లో ఇజ్రాయెల్‌లో 1200 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. 250 మందిని బందీలుగా గాజాకు తీసుకెళ్లారు. దేశ చరిత్రలోనే ఇది అత్యంత భీకర దాడి. అనూహ్య పరిణామంతో ఉలిక్కిపడ్డ నెతన్యాహు ప్రభుత్వం.. ఉగ్ర సంస్థ నిర్మూలనే లక్ష్యంగా యుద్ధం ప్రకటించింది. ఇప్పటివరకు 100 మందికిపైగా బందీలను విడిపించుకోగలిగింది. మిగిలిన వారినీ స్వదేశానికి తీసుకురావాలంటూ పౌరుల నుంచి ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. మెరుపు దాడుల విషయంలో నిఘా వైఫల్యంపై స్థానిక భద్రతా అధికారులు క్షమాపణలు చెప్పారు. ప్రధాని నెతన్యాహు.. గాజాపై కఠిన వైఖరి అవలంబిస్తున్నారు.భీకర దాడులతో గాజా అల్లకల్లోలమైంది. అప్పటికే

## ఆరని యుద్ధజ్వాలలు

దుర్భర జీవనం సాగిస్తున్న పాలస్తీనీయుల పరిస్థితి మరింత దిగజారింది. దాడుల్లో 23 వేలమందికిపైగా మృతి చెందినట్లు స్థానిక ఆరోగ్య విభాగం చెబుతోంది. 23 లక్షల జనాభాలో 80 శాతం చెల్లాచెదురైంది. సగానికిపైగా నివాసాలు ధ్వంసమయ్యాయి. దిగ్బంధం కారణంగా.. ఆహారం, నీరు, ఔషధాలు, ఇతర నిత్యవసరాల కొరతతో స్థానికులు అల్లాడిపోయారు. అతిపెద్ద ఆస్పత్రి 'అల్-షిఫా' వద్ద దారుణ పరిస్థితులు కొనసాగాయి. గాజా నివాసయోగ్యం కాని ప్రదేశంగా మారిందని ఐరాస మానవతా విభాగం చీఫ్ మార్టిన్ గ్రిఫిత్స్ ఇటీవల పేర్కొనడం అక్కడి దుస్థితిని ప్రతిబింబిస్తోంది.హమాస్ దాడి అనంతరం లెబనాన్‌లోని హెజ్‌బొల్లా మిలిటెంట్లు కూడా దాడులు ప్రారంభించారు. ఇటీవల బీరుట్ సమీపంలో హమాస్ డిప్యూటీ రాజకీయ నేత సలేహ్ అరౌరిని ఇజ్రాయెల్ హతమార్చినట్లు ఆరోపణలు రావడంతో.. 60కి పైగా రాకెట్లతో మిలిటరీ స్థావరాలపై దాడులు చేశారు. టెల్‌అవీవ్ సైతం అనేక మంది హెజ్‌బొల్లా కమాండర్లను వైమానిక దాడుల్లో హతమార్చినట్లు తెలిపింది. అదే సమయంలో యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదారులు ఎర్ర సముద్రంలో సరకు రవాణా నౌకలను లక్ష్యంగా చేసుకున్నారు. డ్రోన్లు, క్షిపణులతో వరుస



దాడులకు దిగారు. దీంతో అమెరికా, బ్రిటన్ సైన్యాలు శుక్రవారం తెల్లవారుజామున తొలిసారి ప్రతీకార దాడులు నిర్వహించాయి.యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. హమాస్‌ను తుడిచిపెట్టేవరకు పోరాడతామని నెతన్యాహు చెబుతున్నారు. అది భ్రమేనని ఆ సంస్థ పేర్కొంటోంది. అమెరికా సహా ప్రపంచ దేశాలు.. పాలస్తీనా అథారిటీకి గాజా పాలనాపగ్గాలు అందించాలని కోరుకుంటున్నాయి. ద్విదేశ పరిష్కారం దిశగా అడుగులు వేయాలని సూచిస్తున్నాయి. భారత్ సైతం ఇదే స్పష్టం చేస్తోంది. దీనికి ఇజ్రాయెల్ అభ్యంతరం చెబుతోంది.

# పదేళ్ల భాజపా అన్యాయంపైనే 'న్యాయ్' యాత్ర

### కాంగ్రెస్ పార్టీ ప్రకటన

**ఇంఫాల్(జనంసాక్షి):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తలపెట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర ఆదివారం ప్రారంభం కానుంది.ముందుగా అనుకున్నట్లు మణిపుర్ రాజధాని ఇంఫాల్ నుంచి కాకుండా.. తౌబాల్ జిల్లాలోని ఓ ప్రైవేటు స్థలం నుంచి యాత్ర మొదలుకానుంది. ఈ యాత్రకు ఎన్నికలకు సంబంధం లేదని, ఇదో సైద్ధాంతిక యాత్ర అని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని పదేళ్ల అన్యాయానికి వ్యతిరేకంగా ఈ భారత్ జోడో న్యాయ్ యాత్ర నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ పేర్కొన్నారు.యాత్ర ప్రారంభానికి ముందు ఇంఫాల్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పదేళ్లలో ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా జరిగిన అన్యాయాలను దృష్టిలో పెట్టుకుని ఈ యాత్ర చేపట్టినట్లు రమేశ్ తెలిపారు. ఒక రాజకీయ పార్టీగా ఈ యాత్ర చేపడుతున్నప్పటికీ.. ఇది పూర్తిగా సైద్ధాంతిక యాత్ర అని చెప్పారు. 15 రాష్ట్రాల్లోని 100 లోక్‌సభ స్థానాల గుండా ఈ యాత్ర సాగుతుందని తెలిపారు. ఇంతకుముందు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తరహాలో ఇదీ విజయవంతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో ప్రజా సమస్యలను ప్రస్తావించడానికి అనుమతివ్వకపోవడం వల్లే ఈ యాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు.భారత్ జోడో న్యాయ్ యాత్ర మొత్తం 6,713 కిలోమీటర్ల మేర కొనసాగనుంది. ఇది పూర్తిగా పాదయాత్ర కాదు. కొంత భాగం బస్సు యాత్ర కూడా ఉంటుంది. మొత్తం 110 జిల్లాలు, 100 లోక్‌సభ స్థానాలు, 337 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 67 రోజుల పాటు ఈ యాత్ర సాగనుంది. మార్చి 20 లేదా 21 తేదీల్లో ముంబయిలో యాత్ర ముగుస్తుంది. ఈ యాత్ర ద్వారా సార్వత్రిక ఎన్నికల ముందు నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది.



# మార్చి 15న నాటికి భారత్ బలగాలను ఉపసంహరించండి

ముయిజ్జు భారత్‌ను కోరారు.అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత చైనా పర్యటనకు వెళ్లిన ఆయన పలు ఒప్పందాలు చేసుకున్నారు. శనివారం స్వదేశానికి వచ్చిన తర్వాత ఏ దేశం పేరు ప్రస్తావించకుండా కీలక వ్యాఖ్యలు చేశారు. భౌగోళికంగా చిన్న దేశం అయినంత మాత్రాన తమను బెదిరించడం తగదని, అందుకు ఎవరికీ లైసెన్సు ఇవ్వలేదని అన్నారు. మరోవైపు మాల్దీవుల అంతర్గత వ్యవహారాల్లో ఏ దేశం జోక్యం చేసుకున్నా గట్టిగా వ్యతిరేకిస్తామని చైనా ప్రకటించింది. అధికారం చేపట్టిన కొన్ని నెలల్లోనే మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జుకు ఎదురుదెబ్బ తగిలింది. రాజధాని మాలె మేయర్ ఎన్నికల్లో ఆయన పార్టీ 'పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ ఘోర ఓటమి చవిచూసింది.భారత అనుకూల పార్టీ అయిన 'మాల్దీవియన్ డెమోక్రటిక్ పార్టీ శనివారం ఘనవి జయం సాధించింది. భారత్‌తో దౌత్యపరమైన విభేదాలు కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం.మాలె మేయర్‌గా ఎండీపీకి చెందిన ఆదమ్ అజీమ్ ఎన్నికయ్యారు. అధ్యక్ష అభ్యర్థిగా బరిలో దిగేంత వరకు ఆ పదవిలో ముయిజ్జు కొనసాగారు. అజీమ్ గెలుపును మాల్దీవుల మీడియా 'అఖండ విజయం'గా అభివర్ణించింది. ఎండీపీకి ప్రస్తుతం భారత అనుకూల విధానాలను అనుసరించే మాజీ అధ్యక్షుడు మహమ్మద్ సొలిహ్ నాయకత్వం వహిస్తున్నారు. చైనా అనుకూల వైఖరి ప్రదర్శిస్తున్న ముయిజ్జు చేతిలో అధ్యక్ష ఎన్నికల్లో ఆయన ఓటమిపాలయ్యారు. మేయర్ గెలుపు ఎండీపీకి రాజకీయంగా కలిసొస్తుందని అక్కడి రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.భారత ప్రధాని మోదీ, లక్షద్వీప్‌పై మాల్దీవుల మంత్రులు, ఎంపీలు నోరు పారేసుకున్న నేపథ్యంలో ఇరు దేశాల మధ్య దౌత్య విభేదాలు తలెత్తిన విషయం తెలిసిందే. దీంతో పర్యాటక ఆధారిత దేశమైన మాల్దీవులకు ఎవరూ వెళ్లొద్దని సామాజిక మాధ్యమాల్లో భారత్‌లోని వివిధ వర్గాల నుంచి జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ పిలుపునకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల నుంచీ మద్దతు లభించింది. మాల్దీవులకు బదులు మన లక్షద్వీప్‌నకు వెళ్లాలని సూచిస్తున్నారు.కాగా "భౌగోళికంగా మాది చిన్న దేశమే కావచ్చు. అంతమాత్రాన మమ్మల్ని బెదిరించడం మాత్రం తగదు. దానికి ఎవరికీ లైసెన్సు ఇవ్వలేదు" అని మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు పేర్కొన్నారు.చైనాలో అయిదు రోజుల పర్యటనను ముగించుకుని శనివారం ఆయన స్వదేశానికి చేరుకున్నారు. భారత ప్రధాని నరేంద్రమోదీపై మాల్దీవుల మంత్రుల వ్యాఖ్యలతో దౌత్య వివాదాలు నెలకొన్న నేపథ్యంలో ముయిజ్జు విలేకరులతో మాట్లాడారు. నేరుగా ఏ దేశం పేరూ ప్రస్తావించకుండానే కొన్ని వ్యాఖ్యలు చేశారు. '..ఈ మహా సముద్రంలో మావి చిన్న ద్వీపాలే. కానీ మాకు సముద్రంలో 9 లక్షల చదరపు కి.మీ. ప్రత్యేక ఆర్థిక మండలి ఉంది. ఇంతపెద్ద వాటా ఉన్న దేశాల్లో మాది ఒకటి. ఈ మహా సముద్రం ఏ ఒక్క దేశానికో చెందదు.ఇది దీనిచుట్టూ ఉన్న దేశాలన్నింటిది. మేం ఎవరి పెరడులోనో లేం. ఓ స్వతంత్ర, సార్వభౌమ దేశం మాది' అని చెప్పారు. మరోవైపు మాల్దీవుల అంతర్గత వ్యవహారాల్లో ఏ దేశం జోక్యం చేసుకున్నా గట్టిగా వ్యతిరేకిస్తామని చైనా ప్రకటించింది.

# చెన్నైలో దట్టంగా అలుముకున్న పొగ మంచు

- ఎయిర్ పోర్టులో ఎయిర్ ట్రాఫిక్‌కు తీవ్ర ఆటంకం
- చెన్నై వెళ్లాల్సిన విమానాలు శంషాబాద్‌కు మళ్లింపు

**చెన్నై(జనంసాక్షి):** తమిళనాడులోని చెన్నై నగరంలో ఆదివారం ఉదయం తీవ్రమైన స్థాయిలో పొగమంచు చుట్టు ముట్టింది. దీంతో చెన్నై వెళ్లాల్సిన పలు విమానాలని తెలంగాణలోని శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు మళ్లించినట్లు అధికారులు వెల్లడించారు. పొగ మంచుతో చెన్నై ఎయిర్ పోర్టులో ఎయిర్ ట్రాఫిక్‌కు తీవ్ర ఆటంకం ఏర్పడిందని తెలిపారు.ఈ క్రమంలో ప్రతికులమైన వాతావరణం కారణంగా చెన్నై, ఢిల్లీకి సంబంధించిన పలు విమాన రాకపోకలకు అంతరాయం కలగనుందని ఇండిగో ఎయిర్ లైన్స్ 'ఎక్స్' ట్విటర్‌లో పేర్కొంది. విమాన ప్రయాణికులు ఎప్పటికప్పుడు ముందుగానే విమాన వివరాలు తెలుకోవాలని సూచించింది. అయితే ఆదివారం చెన్నైలో పెద్ద ఎత్తున పొగమంచు ఏర్పడటానికి భోగి పండగ సందర్భంగా ప్రజలు వేసే మంటటు కారణమని కొంతమంది అధికారులు పేర్కొంటున్నారు. చెన్నైలోని కొన్ని ప్రాంతాల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) శనివారం పేర్కొన్న విషయం తెలిసిందే







## కాంగ్రెస్ సీనియర్ నేత మిలింద్ దేవ్‌రా రాజీనామా

**జనంసాక్షి:**మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. సీనియర్ నేత మిలింద్ దేవ్‌రా పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు."నా రాజకీయ ప్రయాణంలో కీలక అధ్యాయం తుది ఘట్టానికి చేరింది. నేను కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశాను. పార్టీతో నా కుటుంబానికున్న 55 ఏళ్ల అనుబంధం ముగిసింది. ఇన్నేళ్లు నాకు అండగా నిలిచిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, సహచరులకు ధన్యవాదాలు" అని ఆయన 'ఎక్స్'లో పేర్కొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మురళీ దేవ్‌రా కుమారుడే మిలింద్. పార్టీలో శక్తిమంతమైన యువ నాయకుల్లో ఆయన ఒకరు. దక్షిణ ముంబయి లోక్‌సభ స్థానం నుంచి 2004, 2009లో మిలింద్ విజయం సాధించారు. 2012లో కేంద్ర మంత్రిగా పనిచేశారు. 2014, 2019లో శివసేన నేత అరవింద్ సావంత్ చేతిలో ఓటమి పాలయ్యారు. ఆయన పార్టీని వీడతారని కొన్నాళ్ల నుంచి ఊహాగానాలు వినిపించాయి. భవిష్యత్తు కార్యాచరణపై కార్యకర్తలతో చర్చిస్తున్నట్లు తెలిపిన ఆయన.. తాజాగా రాజీనామా నిర్ణయం తీసుకున్నారు.

## అగ్నికి ఆజ్యం..

### సరిహద్దులో ఉద్రిక్తతల వేళ ఉత్తర కొరియా క్షిపణి ప్రయోగం



**సియోల్(జనంసాక్షి):**ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య ఇటీవల ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి. సరిహద్దుల్లో లైవ్ ఫైర్ డ్రిల్స్ నిర్వహించడం దీనికి కారణమైంది. ఈ పరిణామాల నడుమే కిమ్ జోంగ్ ఉన్ ప్రభుత్వం ఓ బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించింది.దాదాపు నెల రోజుల వ్యవధిలో ఇది మొదటి మిసైల్ ప్రయోగం. దక్షిణ కొరియా సైన్యం దీన్ని ధ్రువీకరించింది. జపాన్ రక్షణశాఖ సైతం ఈ విషయాన్ని వెల్లడించింది. చివరిసారి గతేడాది డిసెంబరు 18న ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి ని ఉత్తర కొరియా పరీక్షించింది.కిమ్ బలగాలు ఇటీవల పశ్చిమ తీరంలో పెద్దఎత్తున పేలుళ్లు జరుపుతూ సైనిక విన్యాసాలు నిర్వహించాయి. దీంతో కొరియా ద్వీపకల్పం వేడెక్కింది. దక్షిణ కొరియా సైతం దీటుగా సమాధానం చెప్పింది. వాషింగ్టన్, సియోల్‌లు కవ్విస్తే.. వాటిని నాశనం చేయడానికి సిద్ధంగా ఉండాలని నూతన సంవత్సరం సందర్భంగా కిమ్ జోంగ్ ఉన్ తన సైన్యానికి పిలుపునిచ్చారు. ఏప్రిల్‌లో దక్షిణ కొరియా పార్లమెంటు ఎన్నికలు, నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికల నేపథ్యంలో ఉ.కొరియా మరిన్ని క్షిపణి ప్రయోగాలు చేపట్టే అవకాశం ఉందని సైనిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## ట్రంప్‌నకు కోర్టులో మళ్లీ చుక్కెదురు

**న్యూయార్క్(జనంసాక్షి):**అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు న్యూయార్క్ కోర్టులో చుక్కెదురైంది. న్యూయార్క్ టైమ్స్ దినపత్రిక, దాని పాత్రికేయులు ముగ్గురికి ట్రంప్ దాదాపు 4 లక్షల డాలర్లు చెల్లించాలని స్థానిక జడ్జి రాబర్ట్ రీడ్ శుక్రవారం ఆదేశించారు.ట్రంప్ కుటుంబ సంపద, పన్ను వ్యవహారాల గురించి 2018లో ఈ పత్రిక ప్రచురించిన వార్తా కథనానికి పులిట్జర్ బహుమతి వచ్చింది. ఈ వార్త కోసం టైమ్స్ విలేకరులు ట్రంప్ సోదరుడి కుమార్తె మేరీ ట్రంప్ నుంచి సమాచారం సేకరించారు. ట్రంప్ తాను స్వశక్తితోనే ఆస్తులు కూడబెట్టానని చెబుతూ ఉంటారు. అది నిజం కాదని, ఆయన తండ్రి ఫ్రెడ్ ట్రంప్ నుంచి 41.3 కోట్ల డాలర్ల ఆస్తిపాస్తులు సంక్రమించాయని, తండ్రీకుమారులు పన్నుల ఎగవేత ద్వారా బాగా వెనకేసుకున్నారని మేరీ ట్రంప్ 2020లో వెలువడిన ఒక పుస్తకంలో వెల్లడించారు. న్యూయార్క్ టైమ్స్ పాత్రికేయులకు అనేక కుటుంబ రహస్యాలను మేరీ వెల్లడించారు. దీనిమీద 10 కోట్ల డాలర్ల పరిహారం కోరుతూ ట్రంప్ 2021లో కోర్టుకెక్కారు. జడ్జి ఈ దావా నుంచి టైమ్స్, దాని విలేకరులను మినహాయించి, వారికి కోర్టు ఖర్చుల కింద ట్రంప్ 4 లక్షల డాలర్లను ముట్టజెప్పాలని తాజాగా ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ వ్యవహారాలు బయటపెట్టకూడదని ముందే కుదుర్చుకున్న ఒప్పందాన్ని మేరీ ట్రంప్ ఉల్లంఘించారని ట్రంప్ న్యాయవాదులు చేసిన ఆరోపణ మీద మాత్రం విచారణ కొనసాగుతుంది.

## అందుకే ఠాక్రే ప్రభుత్వాన్ని కూల్చేశాం

### - ఏక్‌నాథ్ శిందే

**ముంబయి(జనంసాక్షి):** మహారాష్ట్రలో అధికార, విపక్షాల మధ్య 'కుటుంబ రాజకీయాలు' అంశంపై మాటల యుద్ధం కొనసాగుతోంది. శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రే ఇటీవల చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి ఏకనాథ్ శిందే ఎదురుదాడికి దిగారు. 2019 ఎన్నికల్లో తన కుమారుడిని లోక్‌సభ అభ్యర్థిగా బరిలోకి దించడాన్ని సమర్థించుకున్నారు.ఆ సమయంలో పార్టీకి ఉన్నత విద్యావంతులు, యువ నేత అవసరం అయినందునే అలా చేయాల్సి వచ్చిందన్నారు. 'ఉన్నత విద్యావంతుడు, యువకుడిని బరిలో దింపాలని 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో పార్టీ భావించింది. ఆ క్రమంలోనే శ్రీకాంత్‌కు పార్టీ టికెట్ ఇచ్చింది. ఆయన విజయం సాధించారు. దేశాన్ని ప్రధాని మోదీ అభివృద్ధి పథంలో తీసుకెళ్తుంటే.. ముఖ్యమంత్రిగా ఉద్ధవ్ ఠాక్రే 10 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారు.

# మాజీ మంత్రి అనుచరుడా.. మజాకా..!

- ఉద్యమకారుడి స్థలాన్ని కాజేసిన వైనం
- తప్పుడు పత్రాలతో జస్వంత్ కబ్జా లీలలు




**ఉమ్మడి ఖమ్మం జిల్లా స్పెషల్ కరస్పాండెంట్, (జనంసాక్షి):** బిక్కసాని జస్వంత్.. ఖమ్మం నగరంలో ఈ పేరు తెలియని వారు ఎవరూ ఉండరు.. మాజీ మంత్రి కి ప్రధాన అనుచరుడు. ఇంకేముంది.. వచ్చిన అవకాశాన్ని ఒడిసిపట్టాడు.. తప్పుడు పత్రాలతో కబ్జాకు తెగబడ్డాడు.. కోట్ల రూపాయల విలువ చేసే భూమిని తను అనుకున్న ధరకే సొంతం చేసుకుని నగరం నడిబొడ్డులో విశాలమైన భవనాన్ని నిర్మించాడు. మాజీ మంత్రికి దగ్గర వాడు కావడంతో ప్రశ్నించేవారు లేకుండా పోయారు. పైపెచ్చు స్థల యజమాని అయిన ఉద్యమ నాయకుడిని పిలిచి మరి మాజీ మంత్రి సమక్షంలోనే బెదిరించాడు. అవసరమైతే పీడీ యాక్ట్ పెట్టి బయట తిరక్కుండా చేస్తానని హెచ్చరించాడు. ఖమ్మం జిల్లా రాజే అతని పక్కన ఉండడంతో ఉద్యమకారుడు చేసేది లేక భయంతో ఇంట్లో కూర్చున్నాడు. ఈ కబ్జాదారుడు కి అండగా కొందరు అర్బన్ మండల రెవెన్యూ అధికారులు నిలవడం గమనార్హం. ఇంకా విచిత్రం ఏమిటంటే తప్పుడు పత్రాలతో ఖమ్మం కార్పొరేషన్ నుండి ఇంటి పర్మిషన్ తీసుకోవడం. ఇంటి అనుమతులు ఇచ్చేటప్పుడు పాటించాల్సిన కనీస నిబంధనలు కూడా మున్సిపల్ శాఖ అధికారులు పాటించకపోవడానికి కారణం ఏమిటో వారే చెప్పాలి. శశి అసోసియేట్స్ ఇంజనీరింగ్ అండ్ ప్లానర్ బాధ్యుడు ఈ విషయమై కార్పొరేషన్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం వెనుక ఉన్న మతలబు ఏమిటో అధికారులు తేల్చాల్సి ఉంది. ఇప్పటికే కబ్జాలతో అటు అడుగుతున్న ఖమ్మం నగరంలో మరో కబ్జాలోనూ మాజీ మంత్రి అనుచరుడే ఉండటం విశేషం. ఈ కబ్జాకు సంబంధించి బాధితులు వారి మాటల్లోనే ఇలా వివరించారు..

నా పేరు పాలకుర్తి జ్యోతి, ఖమ్మం అర్బన్ బీకే బజారు చెందిన నివాసిని. నా భర్త పాలకుర్తి కృష్ణ తెలంగాణ ఉద్యమకారుడు. 2004 సంవత్సరంలో నాపేరునా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఖమ్మం అర్బన్ సర్వే నంబర్ 94 లో 100 గజాల నివాస ( ఇండ్ల)పట్టాను నాకు ఇవ్వటం జరిగింది. ఇదే స్థలాన్ని 2004 సంవత్సరంలో వైరా ఎమ్మార్వో గా పని చేస్తూ, ఎలక్షన్ డ్యూటీ లో మరణించిన కందుల నాగేశ్వరరావు భార్య కందుల మార్తమ్మకు 2011 సంవత్సరంలో అవార్డు కాపీ కింద, సర్వేనెంబర్ 94 లో 175 గజాల నివాస స్థలాన్ని ఇవ్వటం జరిగిందని కందుల మారతమ్మ,అతని కుమారుడు కందుల అనిల్ ( రెవిన్యూ ఉద్యోగి ) చెబుతున్నారు. ఈ స్థలాన్ని 2019 సంవత్సరంలో గంగసాని అప్పారావు, బిక్కసాని సాయి గీత ( 20వ డివిజన్ కార్పొరేటర్ బిక్కసాని ప్రశాంత లక్ష్మి అత్త) బిక్కసాని జస్వంత్ కు తల్లి. కందుల మారతమ్మ, కందుల అనిల్ రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. 2011 సంవత్సరంలో వాళ్లకి నిజంగా 175 గజాల రివార్డ్ కాపీ ఇచ్చుంటే, వాళ్లు 2021 రెవెన్యూ శాఖ నుండి ఎన్ ఓ సి తీసుకొని జస్వంత్ తల్లి సాయి గీత, గంగసాని అప్పారావుకు రిజిస్ట్రేషన్ చేయవలసి ఉంటుంది. కానీ రెండు సంవత్సరాల ముందే అంటే 2019 సంవత్సరంలోనే ఎలాంటి ఎన్ఓసి లేకుండా రిజిస్ట్రేషన్ చేశారు. 2019 సంవత్సరంలో గంగసాని అప్పారావు, బిక్కసాని సాయి గీత, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో టి ఎస్ బి పాస్ లో ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఆ టైంలో కూడా ఎలాంటి ఎన్వోసీ పెట్టలేదు. అంతకంటే ముందే అంటే, 2011 కంటే ముందే నేను ఇంటి నిర్మాణం చేపట్టినాను. ఇదే ఇంటిపై నగరపాలక కమిషనర్ ఇంటి పర్మిషన్ 2022లో ఇవ్వడం జరిగింది. ఈ ఇంటి పర్మిషన్ లో లైసెన్స్ ఇంజనీర్ గా వున్నా, శశి అసోసియేట్ వెంకట్రావు దరఖాస్తులో నా పేరు ఉండడం చాలా దారుణం అని తెలిపారు. శశి అసోసియేట్స్ ఇంజనీరింగ్ అండ్ ప్లానర్ గత మూడు రోజుల క్రితం తన లాగిన్ నుండి ఎవరో మధ్యవర్తి తప్పుడు పత్రాలు సమర్పించి అక్రమ నిర్మాణ పర్మిషన్ తీసుకువచ్చాడని నగరపాలక కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది. 2004 తర్వాత నిర్మాణంలో ఉన్న నా ఇంటికి ఏ విధంగా పర్మిషన్ ఇచ్చారో తెలియడం లేదు. నా దగ్గర 2004లో 100 గజాలు ఇచ్చినట్టుగా పట్టా, 2004 తర్వాత నిర్మాణం చేయుట నా ఇంటి ఫోటోలు నా దగ్గర ఉన్నాయి. ఈ స్థలం వివాదం 2018 నడుస్తున్న గాని 2018 తర్వాత టిఆర్ఎస్ మాజీ మంత్రి అనేకసార్లు నన్ను బెదిరించి, నాకు ప్లాట్ వదులుకోవాలని వార్నింగ్ ఇవ్వడం జరిగింది. తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమ రిజిస్ట్రేషన్కు సహకరించిన కందుల మార్తమ్మ, కందుల అనిల్ కుమార్, గంగసాని అప్పారావు, బిక్కసాని సాయి గీత, బిక్కసాని జస్వంత్ , బిల్డింగ్ అండ్ ప్లానర్ వెంకట్రావులపై చట్టపరంగా చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయవలసిందిగా మిమ్మల్ని అందరిని కోరుతున్నాను.

# యువత క్రీడల్లో రాణించాలి

- క్రీడా స్ఫూర్తితో లక్ష్యాలు చేరుకోవాలి
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్





**సిర్పూర్, జనవరి 14 (జనంసాక్షి) :** యువత క్రీడా నైపుణ్యాన్ని పెంచుకుంటూ,క్రీడల్లో రాణించి దేశ ఔన్నత్యాన్నికి పాటుపడాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.సంక్రాంతి సంబరాలలో భాగంగా సిర్పూర్ మండల పరిధిలోని డోర్పల్లిల్లో బీఎస్పీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న డా.బి.ఆర్ అంబేద్కర్ మోమోరియల్ నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తే శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉంటారని అన్నారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన గ్రామీణ క్రీడా ప్రాంగణాలు లేకున్నా స్థానిక క్రీడాకారులు చెరువునే క్రీడా మైదానంగా మార్చుకొని క్రీడల్లో రాణిస్తున్నారన్నారు. క్రీడలు స్నేహాభావని పెంపొందించి,శారీరక మానసిక ఆరోగ్యానికి అవసరమని అన్నారు. స్థానిక యువతతో కాసేపు క్రికెట్ ఆడి వారిలో క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు. మొదటి బహుమతి రూ.30 వేలు, ద్వితీయ బహుమతి రూ.20 వేలతో పాటు మెమెంటోలు అందజేస్తమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అర్షధ్ హుస్సేన్, జిల్లా అధ్యక్షులు లెండుగురే శ్యామ్ రావు, నాయకులు జాడి శ్యామ్ రావు, రాజ్ కుమార్,రాం ప్రసాద్, అమ్మ శ్రీకాంత్, రజినీకాంత్ , అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి జ్ఞాన సంపదను అందించండి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 14 (జనం సాక్షి) :** బ్రహ్మకుమారి సభ్యులు సమాజానికి జ్ఞాన సంపదను అందించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బ్రహ్మకుమారి సభ్యులు ఆదివారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బ్రహ్మ కుమారీస్ వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు ఎంచుకున్న మార్గం సమాజానికి మేలు చేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే గారిని బ్రహ్మ కుమారీస్ సభ్యులు ఘనంగా సత్కరించారు. మౌంట్‌అబూ నుంచి ప్రత్యేకంగా తెచ్చిన ప్రసాదం అందించారు. కార్యక్రమంలో బ్రహ్మ కుమారి మహదేవి, అనసూయ, వీరమణి, సులోచన, ఉమమహేశ్వరి, భారతి, స్వరూప, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

# విద్యుత్ నగర్ లో భోగిమంటల సంబరాలు



**వరంగల్ ఈస్ట్, జనవరి 14 (జనం సాక్షి) :** హనుమకొండ హంటర్ రోడ్డు లోని విద్యుత్ నగర్ కాలనీవాసులు సంక్రాంతి భోగి పండుగ సందర్భంగా ఆదివారం ఉదయం ఐదు గంటలకు భోగి మంటలు వేసి సంబరాలు చేసుకున్నారు. ఇందులో ఆడ మగ అందరూ కలిసికట్టుగా పండుగను జరుపుకున్నారు. భోగి మంటలు వేసి దాని చుట్టూ చిన్న పెద్ద తిరుగుతూ పాటలు పాడుతూ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యుత్ నగర్ కాలనీ అధ్యక్షుడు రామ్ రెడ్డి, కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ సాంప్రదాయబద్ధంగా సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం మొదటిరోజు భోగి సందర్భంగా భోగి మంటలు వేయడం ఆనవైతిగా వస్తున్న సాంప్రదాయమని ఆయన అన్నారు. నేటి తరానికి పండుగలు పబ్బాలు తెలియజేయడం కోసం ఇటువంటి సంబరాలు జరపడం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆధునిక జీవన వ్యవస్థలో పండుగలు, పబ్బాలు అంతరించిపోతున్నాయని అయితే వీటిని ముందు తరాలకు సూచించే దిశగా పండుగలు జరుపుకోవడం సంప్రదాయబద్ధంగా వస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ నగర్ కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని భోగి సంబరాలను జరుపుకున్నారు.

# జోరుగా ఐనవోలు మల్లన్న జాతర



**వరంగల్ ఈస్ట్, జనవరి 14 (జనం సాక్షి) :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఐనవోలు మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలలో భగంగా ఆదివారం ఐనవోలు లో జాతర జోరుగా సాగుతోంది. లక్షలాదిగా భక్తులు మల్లన్న దర్శనం చేసుకున్నారు. జాతరలో మల్లన్న పట్నాలు బోనాలు. శివసతుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అలాగే జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన భక్తులకు ఆలయ ఈఓ అద్దంకి నాగేశ్వర్ రావు, కమిటీ బాధ్యులు అన్నిరకాల వసతులు ఏర్పాటు చేశారు. పోలీసులు ఎలాంటి ఇబ్బందులు ప్రజలకూ కలగకుండా అన్ని వద్దలుగా బందో బస్తు నిర్వహించారు. భక్తులను క్రమపద్ధతిలో స్వామివారి దర్శనం అయ్యేలా తగిన సేవలు అందించారు. అలాగే భక్తులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ హెల్త్ శిబిరాలు ఏర్పాటు చేశారు.

# కాంగ్రెస్ హత్యా రాజకీయాలు చెల్లవు

- గతంలో ఎప్పుడూ లేనివిధంగా తెలంగాణలో హత్య రాజకీయాలు మొదలయినాయి
- పార్టీ కార్యకర్తలపై దాడులు జరుగుతే ఊరుకోం
- ప్రతి ఒక్క కార్యకర్తకు కార్యకర్తల కుటుంబానికి పార్టీ మొత్తం అండగా నిలుస్తుంది
- తెలంగాణలో రాజకీయ హింస సంస్కృతిని ప్రోత్సహిస్తే ప్రజలు తిరగబడతారు
- బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**నాగర్ కర్నూల్ బ్యూరో, జనవరి 14 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా రాజకీయ కక్షలు, హత్య రాజకీయాలు ప్రారంభమైనయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. తమ పార్టీ కార్యకర్తల పైన దాడులు చేస్తే ఊరుకునేదే లేదని హెచ్చరించిన కేటీఆర్, ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీ మొత్తం అండగా ఉంటుందని తెలిపారు. ఈరోజు నాగర్ కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి మండలం గంట్రావుపల్లి గ్రామంలో డిసెంబర్ 29న, కాంగ్రెస్ నాయకుల చేతుల్లో దారుణ హత్యకు గురైన బిఆర్ఎస్ కార్యకర్త రిటైర్డ్ ఆర్మీ జవాన్ చిక్కేపల్లి మల్లేష్ కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ సీనియర్ నాయకులు, మాజీమంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్, ఎమ్మెల్సీ శంబిపుర్ రాజు , తదితరులతో కలిసి పరామర్శించారు. వీరంతా మల్లేష్ కుటుంబానికి భరోసా ఇచ్చారు. మల్లేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, మల్లేష్ భార్య పిల్లలు, కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోధైర్యాన్ని ఇచ్చారు. మల్లేష్ పిల్లల పూర్తి బాధ్యతను పార్టీ తీసుకుంటుందని తెలిపిన కేటీఆర్, వారికి పార్టీ తరఫున ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. రిటైర్డ్ ఆర్మీ జవాన్ మల్లేష్ అహర్నిశలు పార్టీ గెలుపు కోసం పనిచేశారన్నారు. బిఆర్ఎస్ ఒక నిబద్ధత కలిగిన కార్యకర్తను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎప్పుడు రాజకీయ హత్యలు జరగలేవన్న కేటీఆర్, ఈరోజు కొల్లాపూర్ నియోజకవర్గంలో ఎప్పుడు లేని విధంగా రాజకీయ ప్రత్యర్థులు, రాజకీయ కక్షతో మల్లేష్ ను హత్య చేయడం జరిగిందన్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని, కానీ ఈ విధంగా హత్యలు చేయడం దుర్మార్గమన్నారు. ఈ రకమైన హత్యలు, హింసా సంస్కృతి మంచిది కాదని స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావుకి విజ్ఞప్తి చేశారు. మేము గతంలో పదేళ్ల ప్రభుత్వంలో ఉన్నా, 10 ఏళ్లలో ఏ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త మీద గాని, కాంగ్రెస్ నాయకుల మీద దాడులకు తెగబడలేదని, ఇట్లాంటి సంస్కృతిని ప్రోత్సహించలేదన్నారు. మేము కూడా కాంగ్రెస్ పార్టీ మాదిరే, ఈ దురదృష్ట సంస్కృతిని ప్రోత్సహించి ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో ఆలోచించాలని కేటీఆర్ అన్నారు. ప్రభుత్వంలో ఎవరు ఉన్నా ఇలాంటి దుర్మార్గమైన నేరానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మల్లేష్ కుటుంబానికి న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. రాజకీయ కారణాలతో మల్లేష్ ను హత్య చేసి దానికి భూ తగాదాల అంశాన్ని జోడించే ప్రయత్నాన్ని చేస్తున్నారని ఆరోపించారు. ఈ అంశంలో ప్రభుత్వం పక్షపాతం లేకుండా విచారణ జరిపించాలని, నేరస్తులకు సంబంధించిన కాల్ రికార్డుల వంటి కీలకమైన వివరాలన్నింటిని ప్రజల ముందు ఉంచాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో డీజీపీ స్వయంగా చొరవ తీసుకొని నిష్పాక్షికంగా విచారణ చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై ఈగ వాలిన పార్టీ మొత్తం తరలివస్తుందని, ప్రతి ఒక్క కార్యకర్తకు వారి కుటుంబాలకు అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. పార్టీ కార్యకర్తల పైన దాడులు చేస్తే ఊరుకునేదే లేదని హెచ్చరించారు. తెలంగాణలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రారంభమైన ఈ హత్య రాజకీయాలను, రాజకీయ హింస సంస్కృతిని మీడియా ప్రజల ముందు ఉంచాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి హత్య రాజకీయాలకు పాల్పడితే ప్రజలు తిరగబడతారని విషయం కాంగ్రెస్ పార్టీ గుర్తుంచుకోవాలన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ రాజీనామా

- త్వరలో మళ్లీ కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం



**జనగామ ప్రతినిధి, జనవరి 14 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీకి రఘునాథపల్లి మండలం కోమల్ల గ్రామనికి చెందిన ప్రముఖ డాక్టర్ ఎస్ఎస్ కే సొసైటీ చైర్మన్ రాష్ట్ర నాయకులు బోల్లపల్లి కృష్ణ రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీలో చేరి అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు కోసం కష్టపడి పని చేశారు ఏమైందో ఏమో కానీ డాక్టర్ కృష్ణ ఆ పార్టీకి దూరంగా ఉంటూ రాజీనామా చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. నియోజకవర్గంలో మంచిపట్టున్న లీడర్ సామాజిక సేవకుడు కృష్ణ కాంగ్రెస్ పార్టీలో మళ్లీ చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది బీఆర్ఎస్ పార్టీలో చేరిన కొద్ది రోజులకే పార్టీలో ఇమిడలేక పోయారనట్లు ఉన్నట్లు తెలిసింది. ఉమ్మడి జిల్లాలోని ప్రత్యేక గుర్తింపు పొందిన డాక్టర్ బోల్లపల్లి కృష్ణ రెండు మూడు రోజుల్లో తన రాజీనామాతో తన అనుచరులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ అధినేత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు చూసి కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.

# ఉద్యోగం చిన్నది...సేవ చేయాలనే ఆశయం పెద్దది!

- సేవా కార్యక్రమాలతో శభాష్ అనిపించుకున్న సుభాష్
- స్వంత వాహనంలో ఆసుపత్రికి రోగుల తరలింపు





**ముదోల్, జనవరి 14(జనంసాక్షి) :** మండల కేంద్రమైన ముధోల్ కు చెందిన గడ్డం సుభాష్ తనదైన శైలిలో ప్రజలకు సేవ చేస్తూ శభాష్ అనిపించుకున్న సుభాష్. ప్రభుత్వ ఆసుపత్రిలో డ్రైవర్ గా విధులు నిర్వర్తిస్తూ తనవంతుగా వచ్చే రోగులకు సాయం చేయడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో తన స్వంత వాహనంలో రోగులను తరలించి ప్రాణాలను సైతం కాపాడుతున్నాడు.కరోనా సమయంలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్న సమయంలో ధైర్యాన్ని చెప్పి వైద్య పరీక్షలు చేయించుకునే విధంగా ప్రోత్సహించారు.అదేవిధంగా గర్భిణీలకు 24 గంటల పాటు తన వంతుగా సహాయ సహకారాలు అందించారు.కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు కరోనా మహమ్మారి నిర్మూలనే ధ్యేయంగా చేపట్టిన వాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా మానసిక రోగులకు ఇంటికి వెళ్లి టీకాలు వేయించారు.పురిటి నొప్పులతో బాధపడే గర్భిణీలకు తన స్వంత వాహనంలో ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటారు.ఆసుపత్రిలోని వైద్యులు అర్ధరాత్రి సైతం వచ్చిన గర్భిణీకి చికిత్సను అందించి ప్రసవం చేయించాడు.దాదాపు 20 మంది గర్భిణీలకు ప్రైవేటు ఆసుపత్రులకు బదులుగా ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ కార్యక్రమానికి ఆకర్షితుడై ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.చేస్తున్న ఉద్యోగం చిన్నది అయిన సేవ చేయాలని ఆశయం పెద్దగా ఉంది.వ్యాక్సినేషన్ తో పాటు గర్భిణీలకు అత్యవసర సమయంలో వైద్యం కొరకు తనకు సంప్రదించిన వారికి ఎల్లప్పుడూ నేనున్నానంటూ భరోసా ఇస్తూ తనవంతుగా సహాయ సహకారాలు అందించారు.విధులను సైతం క్రమశిక్షణతో నిర్వర్తిస్తూ ఆసుపత్రి వైద్యులతో పాటు జిల్లాల ఉన్నతాధికారుల ప్రశంసపొందారు.సేవా కార్యక్రమాలే ధ్యాసగా ముందుకెళ్తానని వెల్లడించారు.ప్రపంచంలో తన వెంట చివరి వరకు ఉండేది సేవా కార్యక్రమాలు తప్ప అస్తిపాస్తులు కాదన్న పెద్దల మాటలు సద్ది మూటగా చేసుకొని ముందుకు పోతానని పేర్కొన్నారు.

# నల్గొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు అన్ని పూర్తి చేస్తాం

- రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**నల్గొండటౌన్, జనవరి 14(జనంసాక్షి) :** నల్గొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు అన్నీ పూర్తి చేస్తామని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్గొండ మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చాక ప్రజాభవన్ ద్వారా ప్రజాపాలన నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వంద రోజులలో అన్ని పథకాలను అమలు చేస్తామని తెలిపారు. పండుగ సందర్భంగా పేదింటి ఆడబిడ్డలు బస్సుల్లో ఫ్రీ సౌకర్యం ద్వారా సొంత గ్రామాలకు వెళ్లారని తెలిపారు. ఆర్టీసీ బస్సులలో 30 లక్షల మంది మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న ఘనత మా రాష్ట్ర ప్రభుత్వానిది అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ తో పాటు ఇందిరమ్మ ఇండ్లు, గ్యాస్ సిలిండర్లు సబ్సిడీకి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. గ్రామ సభలలోనే లబ్ధిదారుల ఎంపిక చేస్తామన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడంతో పాటు ఇంకా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. నల్లగొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు అన్నీ పూర్తి చేస్తున్నాం అన్నారు చేస్తాం అన్నారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీలో 10 కోట్ల రూపాయలతో హాస్టల్ నిర్మాణం, నల్లగొండ, ముషంపల్లి, కన్నేకల్ మీదుగా తిప్పర్తి వెళ్లేలా 100 కోట్ల రోడ్డుపనులకు త్వరలోనే శంకుస్థాపన చేస్తామన్నారు. గుండ్లపల్లి నుండి రేగట్ట వరకు 30 కోట్లతో డబుల్ రోడ్డు పనులు ప్రారంభం, ధర్వేశిపురం వయా దోరేపల్లి, పగిడిమర్రి వరకు రోడ్డు పనులు 34 కోట్లతో ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న 12 నియోజకవర్గాలను అందరూ ఆశ్చర్యపడే విధంగా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్ పాయింట్ ప్రాజెక్టుపై ఎంక్వయిరీ వేయడం జరిగిందన్నారు. నల్లగొండలో డ్రైనేజీ, మిగిలిపోయిన రోడ్లు, ఇటీవల మున్సిపాలిటీలో విలీనం చేసిన చర్లపల్లి, మర్రిగూడెం, అర్జాల బావి లో అన్ని పనులు చేయిస్తామని ఆయన వివరించారు.

# హిందూత్వ సంస్కృతిని, భావజాలాన్నీ వ్యతిరేకంచండి

ఆర్ఎస్ఎస్, బీజేపీ అయోధ్యలో రాజకీయ దురుద్దేశంతో నిర్వహిస్తున్న మతతత్వ రామ మందిర ఆవిష్కరణను, ప్రజలపై బలవంతంగా రుద్దుతున్న అశాస్త్రీయ, అచరిత్రక హిందూత్వ సంస్కృతిని, భావజాలాన్నీ వ్యతిరేకించండి. సామాజిక, రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల కోసం భారత ప్రజలను మతాలుగా విడిగొట్టి వారి మధ్య ఘర్షణలు సృష్టిస్తున్న అత్యంత అభివృద్ధి నిరోధక, తిరోగమన బ్రాహ్మణీయ హిందుత్వ ఆధ్యాత్మిక సిద్ధాంతాన్ని తీవ్రంగా ఖండించండి. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో వున్న అయోధ్యలో ఆర్ఎస్ఎస్, బీజేపీలు అక్రమంగా, అన్యాయంగా నిర్మించిన రామ మందిరాన్ని జనవరి 22న నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఆవిష్కరిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని అధికార బలంతో కోట్లాది రుపాయల ధనాన్ని ఖర్చు చేసి అతి వైభవంగా జరుపుతుంది. హిందుత్వ రాజ్య నిర్మాణమే లక్ష్యంగా బ్రాహ్మణీయ హిందుత్వ మతోన్మాద కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం పెద్ద యెత్తున నిర్వహిస్తూ దేశ వ్యాప్తంగా యావత్తు ప్రజలను అందులో భాగస్వామ్యం చేస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రతి ఇంటా జరుపాలని పిలుపునిచ్చింది. సరిగా ఇదే ప్రాంతంలో గత 500 యేండ్ల క్రిందట ముస్లిం మత ప్రజలు పవిత్రంగా విశ్వసించే బాబ్రీ మసీద్ ను నిర్మించుకొని వాళ్ళ విశ్వాసాల ప్రకారం ప్రార్ధనలు చేస్తూ వస్తున్నారు. కాని ఈ స్థలం రాముడు జన్మించిన స్థలమని అచరిత్ర కల్పిత కట్టు కథను సృష్టించి ఆర్ఎస్ఎస్ నాయకత్వంలోని బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు సంస్థలు, శక్తులు 1992 డిసెంబర్ 06న బాబ్రీ మసీద్ ను హింసాత్మకంగా కూల్చి వేశారు. భిన్నత్వంలో ఏకత్వం అని గొప్పగా చాటుకునే భారత దేశంలో ముస్లిం ప్రజల వ్యక్తిగత మత విశ్వాసాలను గౌరవించకుండా, వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం కాల రాస్తూ విధ్వంసం సృష్టించారు. దౌర్జన్యంగా, అన్యాయంగా జరిగిన బాబ్రీ మసీద్ కూల్చివేతను ప్రభుత్వాలు, కోర్టులు అంతర్గతంగా సమర్ధించాయి. ఇప్పటికి అసలైన దోషులకు శిక్షపడ లేదు. పైగా 2014లో బీజేపి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టిన తర్వాత ఆర్ఎస్ఎస్ మార్గదర్శకత్వంలో సుప్రీం కోర్టు చారిత్రక వాస్తవాలను కప్పి పుచ్చి బ్రాహ్మణీయ హిందుత్వ సంస్థల అనుకూల, ముస్లిం ప్రజల వ్యతిరేకంగా అన్యాయపు తీర్పునిచ్చి ముస్లిం మత ప్రజలకు ద్రోహం తలపెట్టింది. అధికార బలంతో తీర్పును అనుకూలంగా మార్చుకున్న మత తత్వ శక్తులు వివాదస్పద స్థలంలో రామ మందిర నిర్మాణాన్ని దూకుడుగా అమలు చేశారు. ఆ తీర్పును యావత్ దేశ ప్రజలంతా వ్యతిరేకించినా ప్రజల ఆవేదనను పట్టించుకోలేదు. కనీసం ముస్లిం ప్రజల మత విశ్వాసాలను, నమ్మకాలను గౌరవించలేదు. నేడు మోదీ నాయకత్వంలోని బీజేపి దేశంలో 2024 రాబోయే సాధారణ ఎన్నికల్లో మూడవ విడత అధికారాన్ని చేపట్టడానికి ఇప్పుడు రామ మందిర నిర్మాణ ఆవిష్కరణ కార్యక్రమాన్ని రాజకీయం చేస్తుంది. అన్ని మతాలను గౌరవించాల్సిన ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా హిందుత్వ మతోన్మాదుల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తుంది. హిందూ మతం, హిందుత్వం రెండు వేరుగా చూడాలి. బ్రాహ్మణవాదం ఉద్దేశ పూర్వకంగానే ఇతర మతాలపై పరమ ద్వేషంతో హిందూ మతాన్ని ఉగ్ర రాజకీయాలకు ఉపయోగించడమే హిందుత్వం అనే హిందూ మత ప్రజలు అర్థం చేసుకోవాలి. హిందూ మత ప్రజలను హిందుత్వంలోకి లాగడమే ప్రధాన లక్ష్యంతో బీజేపి ఈ రోజు చేస్తున్న కార్యక్రమం అని ప్రజలు గమనించాలి. కాబట్టి హిందుత్వ కార్యక్రమంలో ప్రజలెవరు పాల్గొన కూడదని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం.

ఆధిపత్య వర్గాల, దేశీ, విదేశీ కార్పోరేట్ల, సామ్రాజ్య వాదుల దోపిడి ప్రయోజనాల కోసం బీజేపి కేంద్రంలో, రాష్ట్రాల్లో ఏకీకృత అధికారం చేపట్టడానికి దుర్మార్గపు మతోన్మాద రాజకీయాలు నెరపుతుంది. ఆర్ఎస్ఎస్, బీజేపిలు తమ సాంఘిక, ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల కోసం నిజమైన దేశ భక్తిని, జాతీయ వాదాన్ని ధ్వంసం చేసి దేశాన్ని 2047 నాటికి పరి పూర్ణ హిందుత్వ రాజ్యంగా మార్చాలనే ప్రధాన లక్ష్యంతో తమ ఫాసిస్టు విధానాలను అమలు చేస్తున్నాయి. ఈ విధానాల వలన దేశ ప్రగతిశీల సామాజిక పురోగమనాన్ని అడ్డుకోవడమే కాదు వినాశం చేయడానికి పూనుకుంటున్నాయి. వైజ్ఞానిక శాస్త్రం కొత్త అధ్యయనంలోకి వెళ్తుంటే మన దేశాన్ని మధ్య యుగాల నాటి మనుధర్మ కాలానికి సంబంధించిన పురాతన సనాతన ధర్మంలోకి లాగి మనువాద సిద్ధాంతాలతో ప్రజలను మోసం చేయాలనుకుంటున్నారు. చరిత్రలోకి వెళ్తే సామాజిక ఆదిపత్య వర్గాలు బ్రాహ్మణ, కాయస్థులు సంస్కృతం చదువు తమకే పరిమితం చేసి చరిత్రను వక్రీకరిస్తూ సనాతన మూల గ్రంథాలను, మను ధర్మ సూత్రాలను సిద్ధాంతాలు చేశారు. గత వంద సంవత్సరాల చారిత్రక కాలంలో ప్రజల్లో సామాజిక చైతన్యం స్థానంలో మనుధర్మ సంస్కృతిని ప్రజల్లో కల్పించడం వలన సమాజంలో చాలా రంగాల్లో, సెక్షన్ లలో సామాజిక చైతన్యం కొరబడే లాగా చేసారు. రాముని తత్వం భారతీయ సంస్కృతి అంటూ వక్ర భాష్యాలు చెపుతూ ప్రజల సామాజిక చైతన్యాన్ని అడ్డుకున్నారు. ఈనాటి రాజకీయ రంగంలో కూడా అదే కొనసాగుతుంది. బ్రాహ్మణీయ హిందుత్వ వాదులు హిందువులు, ముస్లింలుగా విభజించి రెండు జాతుల సిద్ధాంతాన్ని సృష్టించి ప్రజల మధ్య మత విద్వేసాలను గరిష్ట స్థాయిలో పెంచి భారతీయ సమాజంలో ప్రజల మధ్య ఐక్యత లేకుండా చేస్తున్నారు.

కేంద్రంలో నరెంద్ర మోడీ ప్రభుత్వం గడిచిన తొమ్మిన్నర యేండ్ల పాలనలో సామ్రాజ్య వాద అనుకూల నయా ఆర్థిక విధానాలనే అమలు చేశారు. నవ భారత్ నిర్మాణం పేరుతో మేకిన్ ఇండియా, డిజిటల్ ఇండియా లాంటి పథకాలను రూపొందించి లోకల్ పర్ ఓకల్ అంటూ మన దేశ కార్పోరేట్ల భాగస్వామ్యంలో సామ్రాజ్య వాద దోపిడికి విశాలమైన దారులు తెరిచి పెట్టారు. వీరి ప్రయోజనాల కోసం ఏకీకృత అధికారాన్ని సుస్థిర పరచడానికి ఒకే జాతి ఒకే ఎన్నిక, డబుల్ ఇంజన్ సర్కార్ వలన దేశం, రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా హిందుత్వ అనుకూల భావజాలాన్ని ప్రజల్లో చొప్పించాలనే దురుద్దేశంతో అర్ఎస్ఎస్, బీజేపిలు సంకల్పించాయి. తమ లక్ష్యాన్ని సాధించడానికి దేశంలో మావోయిస్టు పార్టీని, లౌకిక వాద శక్తులను, ప్రజాస్వామిక శక్తులను నిర్మూలించడమే కాకుండా ప్రతి పక్ష రహిత, కాంగ్రెస్ ముక్తి దేశంగా చేసే పథకాన్ని రూపొందించారు. బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు దాడులు కేవలం ముస్లిం లేదా ఇతర మత మైనార్టీలపై, దళితులపై, ఆదివాసుల పైన్నే కాదు దేశ ప్రజలందరిపై, ప్రజాస్వామిక శక్తులపై కూడా జరుగుతున్నాయనే సంగతి, ప్రమాదకర ఉగ్రవాద సంస్థ ఆర్ఎస్ఎస్ మార్గ నిర్ధేశంలో బీజేపి చేస్తున్న దాడులు మానవ మనగడకు, సమాజ ఉనికిని ప్రశ్నార్థకం అయిందనే సంగతి, మళ్ళీ తిరిగి 2024 సాధారణ ఎన్నికల్లో బీజేపిని తిరిగి మూడోవ సారి అధికారంలోకి వస్తే మరింత రెట్టించిన పాసిజాన్ని అమలు చేస్తుందనే విషయాన్ని ప్రజలందరు గమనించాలి. ఆర్ఎస్ఎస్ బ్రాహ్మణీయ హిందుత్వ పాసిస్టు ఉగ్రవాద శక్తుల ప్రమాదకర దాడి నేటికి కొనసాగుతూ అది దేశంలో పరాకాష్ఠకు చేరుకుంది. దేశ ప్రజాస్వామ్యం అనే మాటకు అర్థం లేని ప్రమాదంలో వుంది. ప్రపంచ చరిత్రలో ఇలాంటి ఆలోచనలే పరకాష్టకు చేరి 20 శాతాబ్దంలో జర్మన్ లో హిట్లరిజం తలెత్తి రక్తపుటేరులు పారింది. బ్రాహ్మణీయ హిందుత్వం మానవ సమాజానికి ఏ రకంగానూ ఉపయోగ పడదు. ఈ వర్గ సమాజంలో ఆదిపత్య వర్గాలైనా భూస్వామ్య, బడా పెట్టు బడి దారుల, సామ్రాజ్య వాదుల ప్రయోజనాలు మాత్రమే నెరవేరుతాయి. అందుకే ప్రజలారా! నిజమైన దేశ భక్తులు, జాతీయ వాదులు, ప్రజాస్వామిక వాదులు, లౌకిక శక్తులు, మత మైనార్టీలు, దళితులు, ఆదివాసీలు, మహిళలు అయోధ్యలో మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజకీయ దురేద్ధ్యేశంతో నిర్వహిస్తున్న మతతత్వ రామ మందిర ఆవిష్కరణనూ, ప్రజలపై బలవంతంగా రుద్దుతున్న అశాస్త్రీయ, అచరిత్రక హిందుత్వ సంస్కృతిని, భావజాలాన్ని తీవ్రంగా వ్యతిరేకించండి. సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల కోసం భారత ప్రజలను మతాలుగా విడిగొట్టి విద్వేశాలను సృష్టిస్తున్న అత్యంత అభివృద్ధి నిరోధక, తిరోగమన బ్రాహ్మణీయ హిందుత్వ ఆధ్మాత్మిక సిద్ధాంతాన్ని తీవ్రంగా ఖండించండి. ఆర్ఎస్ఎస్, బీజేపి రహిత దేశాన్ని, రాష్ట్రాన్ని నిర్మించడానికి సమర శీల పోరాటాలు, దేశ భక్తి ఉద్యమాలు చేపట్టండి. భూస్వామ్య, బడా పెట్టు బడి దారుల సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలను ఉధృతం చేయండి.

– జగన్, అధికార ప్రతినిధి, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

# అసమానతల భారత్‌లో ఆకలి!



అసమానతల భారత్ లో పేదోడి ఆకలి కేకలు ఎవరికి కనిపించడం లేదు. ఈ కులం, ఆ మతం, హిందూ, ముస్లిం, సిక్కు, ఈసాయి, అంటూ జనం ను విభజించి ఓట్ల కోసం, తద్వారా గద్దెలను ఎక్కడానికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారు. నిజానికి ఆర్థికంగా గొప్పోడు, తక్కువ గొప్పోడు,బెట్టర్ మధ్య తరగతి, కాస్త తక్కువ మధ్య తరగతి, పేదోడు, పూర్తిగా రెండు పూటలా భోజనం చేసే పరిస్థితి కూడ లేని పేదోడు, ఇల్లు లేనోడు, ఇల్లు ఉన్నోడు, ఉద్యోగం లేనోడు, ఉద్యోగం ఉన్నోడు, రోజు కూలి చేసుకుంటేనే ఇల్లు గడిచే, గట్టెక్కే పేదోడు, ఇదీ చూడాల్సింది, కానీ బీజేపీ కి అలాంటి లెక్కలు ముందుకు వస్తే వారి కుల,మత రాజకీయాలు, అసలు విషయాలు బయటకు వచ్చి వారి కపట నాటకాలు బయట పడుతాయి, డబ్బున్న అదాని, అంబానీ లాంటి వారి తో వారి దోస్తానా బయట పడుతుంది, అందుకే హిందూ, ముస్లిం, సిక్కు, ఈసాయి అంటూ విభజన రాజకీయాలు చేస్తారు. ఇది పచ్చి నిజం!ప్రపంచం లో నైజిరియా ఆకలి కేకల్లో ముందు నిలిచేది.ప్రస్తుతం భారత్ ముందు ఉంది.మన దేశం స్థానం హంగర్ ఇండెక్స్ లో 101 వ స్థానం లోకి వచ్చింది.నైజీరియా లో 8 కోట్ల 30 లక్షల మంది హంగర్ ఇండెక్స్ కింద రాగా,భారత్ లో 8 కోట్ల 63 లక్షల మంది ఆకలి తో అలమటించే వారికిందికి వస్తున్నారు.19 కోట్ల మంది పోషక,పౌష్టిక ఆహార లోపం తో,రక్త హీనత తో మన దేశంలో బాధ పడుతున్నారు.25 లక్షల మంది వరకు ఊపిరి కోల్పోయిన వారు దశాబ్ద కాలంలో ఉన్నారు.సంతోషంలో 136 వస్థానంలో,ఆర్థిక స్వతంత్రం లో 121 వ స్థానంలో భారత్ ఉంది.మొత్తం 8 కోర్ సెక్టర్స్ లో మన దేశం వరల్డ్ ఇండెక్స్ లో కిందికే అనే పరిస్థితి ఉంది.దేశంలో ఆకలి,నిరుద్యోగం పెరుగుతున్నది. దేశంలోని సుమారు వంద మంది కార్పొరేట్ల వద్ద 65 లక్షల కోట్లు ఉండగా,48 శాతం మంది వద్ద 31,45,000 కోట్లు ఉన్నాయి.అదాని వద్ద 12 లక్షల 25 వేల కోట్లు,అంబానీ వద్ద 7 లక్షల 18,000 కోట్లు ఉన్నాయి.ఒకవైపు దేశంలోని 80 కోట్ల మంది పేదలు ప్రభుత్వం ఇస్తున్న తాత్కాలిక ఉచిత 5 కేజీ ల రేషన్ మీద ఆధారపడి బతుకుతున్న పరిస్థితి ఉంటే కార్పొరేట్ ల ఆస్తులు ఎలా పెరుగుతూ పోతున్నాయో చూడండి.భారత్ నుంచి విదేశాల్లో కి వెళ్లి వ్యాపారాల్లో సెటిల్ అయిన వారు 8,000 కు పైగానే ఉన్నారు.వీళ్ళు అంతా పెట్టుబడి దారులే,రష్యా నుంచి 15,000 మంది,చైనా నుంచి 10,000 మంది దాకా ఇలా వెళ్లి విదేశాల్లో వ్యాపారాలు చేస్తున్నారు.ప్రపంచము లో ఇలాంటి వారి జాబితాలో మూడో స్థానం ఇండియా కు వస్తుంది.10ఏండ్ల బిజెపి పాలనలో అధికారం లో ఉన్న పార్టీ తోనే కార్పొరేట్ లు ఉన్నారు.ఎలక్ట్రాల్ బాండ్స్ ద్వారా పార్టీ ఫండ్ ఇస్తున్నారు.గుజరాత్ ఎన్నికల్లో ఇలా బిజెపి కి 132 కోట్లు ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ కి 10 కోట్లు,ఆమ్ ఆద్మీ పార్టీ కి 32 కోట్లు ఫండింగ్ చేసారని అంటున్నారు.మొత్తం గుజరాత్ లోని 60 మంది కార్పొరేట్ లు ఈ ఫండింగ్ చేసారు.అయితే మొత్తం 1519 మంది పొలిటికల్ ఫండింగ్ జాబితాలో ఉండడం విశేషం.ఇది ఇలా ఉంటే గుజరాత్ ఎన్నికల సందర్భంగా 124 కోట్ల రూపాయలు జప్త్ చేసారంటున్నారు.150 కోట్లు మీడియా ప్రచారం మీద,దాదాపు 1000 కోట్లు ఇతర ప్రచారం,తదితరముల కోసం,700 కోట్లు నేతలు,సీఎం ల ప్రచారం,చార్టెడ్ ప్లేన్స్ మీద,మరో 500 కోట్లు యాడ్స్ కోసం ఖర్చు చేసారంటున్నారు.నిజానికి ఇంత డబ్బు ఎక్కడ నుంచి ఎలా వస్తుంది? ఎన్ఓసీ ల కోసం కార్పొరేట్ లు భారీగా ముడుపులు ఇస్తున్నారు.భూముల అమ్మకాలు,కొనుగోలు లలో లక్షల కోట్ల లావా దేవీలు ఒక్కొ క్కరిని లక్షల,వేల కోట్లకు పడగలు ఎత్తే విధంగా చేసాయి అంటే అతిషయోక్తి కాదు.పొలిటికల్ కరెప్షన్ గత 10 ఏండ్లలలో పెరిగినంతగా గడచిన ఆరున్నర దశబ్దాలలో ఎన్నడూ పెరగలేదు అంటున్నారు.దేశం సంపదను,దేశంలోని బ్యాంకులను,ఆదివాసీ లను వారి అడవినుంచి తరిమి లూటీ కి పాల్పడిన కార్పొరేట్లకు ప్రపంచంలో ఎక్కడైనా ఏ బ్యాంకు అయినా ఋణం ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేసుకున్నారు.మరోవైపు దేశం 165 లక్షల కోట్లు అప్పుల్లో ఉంది.13 లక్షల కోట్లు కార్పొరేట్లు బ్యాంకు రుణాల మాఫీ పొందారు.ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి 6 లక్షల కోట్లు సంపాదించే దిశన ఉన్న కేంద్రం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇచ్చే హామీని సైతం గాలికి వదిలేసింది. ఎన్నికలు,అధికారం,అందుకోసం పొలిటికల్ ఫండింగ్ వెనక ఉండడం,అంతా రాజరికం,టాక్స్ పేయెర్లు ఇచ్చే డబ్బులతోని ఎంజాయ్ చేయడం ఇదే ఇప్పుడు పెట్టుకున్న ప్రధాన ఎజెండా,గుజరాత్ గెలుపు కోసం వేంపర్లాడిన బిజెపి, గుజరాత్ సహా, ఆతర్వాత జరిగిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తిస్ గడ్ లో విజయం సాధించింది.అక్కడ ఓడితే తమ పరిస్థితి ఆగమే అనే ఉద్దేశం తో గెలువడానికి నానా యాగి చేశారు.ఇదంతా దేశం చూసింది. ఇప్పుడు దేశంలో త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల లో విజయం కోసం ఈ నెల 22 న పెట్టుకున్న రామ మందిరం ప్రారంభోత్సవం ను అస్త్రం చేసుకోనున్నారు. రాముడి తర్వాత పీఎం మోడీ నే సబ్కుచ్ అనే విధంగా, మోడీ ఉంటేనే ఇదంతా సాధ్యం అయింది అనే విధంగా పరిస్థితి ని క్రియేట్ చేస్తున్నారు, అనిపిస్తున్నది. అసలు దేశంలో ఏం జరుగుతున్నది? ఒక్క సారి బుద్ది జీవులు పరిశీలించాలి. అలర్ట్ కావాలి.ఓటు మీద ఎవరేజిగా గుజరాత్ లో ఖర్చు 30 వేల రూపాయలు అయ్యిందంటున్నారు? ఎక్కడి నుంచి వస్తున్నాయి ఈ డబ్బులు?.ఎక్కడిది ఈ లూట్ కా మాల్,ఆకలి చావులను అనారోగ్య మరణాలు అంటున్నారు,జిడిపి కిందికి,కార్పొరేట్ లు పైకి ఇదేనా పాలన,ఇదేనా సబ్కా సాత్,సబ్కా వికాస్,అమ్రిత్ కాల్ అంటే ఇదేనా?చెప్పండి పీఎం మోదీజీ! చెప్పండి దేశం ప్రశ్నిస్తున్నది? ఇంకా ఈ విభజన రాజకీయాలు, ఆర్థిక, సామాజిక, రాజకీయ అసమానతల మీద కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తన న్యాయ్ యాత్రలో మాట్లాడుతున్నారని కొత్తగా రాముడి ఆలయం ప్రారంభాన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందని తప్పుడు ప్రచారం షురూ చేశారు!తానే అంటే తందాన అనే ప్రభుత్వం ఒడిలో మీడియా ఉండనే ఉంది కదా!



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# విశ్వవిద్యాలయాలను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు!

తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి, నిధుల లేమితో కొట్టుమిట్టాడిన విశ్వవిద్యాలయాలు నేడు పూర్వ వైభవ దిశగా అడుగులు వేస్తున్నాయి. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఆలోచనలు చేస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని విద్యావ్యవస్థను పూర్తిగా పక్షాలన చేసే దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టారు. రాష్ట్రంలోని 11 విశ్వవిద్యాలయాలు అభివృద్ధికి ఆమడ దూరంలో కొట్టుమిట్టాడుతున్నాయి.2001 నుండి 2014 వరకు తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన విశ్వవిద్యాలయాలు బోధన బోధనేతర విద్యార్థి చేపట్టిన సాహసోపేతమైన ఉద్యమం నేడు తెలంగాణ రాష్ట్ర సాధనకు దోద పడిందనే చెప్పాలి. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు 2014 బోధన పరిశోధన అభివృద్ధి అన్ని రంగాలలో ముందు వరుసలో ఉన్న విశ్వవిద్యాలయాలు నేడు దీనస్థితిలో కొట్టు మిటాడుతున్నాయి, ఉద్యోగపర్తి లేక విశ్వవిద్యాలయాల బోధన , పరిశోధన పూర్తిగా అడుగంటి పోయింది గత పది సంవత్సరాలుగా యూనివర్సిటీలను పట్టించుకోనులేని ప్రభుత్వం ఉండడంవల్ల యూనివర్సిటీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. ఉస్మానియా కాకతీయ విశ్వవిద్యాలయాలు రాష్ట్రంలోనే పెద్ద విశ్వవిద్యాలయాలుగా పేర్కొనబడతాయి. ఉస్మానియా విశ్వవిద్యాలయం 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని చరిత్ర సృష్టించిన విశ్వవిద్యాలయంగా, ఇందులో చదువుకున్న ఎంతోమంది మేధావులు ఉన్నతమైన స్థానాలలో ముఖ్యంగా రాజకీయ ఆర్థిక సామాజిక శాస్త్ర సాంకేతిక రంగాలలో ఉన్నారని చెప్పాలి ఇంతటి గొప్ప చరిత్ర కలిగిన యూనివర్సిటీలను గత టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపను పోలేదు. విశ్వవిద్యాలయాలను రాజకీయ వేదికలుగా చేసుకొని గత ప్రభుత్వం యూనివర్సిటీలలో పోలీసుల మోహరంపు విద్యార్థుల సామాజిక హక్కులను కూడా కాలరాసే విధంగా విశ్వవిద్యాలయాల ఉపకులపతులు అనుసరించిన విధానం వర్ణాతీతం. గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పోలీసుల క్యాంపులు ప్రతి విషయానికి కూడా విశ్వవిద్యాలయంలో అధికారులు పోలీసులను పిలిపించి విద్యార్థులు ఎలాంటి హక్కుల కోసం ఉద్యమించకుండా కట్టడి చేసినారు. కనీసం విద్యార్థుల సభలు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి కూడా అధికారులు పర్మిషన్ ఇవ్వకపోవడం ప్రతి చిన్న విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకుపోయే విధంగా పోలీసులు వ్యవహరించిన తీరు అనేక విమర్శలకు దారి తీసింది. ఇప్పటికీ నిత్యం క్యాంపస్లలో పోలీసుల పహారా కొనసాగుతుంది. విశ్వవిద్యాలయంలో ఉద్యోగులు విద్యార్థుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోవడానికి నిరసన ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి కూడా స్వేచ్ఛ లేకుండా పోయిందని విద్యార్థులు ఉద్యోగస్తులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గత ప్రభుత్వం చేపట్టిన నిరంకుశ పరిపాలన వ్యవస్థను విడనాడి మానవ హక్కులను గౌరవించే విధంగా విశ్వవిద్యాలయాలలో పోలీసుల జోక్యం లేకుండా తగు చర్యలు చేపట్టాలని సవిద్యాలయంలో మేధావులు విద్యార్థి సంఘాల నాయకులు అంటున్నారు. సమస్యను పరిష్కరించే దిశగా అధికారులు చర్చించకుండా కేవలం పోలీసులచే నోరు మూయిస్తున్నారని పలు విద్యార్థి సంఘాల నాయకులు అంటున్నారు. రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల పరిస్థితులను పరిశీలించి ఎందుకు చేపట్టాల్సిన కార్యచరణ ప్రణాళికను రూపొందించుటకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఏం జరుగుతుందన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం నివేదిక ఇవ్వాలని విశ్వవిద్యాల అధికారులను కోరిన విషయం తెలిసిందే. అదేవిధంగా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల పరిస్థితులను చెల్లించి చర్యలు చేపట్టాలని అంటున్నారు బోధన పరిశోధన రంగాలను బలోపేతం చేసే దిశగా నిధుల లేమి తో విశ్వవిద్యాలయాలకు 2014 పూర్వం ఉన్న స్థితిలను నెలకొల్పే దిశగా అడుగులు వేస్తుంది. దాదాపుగా విశ్వవిద్యాలయాలు అధ్యాపకుల కొరత ఎదుర్కొంటుంది. వీటి భర్తీ విషయంలో ప్రభుత్వం తూతూ మంత్రంగా, మీది మాటలకు నోటిఫికేషన్లు ఇవ్వాలని రిక్రూట్మెంట్ చేస్తామని అనేకసార్లు ప్రకటనలు కుమ్మరించిన ఆచరణలో మాత్రం శూన్యం. గత 20, 25 సంవత్సరాలుగా ఒప్పంద అధ్యాపకులు, రోజువారి అధ్యాపకులు బోధన కొనసాగిస్తున్నారు, గడిచిన ఈ పది సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం విద్యను బలోపేతం చేసే దిశగా అడుగులు వెయ్యలేదు.





భారత దేశవ్యాప్తంగా 1,057 విశ్వవిద్యాలయాలు విస్తరించి ఉన్నాయి. వీటిలో 54 సెంట్రల్ యూనివర్సిటీలు, 453 స్టేట్ యూనివర్సిటీలు, 126 డీమ్డ్ యూనివర్సిటీలు, 410 ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు, ఇతర జాతీయ స్థాయి విద్యా సంస్థలు ఉన్నాయి. ప్రపంచ స్థాయి ప్రమాణాలు కలిగిన తొలి 500 విశ్వవిద్యాలయాల్లో భారతదేశానికి చెందిన 8 యూనివర్సిటీలు, తొలి 1,000 విశ్వవిద్యాలయాల్లో 35 మాత్రమే ఉండడం మన ఉన్నత విద్యాసంస్థల విద్యా ప్రమాణాలను ఎక్కిరిస్తున్నాయి. వైభవంగా విశ్వ విజ్ఞానాన్ని పంచిన గత సరస్వతి విశ్వవిద్యాలయాలు నేడు పలు సవాళ్ళ నడుమ దేవుడు లేని ఆలయాలుగా కృంగి కృశించిపోయే దుస్థితికి చేరడం యువభారతానికి శాపంగా మారతున్నది. ఉన్నత విద్యపై ప్రభుత్వ నిధుల కేటాయింపులు గత దశాబ్దకాలంగా బడ్జెట్‌లో 1.5 శాతం కన్న పెరగడం లేదు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో 2,482 కోట్లు ఉండగా, 2022-23లో 2,078 కోట్ల మాత్రమే కేంద్ర విద్యాశాఖ కేటాయించడం విచారకరమే కాదు ప్రమాదకరం కూడా. కేటాయింపులు తగ్గడంతో పాటు 25 శాతం విద్యార్థుల ప్రవేశాలను పెంచడం, అధ్యాపకుల సంఖ్యను మాత్రం పెంచకపోవడం విచారకరం.

**సౌకర్యాల లేమితో భారతీయ విశ్వవిద్యాలయాలు:** దీనికి తోడుగా యూనివర్సిటీల్లో పరిశోధనలు, వినూత్న ఆవిష్కరణలకు 8 శాతం నిధుల కోతను విధించడంతో గోరుచుట్టుపై రోకలి పోటులా యూనివర్సిటీ విద్య, పరిశోధనలు, మౌళిక వసతులు కొరవడి వెలవెలబోతూ, యువతను ఉన్నత విద్యతో ప్రయోజకులను చేసే యజ్ఞంలో విఫలం అవుతున్నాయి. భారతీయ విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో అర్హతగల అధ్యాపకుల కొరత, లైబ్రరీ నిధుల కోతలతో జర్నల్స్/పుస్తకాల కొరత, జీతభత్యాల చెల్లింపులో జాప్యం, సౌకర్యాల కొరత, తరగతి గదుల్లో అతిగా విద్యార్థుల సంఖ్య, వసతులులేని హాస్టల్స్, పారిశుధ్యలేమి లాంటి అనేక సమస్యలు చుట్టు ముట్టి విద్యాబోధన, పరిశోధనలు అంతరించే స్థాయికి చేరడం దేశ ప్రగతికే గొడ్డలి పెట్టు కానున్నాయి. విశ్వవిద్యాలయాలు రోజువారి ఖర్చుల నిమిత్తం 2022-23లో రూ: 4,900 కోట్లు ఉండగా, 2021-22లో రూ: 4,693 కోట్ల నిధులు విడుదల చేశారు. ప్రతి పైసాకు రాష్ట్ర/కేంద్ర/డీమ్డ్ విశ్వవిద్యాలయాలు శ్రమపడాల్సి వస్తున్నది. దేశ రాజధానిలోని పలు యూనివర్సిటీలు నిధుల కొరతతో కొట్టుమిట్టాడుతున్నాయి. యూజీసీ నుంచి మేజర్, మైనర్ పరిశోధనల ప్రాజెక్టులకు కేటాయింపులు 2016-17లో 42.7 కోట్లు ఉండగా, 2020-21లో 38 కోట్లకు కుదించడం జరిగింది. దేశవ్యాప్త విశ్వవిద్యాలయాల్లో 2.7 శాతం మాత్రమే పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లను నిర్వహిస్తున్నాయి. బలహీన పాలనా వ్యవస్థల నిర్మాణాలు, రాజకీయ ఒత్తిడిలు, పారదర్శకత/జవాబుదారీతనం లోపించడం, మౌళిక వనరుల అగాధాలు, అధ్యాపకుల ప్రమాణాల్లో కొరతలు, విద్యార్థులు-అధ్యాపకుల నిష్పత్తిలో వ్యత్యాసాలు, పరిశోధనా నిధుల కోతలు, పీహెచ్‌డి ప్రోగ్రామ్స్ లేకపోవడం, విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు తరగడం, కనీస అవసరాలకు నిధులు కాకపోవడం లాంటి అనేక తీవ్ర సమస్యల వలయంలో చిక్కుకున్న విశ్వవిద్యాలయాలు యువభారతానికి ఆశించిన స్థాయిలో ఉన్నత విద్యను అందించడంలో విఫలం అవుతున్నాయి.

**అవినీతి నీడలో రాష్ట్ర యూనివర్సిటీలు :** విశ్వవిద్యాలయాల్లో తగ్గిన విద్యా ప్రమాణాలు, ప్రయోగశాల సౌకర్యాల లేమి, అధ్యాపకుల కొరత లాంటి పలు సమస్యలకు సమీప భవిష్యత్తులో సమాధానం దొరికే దారులు కనిపించడం లేదు. దీనికి తోడు నకిలీ డిగ్రీలు, పేపర్ లీకేజీలు, కలుషిత మూల్యాంకన కథనాలు, అవినీతి రాజ్యమేలడం, క్యాపస్‌లో పోలీసు స్టేషన్లు వెలువడం, భావప్రకటనా స్వేచ్ఛను హరించడం, యువత చుట్టు కంచె కట్టి మేధో విస్తృతిని కుదించడం, ప్రజాస్వామ్య హక్కులకు కత్తెర వేయడం, విశ్వవిద్యాలయాలు అధికార పార్టీల స్థావరాలు కావడం, విసీలు అధికార యంత్రాంగానికి లొంగిపోవడం లాంటి పలు తీవ్ర సమస్యలు నేటి యువ విద్యార్థుల ఎదుగుదలకు విఘాతాలను కలిగిస్తున్నాయి. నేడు పలు విశ్వవిద్యాలయాలలో ఉపకులపతికి ఇతర పాలకవర్గానికి మధ్య రిజిస్ట్రార్ నియామకం విషయంలో పచ్చగడ్డి వేస్తే భగ్గుమనడం, విసీ చేసిన నియామకాలు విమర్శల పాలు కావడం విశ్వవిద్యాలయ పరువును దిగజార్చడం చూస్తున్నాం. ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డి ఫీజును 2,500/-ల నుంచి ఏకంగా రూ:25,000/-లుకు పెంచడం, యూనివర్సిటీ ప్రాంగణంలో రాహుల్ గాంధీ సమావేశానికి అనుమతిని నిరాకరించడా లాంటి విసీ నిర్ణయం పలు విమర్శలకు దారి తీశాయి. జెయన్‌టియు విసీ నియామకంతో పాటు అతను తీసుకున్న పొరుగు సేవల సిబ్బంది నియామకాల విషయంలో పలు ఆరోపణలు చుట్టుముట్టాయి. బాసర ఆర్‌జియూకెటిలోని ఐఐఐటీ విద్యార్థులు హాస్టల్ వసతులు, ఆహార నాణ్యత, ప్రయోగశాల సౌకర్యాల విషయాల్లో రోడ్డుకెక్కడం చూసాం. విశ్వవిద్యాలయ ఉమ్మడి నియామకాలకు సంబంధించిన ఫైలు గవర్నర్ టేబుల్ మీద కొద్ది మాసాలుగా మూలుగుతున్నది.

**అంతర్జాతీయ స్థాయి బోధనలు :** నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా రాబోయే ఐదు ఏళ్ళలో రూ: 600 కోట్లు వెచ్చించనున్నారు. నూతన విద్యావిధానం-2020 అమలు ద్వారా యువభారత మెదడులో క్రిటికల్ థింకింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్, సామాజిక-మానవీయ-భావోద్వేగ విలువల విత్తులు నాటడం జరగాలని కోరుకుందాం. విశ్వవిద్యాలయ స్వయం ప్రతిపత్తిని కాపాడడం, అవసర నిధులను కేటాయించడం, విద్యను పరిశోధనలకు ముడిపెట్టడం, విద్యా ప్రమాణాలు పెంచడం, విద్యార్థులు-అధ్యాపకుల నిష్పత్తిని కాపాడటం, పాలనా సంస్కరణలు తేవడం, క్యాంపస్‌లో విద్య వాతావరణాన్ని నెలకొల్పడం, అధ్యాపకుల నియమకాల్లో రాజకీయ జోక్యాన్ని తగ్గించడం, ఆధునిక డిజిటల్ యుగ మేధో వికాసం ఫలించడం, నైపుణ్య యువత దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావడం, విసీలను రాజకీయాలకు అతీతంగా నియమించడం లాంటి పలు పరిష్కార చర్యలతో భారతీయ యువత ప్రపంచానికి జ్ఞాన వెలుగులు పంచడం జరగాలి. ఇదే విధంగా ఉన్నత విద్యను నిర్లక్ష్యం చేస్తే యువశక్తి నిర్వీర్యం కావడం, అశాంతితో ఎదురు తిరగడం, నిరుద్యోగం పేట్రేగి పోవడం జరిగే ప్రమాదం నుంచి పాలకులు సరైన సత్వర పరిష్కారాలు చూపాలి.



డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

## దారులన్నీ పల్లె వైపే...

ప్రయాణ ప్రాంగణాలన్నీ
జన సముద్రమైన వేళ...
పట్టణమంతా ఖాళీ చేస్తూ
వాహనాల పరుగులన్నీ
సొంత ఊర్ల వైపుకే...
జీవన భృతికై పల్లె వదిలిన
బిడ్డలంతా తల్లి ఒడిచేరాలనే
తపనతో ఆ పరుగులు...
బంధుమిత్రుల కలయిక
ఆప్యాయతల పలకరింపులు
గుండె నిండా సంతసం
ఒకరికి ఒకరు కలిసే వేళ
గడపగడపకు పసుపు కుంకాలు
ఇంటి ముందు రంగవల్లులు
భోగిమంటల వెలుగుల్లో
బావా బామ్మర్దుల చిందులు
కన్నెపిల్లల గొబ్బెమ్మ ఆటలు
గుమగుమలాడే పిండివంటలు
పసందైన కమ్మని రుచులు ఎన్నో
భోగి పళ్ళు ,బొమ్మలకొలువులు
ఎగిరే గాలిపటాలపై పోటీలు
కోడి పందాలపై బెట్టింగ్ లు
నిరంతరం శ్రమించే పశువులను
పూజించే మన ఘన సంస్కృతి
పడతుల వాయినాలు
వాయినాలతో
మూడు రోజుల పండుగంతా
మూడు క్షణాల్లా గడిచిపోతుంది....

- పత్తెం వసంత
కరీంనగర్

## నైపుణ్యానికి ప్రతీక ముగ్గు

ముంగిట పీట వేసినట్లుగా
గులాబీ రంగు పరిచి
ఆ యామినిలో కనిపించే
నక్షత్రాలను ఏరుకొచ్చి
ఆ తారలన్నింటినీ
వర్ణం పై సరికూర్చి
సమపాళ్ళలో పేర్చి
సమ దూరంలో చుక్కల్లా
బంధించి
మెలికల ముగ్గు గీతల్లో వాటిని
కలపడం అంటే మాటలా...
సాధన చేసి చేసి చివరకు
సాధించి
ఆ చుక్కలన్ని చక్కగా కలిపేసి
చక్కని చుక్క వేసిన ముగ్గుకి
రూపం ముత్యమైతే
ముగ్గు పరిచిన ముగ్ధ
ముదముతో ముని వేళ్ళతో వేసిన
మెలికలు ఎటు వెళ్లి ఏ చుక్కలను
ముడుతాయో అర్థం కాని
అయోమయం
చూపును తట్టివేసే ఈ మెలికల
ముగ్గు
సోయగం సొంపు భూమ్మీద
మిట్ట మధ్యాహ్నం
వెన్నెల విరబూసిందా అన్నట్లుంది
ఈ ముగ్గులో మెలికలు అన్నింటినీ
కలిపి
ముగ్గుకి రూపాన్ని కల్పించడమే
కష్టం అయితే.....
మరి జీవితంలో అనుకున్న
గమ్యస్థానాన్ని
చేరడం ఇంకెంత కష్టమో
అనుకుంటే పొరపాటే..
ఇష్టపడి కష్టపడితే సాధించలేనిది
ఏదీ లేదు
ఆ లక్ష్యాన్ని చేరుకున్న తర్వాత
ఆ సంతోషం ముందు ఈ కష్టం
బలాదూర్..

- స్వప్న చింతకింది
9866819966

## సంక్రాంతి

ఒక(రి) నమ్మకాన్ని మరొకరు వమ్ముచేయకుంటే కాంతి
ఒక(రి) ఆశలు ఆశయాలు మరొకరి ఆలోచనలకు
అడ్డుగోడలుగా మారకుంటే క్రాంతి
ఒక(రి) వాణి ఒకరు నచ్చక
ఒక(రి) బాణి మరొకరు మెచ్చక
రక్తాలలికి గాయలొలికి సవాళ్లు సేతలైతే అశాంతి
పరస్పర నిందల దాడుల పునాదుల మీద
ఏ దేశమూ సమూన్నతంగా ఎదగడమనేది ఒక భ్రాంతి
భిన్నపొకడలు వీడి
భిన్నరీతులు వదిలి
వాత్సల్య సుధా ధారలు కురిపిస్తెనే సంక్రాంతి

కోటం చంద్రశేఖర్
94492043348



## సీతారామచంద్రస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండటౌన్, జనవరి 14(జనంసాక్షి): నల్లగొండ పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో బాగా ఈరోజు జరిగే ఆండాలమ్మ కళ్యాణ మహోత్సవానికి తన నివాసం నుంచి తలంబ్రాల బియ్యం, పట్టు వస్త్రాలు తీసుకొని వస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దంపతులు.ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల బహుమతుల ప్రధానం..



**చిలుకూరు,జనవరి 14(జనంసాక్షి):** ముగ్గుల పోటీలు అంటేనే సంక్రాంతి పండుగ సందడి అని గ్రామ సర్పంచ్ కొడారు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఖుషి నగర్ లో నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంక్రాంతి పండుగకు సంక్రాంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అనంతరం మొదట బహుమతి నూక తోటి విజయకు మిక్సర్ గ్రైండర్, రెండో బహుమతి తాళ్లపల్లి సంధ్యకు టేబుల్ ఫ్యాన్, మూడో బహుమతి కొండా రజినికి ప్రెజర్ కుక్కర్, నాలుగో బహుమతి అమరోజు స్వాతికి గ్యాస్ స్టవ్, ఐదో బహుమతి బాలెబోయిన లక్ష్మికి కుక్ వేర్ సెట్, మరో ఐదు మందికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యడవెల్లి పుల్లారావు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె సొంధుమియా, ఏడుకొండలు, మంత్రి ప్రగడ లక్ష్మణ్, అనురాధ, సంక్రాంతి ఫౌండేషన్ కమిటి వారు, తదితరులు, పాల్గొన్నారు.

## గవర్నర్ కోట ఎమ్మెల్సీగా మహమ్మద్ అమీర్ అలీ ఖాన్ ?



**ఖమ్మంజిల్లా బ్యూరో, జనవరి14 (జనంసాక్షి) :** ప్రముఖ దినపత్రిక సియాసత్ న్యూస్ ఎడిటర్ గా వ్యవహరి స్తున్న మహమ్మద్ అమీర్ అలీ ఖాన్ పేరును గవర్నర్ కోట కింద ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సోమవారం ఆయన వేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. ఉర్దూ దినపత్రికలలో అత్యధిక సర్కులేషన్ గల పత్రికగా సియాసత్ దినపత్రిక అనేక ఇతర రాజకీయ ఉర్దూ దినపత్రికలకు స్పూర్తినిచ్చింది. మహమ్మద్ అమీర్ అలీ ఖాన్ తండ్రి జాహిద్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో సియాసత్ ఉర్దూ పత్రిక అనేక సంచలాత్మక కథనాలను వెలువరించింది. హైదరాబాదు లోనీ పాత బస్తీలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, పటిష్టతకు అమీర్ అలీ ఖాన్ లాంటి వ్యక్తి తోడ్పాటు ఎంతో అవసరం అని అధిష్టానం భావిస్తున్నట్లు దీని ద్వారా సంకేతం వస్తోంది.

## పొంగులేటి విజయ ప్రస్థాన పత్యేక వీడియోను ఆవిష్కరించిన దయాకర్ రెడ్డి



**ఖమ్మంటౌన్, జనవరి 14 (జనంసాక్షి):** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రాజకీయ ప్రస్థానంపై రైట్ చాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ శీనన్న శపథం' శీర్షికతో రూపొందించిన ప్రత్యేక వీడియోను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. నిత్యం జనం మధ్య ఉండే పొంగులేటిపై కొన్నేళ్లుగా జరిగిన రాజకీయ కుట్రలు, వాటిని ఆయన అధిగమించి రాష్ట్ర మంత్రిగా ఎదిగిన తీరును మెండెం కిరణ్ కుమార్ చక్కగా విశ్లేషించి చూపారని అభినందించారు. శీనన్నను అభిమానించే ప్రతి ఒక్కరూ మెచ్చేలా ఈ వీడియో ఉందని పేర్కొన్నారు.



## సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి

**నల్గొండటౌన్, జనవరి 14 (జనంసాక్షి):** తెలంగాణ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ అధ్వర్యంలో రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కు సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, మినిమం టైం స్కేల్ ప్రతిపాదనలు 2024-25 సంవత్సరానికి ప్లానింగ్ అప్రూవల్ బడ్జెట్ (పి ఏ బి)లో ప్రతిపాదనలు పంపాలని కోరడం జరిగింది.దానికి మంత్రి వర్యులు స్పందిస్తూ సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులు ఎన్నికల ముందు 22 రోజుల పాటు చేసిన సమ్మెకు మద్దతు తెలిపిన విషయం నాకు గుర్తు వుంది.ప్రభుత్వం వచ్చి నెల రోజులే అయ్యింది.కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల పరిష్కారం ఒక కమిటీ వేస్తున్నాం త్వరలోనే మీ సమస్యలు పరిష్కారం అవుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీ ఆర్ సి పి ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరందాసు సంతోష్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపాటి ప్రవీణ్, యూఆర్ఎస్ స్పెషల్ ఆఫీసర్ హమీద్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండటౌన్, జనవరి 14 (జనంసాక్షి)** సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయమైన సంక్రాంతి పండుగను తెలుగు ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. పాడి పంటలతో రైతులంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలను ఇప్పటికే కొన్నింటిని ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఆరు మాసాలలో ఆరు గ్యారెంటీ పథకాలన్నీటిని అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు వెల్లి విరిసే విధంగా సంక్రాంతి పండుగను ఆనందోత్సవాల మధ్య సంబురంగా జరుపుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అందరి జీవితాలలో వెలుగును నింపే విధంగా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం చేయని అభివృద్ధి, సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## సరిహద్దు గ్రామాల్లో ముమ్మరంగా కోడి పందాలు..



**మధిర ఆర్సి,జనవరి14(జనంసాక్షి):** తెలంగాణ సరిహద్దులో ఉన్న ఆంధ్ర ప్రాంత గ్రామాల్లో కోడిపందాలు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. సంక్రాంతి పర్వదినాన మూడు రోజులు పాటు సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా అనేక సంవత్సరాలు నుండి కోడి పందాలను నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుంది. న్యాయ స్థానాలు సైతం కోడిపందాలను అడ్డుకున్నా సాంప్రదాయం పేరుతో సంక్రాంతికి మూడు రోజులు పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనేకచోట్ల కోడిపందాలను నిర్వహించేందుకు బర్లు ఏర్పాటు చేశారు. మధిర నియోజక వర్గానికి కూత వేట దూరంలోనే ఆంధ్ర సరిహద్దు గ్రామాలు ఉన్నాయి. దీంతో ఆయా గ్రామాల్లో కోడి పందాలు నిర్వహించేందుకు పందెం రాయుళ్లు అనేక ఏర్పాట్లు చేశారు. మధిరకు సరిహద్దులో ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఊటుకూరు, నెమలి, వినగడప, పెనుగంచిప్రోలు, వత్సవాయి, లింగాల, చీమలపాడు, తిరువూరు, మైలవరం, పెద్దాపురం తదితర గ్రామాల్లోని మామిడి తోటలో కోడిపందాలతో పాటు, జూదం, నిర్వహించేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. మామిడి తోటలో ప్రత్యేకంగా బరులు ఏర్పాటు చేసి వాటి చుట్టూ రక్షణగా రాతి స్తంభాలను పాతి వాటికి ఇనుప తీగతో ప్రత్యేకంగా కంచెను ఏర్పాటు చేశారు. పందాలు నిర్వహించే చోట మాంసాహారంతో భోజనం, మందు సైతం అందుబాటులో ఉంచారు. తెలంగాణ రాష్ట్రంలో కోడిపందాలుపై నిషేధం ఉండటంతో పందెం రాయుళ్లు తెలంగాణ ప్రజల కోసం ప్రత్యేకంగా సరిహద్దు గ్రామాల్లో కోడిపందాలు నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేశారు. కోడిపందాలు చూసేందుకు మధిర నియోజకవర్గం నుండి ప్రజలు భారీ స్థాయిలో తరలి వెళ్లారు. కొంతమంది అయితే పోటీల్లో కూడా పాల్గొన్నారు.

# సరికొత్త భారతాన్ని నిర్మించడమే రాహుల్ లక్ష్యం

**జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షుల్లు దుర్గా ప్రసాద్, జావేద్**

**భారత్ జోడో న్యాయ యాత్రకు సంఘీభావం**

**కాంగ్రెస్ కార్యాలయం నుండి జెడ్పీ సెంటర్**

**అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ**



**రఘునాధపాలెం,జనవరి14(జనంసాక్షి):** సరికొత్త భారతాన్ని నిర్మించడమే రాహుల్ గాంధీ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గ ప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ లు అన్నారు. రాహుల్ గాంధీ ప్రారంభించిన భారత్ జోడో న్యాయ యాత్ర కు సంఘీభావంగా నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా లో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం రెడ్డి భవనం నుండి జడ్పీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ...దేశ సమగ్రత సమైక్యత కోసం రాహుల్ గాంధీ పరితపిస్తున్నారని అప్రజాస్వామిక పాలనలో మగ్గుతున్న దేశాన్ని కాపాడేందుకు కష్ట పడుతున్నారని తెలిపారు. ఏడాదిన్నర కిందట కన్యాకుమారి నుంచి భారత్ జోడో యాత్ర పేరుతో పాదయాత్రను చేశారు. ఈ సమయంలో అ వర్గాల ప్రజలను ఆయన కలుసుకున్నారు. తాజాగా, మళ్లీ భారత్ జోడో న్యాయ్ యాత్ర పేరుతో మళ్లీ ప్రజల మధ్యకు వస్తున్నారని తెలిపారు.రాహుల్ భారత్ జోడో న్యాయ యాత్ర విజయవంతంగా ముగించాలని జిల్లా కాంగ్రెస్ తరపున కోరుతున్నట్టు తెలిపారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ...ఎదలు ఆత్మగౌరవం కోల్పోయారని, నిరుద్యోగంతో యువత కలలు కలగానే మిగిలి పోయాయని మహిళలు తమకు దక్కాల్సిన గౌరవం కోసం తహతహలాడుతున్నారని అన్నారు. అలాగే, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మాజీ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా రెజ్లర్ల నిరసన, కోవిడ్ సమయంలో పెద్ద ఎత్తున దహన సంస్కారాలు, పార్లమెంట్లో ఎంపీలు తమ సస్పెన్షన్కు వ్యతిరేకంగా నిరసన తెలిపటం లాంటి సంఘటనలు చాలా జరిగాయన్నారు.యూపీఏ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన సమాచార హక్కు, విద్యాహక్కు చట్టాలు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వంటి ప్రతిష్ఠాత్మక చట్టాలకు పాతర వేసి ఎన్డీఏ ప్రభుత్వం బడా పారిశ్రామికవేత్తలకు దేశ సంపదను దోచి పెడుతోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందని, రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశానికి వేసిన సంకెళ్లు తొలగిపోనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహక అద్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా ఓ బి సి సెల్ అద్యక్షులు , ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా %×చీఖజ%, మహిళా కాంగ్రెస్, మైనారిటి, సేవాదళ్ అద్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్,కార్పొరేటర్ల మలీదు వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, మిక్కిలినేని మంజుల,కమర్తపు మురళి, మిక్కిలినేని నరేందర్,పల్లెబోయిన భారతిచంద్రం, షేక్ నాగుల్ మీరా, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, వడ్డేబోయిన నరసింహరావు, వడ్డేబోయిన శంకర్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,రషీద్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,వాసిం, ఏలూరి రవికుమార్, కొట్టెముక్కల నాగేశ్వరరావు, రఘునాథపాలెం మండల అద్యక్షులు భూక్యా బాలాజి,నగర %×చీఖజ%, ఓ బి సి అద్యక్షులు నరాల నరేష్, బాణాల లక్ష్మణ్,నగర కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకటయ్య, కాలంగి కనకరాజు, సంపటం నరసింహరావు, దొన్వాన్ వెంకట్రావు, నుకారాపు వేంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్ రెహమాన్,జ్యోతి, దామా స్వరూప, సుగుణ, తవిడబోయిన రవి, ముజాహిద్దిన్,షేక్ జానిమియా,మియాభాయ్, మహమూద్, జెర్రిపోతుల అంజని కుమార్, బోయిన వేణు, సుదర్శన్, ఉన్నం రాజశేఖర్, బీరెడ్డి రమేశ్, రమేష్, పర్వత శ్రీనివాస్, గడ్డికొప్పుల ఆనందరావు, కందుల శ్రీను, కొలిపొంగు రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇస్లాం ఒక సంపూర్ణ జీవన విధానం

**జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జానాబ్ అజారుద్దీన్**




**ఖమ్మంటౌన్,జనవరి14(జనంసాక్షి)** ఇస్లాం సంపూర్ణ జీవిత విధానమని ఈ మార్గంలో పయనిస్తే ఇహపర లోకాల్లో సాఫల్యం పొందగలుగుతామని జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొహమ్మద్ అజారుద్దీన్ అన్నారు జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా అధ్యక్షతన నేడు ఖాజీపుర షాదిఖాన గ్రౌండ్ జరిగిన ధార్మిక బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు మనిషి ఎల్లప్పుడూ దైవ విధేయత కలిగి సమస్త చెడులకు దూరంగా ఉండి పవిత్ర జీవితం గడపాలన్నారు మరొక అతిథిగా పాల్గొన్న రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాధిక్ అహ్మద్ మాట్లాడుతూ ఖురాన్ దైవ గ్రంథం అని ఇది సమస్త మానవాళికి మార్గదర్శమని దీని అడుగుజాడల్లో నడుచుకుంటు స్వీయ సంస్కరణ చేసుకుంటూ మంచి వ్యక్తిత్వాన్ని అలవర్చుకొని పరిశుద్ధ జీవితాన్ని గడిపితే ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉంటాడన్నారు సీనియర్ దాయి మహమ్మద్ రబ్బాని మాట్లాడుతూ సమాజానికి యువత పునాది లాంటివారు ప్రవక్త మహమ్మద్ (స అ స) మార్గంలో పైనిస్తూ ఆదర్శ జీవితాన్ని గడపాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అంజుమ్ మధుర మండల ఇన్చార్జి అబ్దుల్ ముజీబ్ మధిర పట్టణ అధ్యక్షులు జమీర్ ఇస్లాంపేట అధ్యక్షురాలు ఖాసీమా షాహీన్ మధిర పట్టణ అధ్యక్షురాలు నాజియా సభ్యులు మహమ్మద్ ఖాన్, సోహెబ్, హమీద్ ,ఇర్ఫాన్ , హుస్సేన్ అధిక సంఖ్యలో స్త్రీ పురుషులు పాల్గొన్నారు

## కొండమల్లేపల్లి మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి**



**కొండమల్లేపల్లి జనవరి 14 జనంసాక్షి :** కొండమల్లేపల్లి మండల ప్రజలకు రైతు సోదరులకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమన్నారు ప్రగతి సంకేతమైన సూర్యభగవానుడు మకరరాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రాంతిగా జరుపుకుంటున్నామని ఇది ప్రకృతిలో జరిగే మార్పు మాత్రమే కాదని మన జీవితంలోనూ ప్రగతితో కూడిన మార్పు రావాలన్న సందేశాన్ని సంక్రాంతి పండుగ ఇస్తుందని పేర్కొన్నారు ప్రజల జీవితాల్లో సంక్రాంతి సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు ప్రజలు సిరి సంపదలతో భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలని చీకట్లను రూపుమాపే కొత్త కాంతులు ఇంటింటా వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు సూర్యుని కొత్త ప్రయాణం కొత్త మార్పుకు నాంది పలకాలని రాష్ట్రమంతటా సంక్షేమంతో పాటు అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలని అన్నారు భోగ భాగ్యాలను అందించే భోగి కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి కనుమ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు తెలంగాణలో మొదలైన ప్రజా పాలనలో స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలు సంతోషంగా పండుగ సంబురాలు జరుపుకోవాలని తెలిపారు సకల జన హితానికి ప్రగతి పథానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని అన్నారు బంధుమిత్రులు కుటుంబ సభ్యులు కలుసుకునే ఈ సంక్రాంతి పండుగ కొత్త మార్పుకు బాటలు వేయాలని వారు ఆకాంక్షించారు.

## గళ్ళ చెరువులో తెప్ప పడవ పోటీలు



**పెన్ పహాడ్, జనవరి 14 (జనంసాక్షి) :** సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో గళ్ళ చెరువులో ఆదివారం భోగి పండుగ పురస్కరించుకొని తెప్ప పడవ పోటీలను మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో కాశ బోయిన పోశాలు, జ్ఞాపకార్థం వారి కుమారుడు కాశబోయిన కృష్ణ నిర్వహించారు.ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా దాసరి పెద్ద మట్టయ్య, విచ్చేసి పోటీలను ప్రారంభించారు.పోటీలలో ఎనిమిది మంది పోటీ దారులు పాల్గొన్నారు.గెలిచిన వారికి బహుమతులు ప్రథమ బహుమతి 1016, మెరిగ సంతు, సాయిని రమేష్, ద్వితీయ బహుమతి 516, దాసరి సంతు, మెరిగ రామకృష్ణ, నూకల సుధాకర్, తృతీయ బహుమతి 250, నూకల రవి, దాసరి ప్రభాస్, నూకల వీరస్వామి, బహుమతులను అందజేశారు. తెప్ప పడవ పోటీలు గ్రామస్తులను, చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో దాసరి చిన్న మట్టయ్య, నూకల సైదులు, పొన్నెబోయిన సైదులు, కల్మెల సైదులు, శంకర్,రాజు, మహిళలు,గ్రామస్తులు,చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు.

## క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేత..



**చింతపల్లి జనవరి 14 (జనంసాక్షి):** చింతపల్లి మండలం ప్రశాంతపురి తండా గ్రామపంచాయతీలో నిర్వహించిన టోర్నమెంట్ సందర్భంగా కబడ్డీ మొదటి బహుమతి జటావత్ తండా , రెండవ బహుమతి ఇస్లావత్ తండా ,వాలీబాల్ మొదటి బహుమతి ఇస్లావత్ తండా రెండవ బహుమతి జటావత్ తండాలు. బహుమతులు గెలుపొందారు బహుమతులకు సహకరించిన వారు... కబడ్డీ 1)మొదటి బహుమతి దాత జటావత్ హరినాయక్ ఎక్స్ జడ్పిటిసి,రెండవ బహుమతి దాత శ్రీను నాయక్,వాలీబాల్ మొదటి బహుమతి దాత బంగారి జగన్ నాయక్, సర్పంచ్ రెండవ బహుమతి దాత కిషన్ నాయక్ ,మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కబడ్డీ అండ్ వాలీబాల్ దాత .శ్రీను నాయక్ :జిల్లా ఎస్టి సెల్ నాయకులు ,బెస్ట్ ఎంపరింగ్ దాత రామకోటి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపిన వైయస్సార్ ఫౌండేషన్ అధినేత సోమిరెడ్డి



**ఆత్మకూర్ (ఎం) జనవరి 14 (జనంసాక్షి):** వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఎర్ర సోమిరెడ్డి ఆత్మకూరు మండల ప్రజలకు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు సంక్రాంతి పండుగా రైతుల పండుగ మన అక్కచెల్లెళ్ల పండుగ మొత్తంగా మన సంస్కృతిని సంప్రదాయం చాటి చెప్పే అచ్చమైన తెలుగు పండుగ అని భోగి సంక్రాంతి కనుమ పండుగలను ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబం సంతోషంగా జరుపుకోవాలని ఈ మకర సంక్రాంతి రాష్ట్ర ప్రజల జీవితాల్లో అభివృద్ధిలో కూడిన మార్పును తీసుకురావాలని పండుగ తెచ్చే సంబరాలలో ప్రతి ఇంటిలోనూ ఆనందాలను సిరులను వెల్లి విరియాలనే తెలుగు ప్రజలు జరుపుకునే పండుగల్లో సంక్రాంతి పండుగ చాలా ప్రముఖమైనది తెలంగాణలోనే కాదు దేశంలోనే కాదు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా సరే సంక్రాంతి పండుగకు వారి సొంత ఊరికి వచ్చి కుటుంబ సభ్యులతో గ్రామస్తులతో పండుగను ఘనంగా జరుపుకుంటారు అని ఆయన తెలిపారు.

## డివిజన్ స్థాయి వాలీబాల్ విజేతలకు బహుమతులు అందజేత



**కొండమల్లేపల్లి జనవరి 14 జనం సాక్షి :** సంక్రాంతి పండుగ సందర్భంగా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నిర్వహించినటువంటి డివిజన్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు ఆదివారం బహుమతులు అందజేశారు డివిజన్ సాయి వాలీబాల్ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు ప్రథమ బహుమతి గెలుపొందిన నసర్లపల్లి శివ టీంకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్ రెడ్డి షీల్డతో పాటు రూ.15వేల నగదు బహుమతి అందజేశారు. ద్వితీయ బహుమతి గెలుపొందిన కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన ప్రభు టీంకు కాంగ్రెస్ యువ నాయకుడు బూడిద మల్లేష్ యాదవ్ షీల్డతో పాటు రూ.12వేల నగదును అందజేశారు తృతీయ బహుమతి గెలుపొందిన కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన నదీమ్ టీంకు చెన్నారం మాజీ ఎంపిటిసి రమావత్ లాలునాయక్ షీల్డతో పాటు రూ.8వేల నగదును అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు యువత మధ్య ఐక్యత ఏర్పడుతుందని అన్నారు క్రీడా నైపుణ్యాన్ని పొంది జిల్లా, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలలో నైపుణ్యం ప్రదర్శించాలని క్రీడాకారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు తోటపల్లి వెంకటయ్య, కొర్ర నాగరాజు శంకర్ నాయక్ ఉపాధ్యాయులు నల్ల నర్సింహా,ఎండి ఖదీర్, ఆర్. సేవానాయక్, వెంకటయ్య, తిరుపతి, అంపైర్లు జానీ,శ్యామ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపోటములను స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలి





## ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి బ్యూరో జనవరి 14 (జనంసాక్షి)**

క్రీడాకారులు గెలుపు ఓటములను క్రీడా స్ఫూర్తిదాయకంగా తీసుకొని ఆడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గుమ్మడం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ యువత నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పరిధిలోని క్రీడ స్థలాన్ని కొందరు వ్యక్తులు అన్యాక్రాంతం చేశారని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన క్రీడా ప్రాంగణానికి సంబంధించిన భూ దస్తావేజులతో కలెక్టర్లు సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సువర్ణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

వనపర్తి నియోజకవర్గం ప్రజలకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో కళకళలాడుతూ ఉండాలని ఆయన కోరారు.

### రంగనాథ స్వామి ఆలయాన్ని పర్యాట కేంద్రంగా అభివృద్ధి చేస్తా

శ్రీరంగాపురంలోని రంగనాథ స్వామి అతి ప్రాచీనమైనటువంటి దేవాలయాన్ని పర్యాట ప్రాంతంగా దేశ విదేశాల నుంచి భక్తులు వచ్చే విధంగా దీన్ని తీర్చిదిద్దేటువంటి బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు . ఆదివారం శ్రీరంగాపురం మండల కేంద్రంలోని రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి, ఎమ్మెల్యే రంగసముద్రం ప్రధానకాలువను పరిశీలించారు. వీటితోపాటు జూరాల కాలువలకు మరమ్మత్తులను చేయాల్సిన అవసరం ఉందని తప్పకుండా చేయించి ప్రతి ఆయకట్టుకు చివరి రైతు వరకు నీళ్లు అందే విధంగా కృషి చేస్తామని అన్నారు.



## భోగి పండుగను జరుపుకున్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

**మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లా యువమోర్చా నాయకులతో కలిసి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాల, మాజీ మంత్రి డీకే అరుణ జిల్లా కేంద్రంలోని తన నివాసంలో భోగి పండుగను జరుపుకున్నారు.

### దేవాలయాన్ని శుభ్రం చేసిన బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

ప్రధాని నరేంద్ర మోడీ దేశంలోని దేవాలయాల పరిశుభ్రం కోసం శ్రమదానం నిర్వహించాలన్న పిలుపుమేరకు ఆదివారం మహబూబ్ నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీలోని మార్లు శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించి దేవాలయ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 22న అయోధ్య నగరంలో బాలరామ విగ్రహ ప్రాణప్రతిష్ట జరుగుతుంది కాబట్టి దేశంలోని ప్రతి దేవాలయాన్ని పరిశుభ్రంగా శుద్ధి చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సుధాకర్, కృష్ణయ్య, బిజెపి యువమోర్చా అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డి, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేది సంక్రాంతి ముగ్గులు

**తూప్రాన్ జనవరి 14 (జనం సాక్షి):**

సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేది సంక్రాంతి ముగ్గులేనని మనోహరాబాద్ ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు. కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలో కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. బాలికలు యువతులు మహిళలు కన్నుల పండుగగా తమ ఇంటి ముందు రంగవల్లులను రంగురంగులతో అలంకరిస్తారని అలాంటి రంగవల్లులను నేచర్ ఐకాన్ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నేచర్ ఐకాన్ యూత్ వారు అనేక కార్యక్రమాల నిర్వహించాలని కోరారు. గెలుపొందిన వారికి బహుమతు లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేచర్ ఐకాన్ యూత్ అధ్యక్షులు శ్యాంప్రకాష్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సంతోష్, రఘుపంతులు నేచర్ ఐకాన్ యూత్ యూత్ సభ్యులు, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## అవినీతి ఆరోపణల పేరుతో బిఆర్ఎస్ సర్పంచ్‌లపైన కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

- కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం
- కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో సర్పంచుల సమస్యలను పరిష్కరించాలి
- కల్వకుర్తి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఎముక జంగయ్య



**కల్వకుర్తి జనవరి 14 (జనం సాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పడిన తర్వాత బడుగు బలహీన వర్గాల సర్పంచ్ లనే టార్గెట్గా అనేక ఒత్తిళ్లకు గురి చేస్తూ, అవినీతి ఆరోపణలు మోపుతూ సస్పెండ్ గురి చేయటం సరైన పద్ధతి కాదని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యం కల్వకుర్తి మండల సర్పంచ్ ల సంఘ అధ్యక్షులు ఎముక జంగయ్య విలేకరుల సమావేశం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో సర్పంచుల సమస్యలను అర్థం చేసుకొని సర్పంచ్ పెండింగ్ బిల్లులని విడుదల చేయాలని అన్నారు. కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామానికి చెందిన బీసీ సర్పంచు పండుగ పద్మా అంజి యాదవ్ ని గత నెల 20 తారీఖున అక్రమంగా అవినీతి ఆరోపణలు మోపుతూ సస్పెండ్ చేశారని హై కోర్టు సస్పెన్స్ కొట్టి పారేసిన ఆ సస్పెన్షన్‌ని అమలు చేయడానికి అధికారులు చాలా సమయం పట్టిందని పద్మ ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచులు రెండు సంవత్సరాలు కరోనా పేరుతో ఏలాంటి బిల్లులు రాలేదని ఇలా దాదాపుగా రెండున్నర సంవత్సరాలు సొంత డబ్బులు వెచ్చించి మరీ గ్రామాభివృద్ధికి పాటుపడితే ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి ఆరోపణల పేరిట గ్రామపంచాయతీ సర్పంచుల పైన ముఖ్యంగా బడుగు బలహీనవర్గాల సర్పంచ్ల పైన సస్పెన్షన్ల పేరుతో ఎంక్వైరీల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోవర్ధన్, సర్పంచ్ పద్మ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈశ్వరయ్య, చెన్నకేశవులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పత్రికలు ప్రజల పక్షాన నిలబడాలి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

పత్రికలు ప్రజల పక్షాన నిలబడాలని , ప్రభుత్వానికి , ప్రజలకు వారధిలా పనిచేయాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దిశ వార్త పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి దశా నిర్దేశం చేసేవిధంగా వార్తలు రాయలని, ఎలాంటి వివక్షను చూపకుండా సమాజ శ్రేయస్సుకు పాటుపడేవింధగా వార్తలు రాయలన్నారు. ఈ కార్యక్రమంలో దిశ వార్త పత్రిక బ్యూరో నర్సింహులు, రాజా సింగ్, గోకులం వెంకటేష్, వెంకటేష్ గౌడ్, వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, మారెపల్లి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆల శశివర్ధన్ రెడ్డి దశదినకర్మలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం భూత్పురు మండలం అన్నసాగర్ గ్రామంలో ఆదివారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సోదరుడు ఆల శశివర్ధన్ రెడ్డి దశధిన కర్మ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పాల్గొన్నారు. తన వెంట ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రులు వి శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యేలు కల్వకుంట్ల సంజయ్, కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యేలు, గువ్వల బాలరాజు, రాజేందర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, రావుల చంద్ర శేఖర్ ,పి చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చెర్మన్లు వల్యానాయక్, రజిని సాయిచంద్, ఇంతియాజ్, వెంకటేశ్వర్ రెడ్డి, బాద్మి శివకుమార్, ఇబ్రహీం వివిధ పార్టీల నాయకులు తదితరులున్నారు.

## చెక్ పవర్ రద్దుపై హైకోర్టు తీర్పు హర్షణీయం

### సర్పంచ్ కుమ్మరి జగన్నాథం

**పాపన్నపేట,జనవరి14 జనంసాక్షి**

చెక్ పవర్ రద్దు చేస్తు హై కోర్టు న్యాయ స్థానం ఇచ్చిన తీర్పు ప్రతి పక్షాలకు చెంపపెట్టు లాంటిదని పాపన్నపేట మండల కొత్తపల్లి సర్పంచ్ కుమ్మరి జగన్నాథం ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఈనెల 6న (శనివారం) చెక్ పవర్ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయ డం నాపై గ్రామ ఉపసర్పంచ్ బైండ్ల అంజలి తన భర్త సత్యనారాయణ నా ప్రతిష్టకు భంగం కలిగించి రాజకీయ ంగా దెబ్బతీయాలనే దురుద్దేశంతో లేని పోని ఆరోపణలు చేస్తూ అధికారులను తప్పుదోవ పట్టించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి చెక్ పవర్ రద్దు చేయించడాన్ని సవాలు చేస్తూ నేను హైకోర్టు న్యాయస్థాన్ని ఆశ్రయించగా నా విన్నపం స్వీకరించిన గౌరవ న్యాయస్థానం వెంటనే చెక్ పవర్ రద్దును నిలుపుదల చేయాలని జిల్లా కలెక్టర్,జిల్లా పంచాయతీ అధికారులకు ఆదేశిస్తూ కోర్టు ఉత్తర్వులలో అదేశించించిందన్నారు. నేను మండలంలో మా గ్రామాన్ని (కొత్తపల్లి)అన్ని విధాలుగా అభివృద్ధి పనులు చేపట్టి జిల్లాలో ఉత్తమ గ్రామపంచాయతీ, ఉత్తమ సర్పంచ్‌గా జిల్లాకలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నానని, కాగా నిధులు దుర్వినియోగం చేశానని చెప్పి ఉపసర్పంచ్ ఆమె భర్త తమ ప్రతిష్టకు భంగం కలిగించేలా నన్ను అభాసు పాలు చేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపసర్పంచ్ పదవి నుండి తొలగిం చాలని గ్రామ వార్డు సభ్యులు తీర్మానం చేయడం మూలం గానే ఆమెను అప్పటి గౌరవ కలెక్టర్ తొలగించడంతో గ్రామ వార్డు సభ్యుల తీర్మానం మేరకే మరో సభ్యులైన సోమశేఖర్ ను జాయింట్ చెక్ పవర్ బాధ్యతలను అప్పగించామని పేర్కొ న్నారు. అప్పటి నుండే గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘ వేందర్‌కు జాయింట్ చెక్ పవర్ ఉన్న సోమశేఖర్‌తో డిజిటల్ సంతకంతోనే పనుల బిల్లుల చెల్లింపులు జరిపిస్తున్నట్లు వెల్లడించారు. మళ్ళీ ఉపసర్పంచ్ అంజలి పేరున బాధ్యతల ను పునరుద్ధరణ చేయాలని అధికారులు ఆదేశిస్తూ పంచా యతీ కార్యదర్శికి ఉత్తర్వులు అందితే తిరిగి డిజిటల్ సంత కం మార్పు చేయవల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శిపై ఉంటుందని, బాధ్యతలు తీసుకొనే బాధ్యత ఉప సర్పంచ్ అయిన అంజలికి ఉంటుంది కానీ సర్పంచ్‌పై ఉండదని తెలియచేస్తూ పంచాయతీ కార్యదర్శి తప్పిదాలను నాపై రుద్దుతూ రాజకీయంగా పరువు తీయాలని దురుద్దేశంతోనే నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ అధికారులను తప్పు దోవ పట్టించి చెక్ పవర్ రద్దు చేయించారని దుయ్యబట్టారు. ఉపసర్పంచ్ సస్పెండ్ అయిన నుండి ప్రతి నెల జరిగే గ్రామ పంచాయితీ మీటింగ్‌లకు కూడా రాకుండా నాపైన ఆరోపణలు చేయడం విడ్డురంగా ఉందని ఆరోపించారు. ఏదైనా ఉంటే ప్రజల మన్ననలు పొందడానికి గ్రామాభివృద్ధి చేసి చూపించాలే తప్ప రాజకీయంగా ఎదురుకొలేక,లేని పోని ఆరోపణలు చేయడం సరికాదని జగన్నాథం హితవు పలికారు. ఎప్పుడు కూడా న్యాయం గెలుస్తుందని అనడానికి ఇది నిదర్శనమని పత్రిక మిత్రుల ద్వారా వారికి తెలియచేస్తున్నానని సర్పంచ్ సూచించారు.



## ముంగిట్లోనే రామమందిరం ఆకట్టుకున్న రంగవల్లి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

అయోధ్యలో నిర్మితమై ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న శ్రీరామ ఆలయం అచ్చంగా రంగవల్లి తో ముగ్గు వేసి ఇంటి ముంగిట్లోనే రామమందిరం ఉన్నట్లుగా ఉంది. ఈ ముగ్గు.నారాయణపేట జిల్లా కేంద్రంలోని మహంకాళి వీధిలో గుత్తి కావ్య అనే సాఫ్ట్ వేర్ ఇంజనీర్ వేసిన యువతి అయోధ్య మందిరం సీతారామ లక్ష్మనుల రంగ వల్లికతో విశేషంగా అందరినీ ఆకర్షించింది. ఆయువతిని పట్టణ ప్రజలు, విశ్వహిందూ పరిషత్ నాయకులు తిలకించి కావ్యను అభినందించారు.

### క్రీడా స్ఫూర్తి చాటుకున్న ఎంపీపీ అమ్మకోళ్ళ శ్రీనివాస్ రెడ్డి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి)**



పట్టణంలోని బాపునగర్ ఎంవిఎం ఫ్రెండ్స్ వారికి క్రికెట్ బ్యాట్లు అందజేసిన నారాయణపేట ఎంపీపీ అమ్మ కోళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఆదివారం పట్టణంలోని బాపునగర్ ఎంవిఎం ఫ్రెండ్స్‌కి క్రీడా స్ఫూర్తిని చాటుతూ ఆయన సొంత నిధులతో క్రీడాకారులకు బ్యాట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చెడు బారిన పడకుండా సమాజానికి యువకులే ఆదర్శప్యాంక నిలవాలని ఆయన అన్నారు.



## అయోధ్య రామతీర్థ ట్రస్ట్ పిలుపుతో ఆలయాల శుద్ది

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

శ్రీరామతీర్థ క్షేత్ర ట్రస్ట్ అయోధ్య తరపున ట్రస్ట్ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో పలు ఆలయాలను పరిశుద్ధి చేశారు.నారాయణపేట పట్టణం లోని గొడుగువేరి అభయాంజనేయ స్వామి దేవాలయంలో కమిటీ అధ్యక్షులు పల్లా వెంకట్ రాములు ఆధ్వర్యంలో ఆదివారం గుడిని గుడి ప్రాంగణాన్ని నీళ్లతో కడిగి పరిశుద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో రఘువీర్ యాదవ్ బిజెపి పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య యువజన కాంగ్రెస్ నాయకుడు అశోక్ గోడిగిరి యువక మండల నాయకుడు గొడుగు లక్ష్మణ్ కావాలి రాజు ఇతర భక్తులు బాపన గేర్ల మోహన్ తదితరులు పాల్గొని 22వ తేదీ నాడు అయోధ్యలో జరిగే శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికై గుడిని పరిశుద్ధం చేసి ఎదురుచూస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పెద్దలు పట్టణంలోని, జిల్లాలోని చిన్న పెద్ద అన్ని ఆలయాలను ఈ రెండు మూడు రోజులలో పారిశుద్ధం చేసి కడిగి శుభ్రపరచి ప్రపంచంలోనే ప్రసిద్ధి పొందబోతున్న కార్యంలో పాల్గొని పునీతులు కండని పిలుపునిచ్చారు.

## అమెరికాలో మరణించిన విద్యార్థి గట్టు దినేష్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

- తల్లిదండ్రులను ఓదార్చిన మాజీ మంత్రి
- పార్థివ దేహాన్ని రప్పించడానికి కృషి చేస్తానని హామీ
- ఫోన్ ద్వారా రావుల చంద్రశేఖరరెడ్డి పరామర్శ

**వనపర్తి బ్యూరో జనవరి14( జనంసాక్షి)**

వనపర్తి జిల్లా కేంద్రం 13వ వార్డు చెందిన గట్టు.వెంకన్న లావణ్య దంపతుల ఏకైక కుమారుడు గట్టు.దినేష్ ఉన్నత చదువుల కోసం డిసెంబర్28న యునైటెడ్ స్టేట్స్ వెళ్లారు.వెళ్లిన 15రోజుల వ్యవధిలోనే శనివారం అనుమానస్పదంగా మృతి చెందారని సమాచారం తల్లిదండ్రులకు అందింది. ఈ విషయము తెలిసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గట్టు.వెంకన్న ఇంటికి వెళ్ళి పరామర్శించారు.ఎదిగి వచ్చిన కొడుకును కోల్పోవడం చాలా దురదృష్టం అని అన్నారు. ధైర్యంగా ఉండాలని ఆత్మస్థైర్యం కోల్పోవద్దు అని పార్థివదేహాన్ని రప్పించడానికి కె.టి.అర్ ద్వారా ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.

### రావుల పరామర్శ



గట్టు వెంకన్నని రావుల చంద్రశేఖరరెడ్డి ఫోన్ ద్వారా పర మార్శించారు. నాకు అత్యంత సన్నిహిత కుటుంబములో విషాదం జరగడం దురదృష్టకరం అని అన్నారు.ఆ భగవంతుడు వారికి మనో ధైర్యం ఇవ్వాలని అన్నారు. నిరంజన్ రెడ్డి వెంట చైర్మెన్ గట్టు యాద వ్ మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ నాయకులు కంచె.రవి,ప్రేమ్ నాథ్ రెడ్డి, చంద్రశేఖర్, ఎల్ ఐసి కృష్ణ, జాత్రూ, చిట్యాల.రాము, అనపటి రాము, మంద రాము, ముద్దుసార్ ఉన్నారు.

### బాధిత కుటుంబాలకు నిరంజన్ రెడ్డి పరామర్శ

ప్రముఖ వైద్యులు డాక్టర్. చల్మారెడ్డి ఇటీవల అస్వస్థతకు గురయ్యారు.వారిని కలసి పరామర్శించి పేద ప్రజలకు సేవ చేయుటకు మీరు ఆయురారోగ్యాలతో వుండాలని అన్నారు. మెట్టుపల్లి గ్రామానికి చెందిన రంగం.రాములు మరణించారు వారి తల్లి రంగం.సాయమ్మ మాజీ కౌన్సిలర్ గారిని కలసి పరామర్శించారు. నిరంజన్ రెడ్డి వెంట కంచె.రవి,చెన్నరాములూ, బీరయ్య, నందిమల్ల.కిరణ్ ఉన్నారు.



## సాయి వెంకటేశ్వర మల్టీస్పెషల్టి హాస్పిటల్‌లో ఆరు కిలోల కణితి తొలగింపు

**అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి కణితి తొలగించిన డాక్టర్ రాములు నాయక్**



**దేవరకొండ జనవరి 14 జనంసాక్షి**
దేవరకొండ పట్టణంలోని సాయి వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో శనివారం రోజు అరుదైన శాస్త్ర చికిత్స నిర్వహించి ఆరు కిలోల బరువైన కణితిని తొలగించారు. దేవరకొండ మండలానికి చెందిన మహిళ గత కొన్ని నెలలుగా కడుపు నొప్పి మరియు కడుపు ఉబ్బడముతో బాధపడుతుండగా డాక్టర్ రాములు నాయక్ ను సంప్రదించారు. వైద్య పరీక్షల అనంతరం కడుపులో కనితి ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. దేవరకొండ పట్టణంలోని శ్రీ సాయి వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సర్జన్ డాక్టర్ రాములు నాయక్, మత్తు వైద్యుడు డాక్టర్ రేణు గోపాల్ నాయక్ 4 గంటలు శ్రమించి ఆపరేషన్ చేసి ఆరు కిలోలకణితిని విజయవంతంగా తొలగించినారు. ఆపరేషన్ థియేటర్ సిబ్బంది , చంద్రకళ మోతిలాల్ నాయక్ రాంబాబు నాయక్ రాంబాబు రఘు రంగా పాల్గొన్నారు. ఆపరేషన్ విజయవంతం చేసినందుకు గాను రోగి బంధువులు డాక్టర్లకు ఆసుపత్రి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## మణిపూర్ న్యాయ యాత్రలో సిఎం రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యే డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి

**చెన్నూర్, జనవరి, 14 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మణిపూర్ న్యాయ యాత్రలో ఆదివారం చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన మణిపూర్ నుండి ముంబై వరకు భారత్ న్యాయ యాత్ర లో భాగంగా మొదటి రోజు పాల్గొనడం అక్కడి పరిణామాలను తెలుసుకోవడం మంచి అనుభూతి నిచ్చిందని అన్నారు.

## క్రీడలతోనే శారీరక మానసిక ఆరోగ్యం మంత్రి జూపల్లి కృష్ణారావు..



**కొల్లాపూర్ జనవరి 14 (జనంసాక్షి):**
కొల్లాపూర్ నియోజక వర్గం క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదపడుతాయని, తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం పాన్ గల్ మండలం కేతేపల్లి గ్రామంలో నేషనల్ లెవల్ మహిళ, పురుషుల నెట్ వాలీబాల్ చాంపియన్ షిప్ టోర్నీని మంత్రి జూపల్లి ప్రారంభించారు. క్రీడాకారుణీలను పరిచయ కార్యక్రమంలో పాల్గొని, వారితో కలిసి కాసేపు వాలీబాల్ ఆడి ఉత్సాహం నింపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ. మారిన సమాజంతో పాటు క్రీడా పోటీల్లో పాల్గొనే వారి సంఖ్య తగ్గిపోయి, సెల్‌ఫోన్‌లకు అత్తుకుపోయి అనారోగ్యం పాలవుతున్నారన్నారు.ఆహారపు అలవాట్లు మారిపోవడం వల్ల పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు ఈ నేపథ్యంలో ఆరోగ్యాలను కాపాడుకునేందుకు క్రీడలు, వాకింగ్, వ్యాయామం తదితరాలు అలవర్చుకోవాలని సూచించారు. ఆరోగ్యం గా ఉంటే దేన్నైనా సాధించవచ్చు అని తెలిపారు. ఫిట్నెస్ ఉన్న వారికి స్థానిక ఎన్నికల్లో పోటీపడే అభ్యర్థులకు టికెట్ కేటాయిస్తామని చెప్పడంతో సభలో నవ్వులు విరిసాయి. మరోవైపు యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. క్రీడాకారులు ఆటల పోటీల్లో పాల్గొని మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలన్నారు.

## అమీనాబాద్ సహకార సంఘంలో రైతుల వాటాదనం స్వాహా

**సంఘ నిధులను దుర్వినియోగం చేసిన సంఘ కార్యదర్శి పులి రమేష్ పై చర్యలు చేపట్టాలి**

**చెన్నారావుపేట జనంసాక్షి:**
మండలం లోని అమీనాబాద్ సహకార సంఘంలో రైతుల వాటాదానం స్వాహా చేశారని, రైతులు మొత్తం అప్పు చెల్లించిన కానీ సంఘ కార్యదర్శి రైతులు అప్పు ఎంతైతే చెల్లించినారో అంతే రసీదు ఇచ్చారు. సంఘంలో ఉన్నటువంటి రైతుల వాటాదనం రైతులకు ఇచ్చినట్టుగా చూపెట్టి సంఘ కార్యదర్శి వారి వాటాదనం నగదను దుర్వినియోగం చేసినారని రైతులు కద్దూరి జనార్ధన్, కద్దూరి అమృతమ్మ, పాలకొండ నరసయ్య, లక్ష్మి, రాధారపు రవి, అరుణ, లావుడియా రవి, తేజావత్ దూదియా తదితర రైతుల వాటాదనం దుర్వినియోగం చేశారని, సంఘంలో ఉన్నటువంటి డిసిసిబి బ్యాంకు ఖాతాలో లక్ష రూపాయలు డ్రా చేసి ఈ రూపాయలను దుర్వినియోగం చేసినారు. సంఘంలో ఎమ్మెస్సీ పథకం కింద కడుతున్న బిల్డింగ్ విషయంలో కూడా అవకతవకలు ఉన్నాయి. షట్టర్సు బదులుగా ఇట్టి నిధులను వేరే వాటికి మళ్లించి అనేక అక్రమాలకు పాల్పడుతున్నారు. చాలా రకాలుగా సంఘంలో నిధులను దుర్వినియోగం చేసినారు.ఇట్టి విషయాల పైన సంఘ డైరెక్టర్స్ జిల్లా సీఈవో కి జిల్లా సహకార అధికారి కి విన్నవించినప్పటికీ వారు ఎటువంటి చర్యలు తీసుకుపోగా సంఘ కార్యదర్శి నియంతగా వ్యవహరిస్తున్నారు.వీరిపై చర్యలు తీసుకొని సంఘ మనగడకు తోడ్పడాలని సంఘ రైతులు కోరుతున్నారు.



## మేడారంలో వైద్య,ఆరోగ్య సౌకర్యాలు ప్రారంభం..

- కళ్యాణమండపంలో మెయిన్ మెడికల్ క్యాంపు ప్రారంభోత్సవానికి హాజరైన ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్..
- సివిల్ ఇంజినీరింగ్ పనులు వేగవంతం చేయండి..
- ఆర్డబ్ల్యూఎస్ మరియు నీటిపారుదల ఇంజనీర్లకు జారీ చేసిన సూచనలు





**ఏటూరునాగారం జనవరి 14 (జనంసాక్షి)**
ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్ కల్యాణ మండపంలో మెయిన్ మెడికల్ క్యాంపు ప్రారంభోత్సవానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.ఎ.అప్పయ్య మరియు స్థానిక సర్పంచ్ చిదం బాబురావు లతో కలిసి పాల్గొన్నారు.వైద్య శిబిరానికి వైద్యులు మరియు పారా మెడికల్ సిబ్బంది డిప్యూటేషన్,పడకల ఏర్పాట్లు,అంబులెన్స్ సౌకర్యం మొదలైన వాటిపై మందుల లభ్యతను తనిఖీ చేసి,డిఎంఅండ్హెచ్ఓ తో విచారించి, డిప్యూటెడ్ డాక్టర్లు మరియు పారా మెడికల్ సిబ్బంది అందరు తగిన మందులతో వైద్య శిబిరంలో అంబులెన్స్ సౌకర్యంతోసహా అందుబాటులో ఉండేలా చూడాలని డిఎం అండ్ హెచ్ఓ ను ఆదేశించారు.ఐటీడీఏ గెస్ట్ హౌస్‌లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రసా శంకర్, పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ లతో సంభాషించి గుడి,మేడారం పరిసరాల్లో రద్దీని అడిగి తెలుసుకుని,రద్దీ నిర్వహణకు సిబ్బందిని పెంచాలని,ఆలయ ప్రాంతం వరకు ప్రైవేట్ వాహనాలను అత్యవసర వాహనాలు తప్ప అనుమతించకుండా చూడాలని ఆదేశించారు.తాగునీటి సరఫరా కోసం కుళాయిల బ్యాటరీ ఏర్పాటు, తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణం తదితర అంశాలపై గ్రామీణ నీటి సరఫరా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మధుకర్‌తో సంభాషించి పనులు వేగవంతం చేసి జనవరి నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ మరియు ఇరిగేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సదయ్యతో సంభాషించ మొత్తం మంజూరు పనులు, పనుల స్థితి పురోగతిపై,స్నానానికి బ్యాటరీ ఆఫ్ ట్యాప్‌ల ఏర్పాటు,నీటిపారుదల బావుల పూడిక తీయడం,మహిళల దుస్తులు మార్చుకునే కంపార్ట్‌మెంట్ల నిర్మాణం మొదలైన వాటిపై ఆరా తీశారు. మరియు అన్ని మంజూరు పనులను వేగవంతం చేయాలని మరియు జనవరి చివరి నాటికి పూర్తి చేయాలని ఇద్దరినీ ఆదేశించారు.జంపన్నవాగు ప్రాంతాన్ని సందర్శించి బ్యాటరీ ఆఫ్ ట్యాప్‌లు, మోటార్లు బిగించడం,బావుల పూడికతీత పనులను పరిశీలించి,నీటిని వృథా చేయకుండా యాత్రికులకు వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఆంక్షలకు మించి ఏవైనా అత్యవసర పనులు అవసరమైతే ఉన్నతాధికారు లతో చర్చకు ప్రతిపాదనలు సమర్పించి,దెబ్బతిన్న స్నానఘట్టాలకు వెంటనే మరమత్తు చేయలని ఇరిగేషన్ ఇంజినీర్లను ఆదేశించారు.

## హెూప్ ఫౌండేషన్ అన్నదాన వితరణతో పేదల ఆకలి తీరుతుంది

**జనంకోసం అధ్యక్షులు కసిరెడ్డి**



**శేరిలింగంపల్లి, జనవరి 14 (జనంసాక్షి) :**
శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని హెూప్ ఫౌండేషన్ నేతృత్వంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన వితరణ కార్యక్రమం ద్వారా స్థానికంగా ఉండే ఎంతోమంది పేదలు, అభాగ్యుల ఆకలి తీరుతుందని జనం కోసం స్వచ్ఛందసంస్థ అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ నేతృత్వంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విజయ్ కుమార్ తో కలిసి నిరుపేదలకు అన్న వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా హెూప్ ఫౌండేషన్ అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతోందని, ఇందులో ప్రతి శనివారం నిర్వహించే అన్నదాన వితరణ కార్యక్రమం కూడా ప్రధాన సేవా కార్యక్రమంగా నిలుస్తోందన్నారు. ఎక్కడెక్కడి నిరుపేద అభాగ్యులు, స్థానికంగా ఉండే యాచకులు శనివారం మధ్యాహ్నం సమయానికల్లా అన్నదాన కార్యక్రమం కేంద్రానికి చేరుకోవడం, ఫౌండేషన్ వడ్డించే అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పట్టెడం అన్నం తిని సంతృప్తిగా వెళ్లిపోవడం జరుగుతుందన్నారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు అందరికీ స్ఫూర్తిదాయకమని, తమకు ఉన్న దాంట్లో ఎంతో కొంత వివిధ సేవలకు వినియోగించడం ద్వారా ఆత్మసంతృప్తితోపాటు మరో నలుగురికి హితోదికంగా ఉపయోగపడినట్టు అవుతుందని కసిరెడ్డి అన్నారు. హెూప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ ను ఆయన ప్రత్యేకంగా అభినందిస్తూ మునుముందు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను హెూప్ ఫౌండేషన్ ద్వారా కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేస్తూనే మరోవైపు ఆ భగవంతుడి ఆశీస్సులతో జీవితంలో మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ ప్రతినిధులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ బిజెపి శ్రేణులు, జనం కోసం సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో 10 గొర్రె పిల్లల మృతి

**• ఏడు గొర్రెపిల్లలకు తీవ్ర గాయాలు • రంగసాయిపేట యాదవ నగర్ లో సంఘటన**



**వరంగల్ ఈస్ట్, జనవరి 14 (జనంసాక్షి):**
కుక్కల దాడిలో 10 గొర్రె పిల్లలు దుర్మరణం చందనమే గాక మరో ఏడు గొర్రె పిల్లలు తీవ్ర గాయాల పాలైన సంఘటన వరంగల్ నగరంలోని 42 వ డివిజన్ రంగసాయిపేట యాదవ నగర్ లో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే యాదవ నగర్ కు చెందిన ఇట్టబోయిన ప్రసాద్ కు చెందిన గొర్రెల షెడ్డులో గొర్రెల తోపాటు గొర్రె పిల్లలు ఉన్నాయి. సాయంత్రం ఆకస్మాత్తుగా గోడదూకి ప్రవేశించిన కుక్కలు విచక్షణారహితంగా గొర్రె పిల్లలపై దాడి చేసి కొరికి పది గొర్రె పిల్లను చంపడమే కాకుండా మరో ఏడు గొర్రె పిల్లలకు తీవ్ర గాయాలు అయ్యాయి. గొర్రెలే జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్న ప్రసాద్ ఈ సంఘటన చూసి కన్నీటి పర్యంతమయ్యాడు. చనిపోయిన గొర్రె పిల్లలు విలువ లక్ష రూపాయలు ఉంటుందని తనకు ఈ సంఘటన తీవ్ర ఆవేదన గురిచేసిందని ప్రసాద్ తెలిపాడు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నాడు. ఈ సంఘటన తెలిసిన స్థానిక కాంగ్రెస్ నాయకులు దామరకొండ కర్ణాకర్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వం దృష్టికి సంఘటన తీసుకెళ్లి నష్టపరిహారం అందేలా చూస్తానని ఇష్టమైన ప్రసాద్ కు ధైర్యం అందించాడు.

## దొంగ చాటుగా అడ్డుకట్ట వేయడం సరికాదు

**సంగెం కాలువకు అడ్డుకట్ట వేస్తుంటే అడ్డుకున్న రైతులు**

**ఎమ్మెల్యే, అధికారులు ప్రకటన చేస్తేనే నార్లు పోసుకున్నాం, రైతులు**





**ఖానాపురం జనవరి14 జనంసాక్షి :**
దొంగ చాటుగా వచ్చి సంగం కాలువకు అడ్డుకట్ట పోయడం సరికాదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తాముడబ్బులు ఖర్చు పెట్టి పొలాలు దున్నిచ్చి,నార్లు పోసుకున్నాక నీళ్లు రాకుండా కాలువకు అడ్డుకట్ట పోయడం ఏంటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ మండలంలోని పాకాల సరస్సు పూర్తి ఆయకట్టుకు సాగునీరు విడుదల చేస్తున్నట్లు స్వయంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రకటించడంతో రైతులందరూ నార్లు పోసుకున్నాక సంగెం కాలువ రైతులకు ఎలాంటి సమాచారం లేకుండా కాలువకు జేసీబీ సహాయంతో దొంగచాటుగా వచ్చి కాలువకు అడ్డుకట్ట వేస్తున్నారని రైతులకు తెల్వడంతో పదుల సంఖ్యలో బుధరావు పేట రైతులు అందరం కలిసి వెళ్లి పనులను అడ్డుకుని,వాళ్ళను ప్రశ్నించడంతో వచ్చిన వారు పనులను ఆపేసి పారిపోయారుఅని అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారిగా ఇచ్చిన మాటకే నమ్మకం లేదంటే పోనుపోను మా రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. సమీక్ష సమావేశాలు నిర్వహించి తైబంది ప్రకటన విడుదల చేశాకనే మేము నార్లు పోసుకున్నామని అన్నారు.పైప్ లైన్ల ద్వారా గోదావరి నీళ్లు కూడ పాకాల సరస్సులోకి పోయించలేక దొంగచాటుగా అడ్డుకట్ట వేయించడాలు ఏంటని ప్రశ్నించారు.తైబంది ప్రకటిస్తే రైతులు డబ్బులు ఖర్చుపెట్టి నార్లు పోసుకున్నాక కాలువలకు అడ్డుకట్టలు వేసి రైతాంగాన్ని మోసగిస్తే పరిహారం చెల్లించాలని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం ఆర్సి,జనవరి 14 (జనంసాక్షి)**
తెలంగాణా రాష్ట్ర మరియు ఖమ్మం జిల్లా ప్రజలకు రాష్ట్ర వ్యవసాయ , సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంక్రాంతి పరవ దినాన ప్రజలంతా పాడి, పంటలతో, సుఖ, శాంతులతో, ఆయురారగ్యాలతో సంతోషంగా జీవించాలని ఒక ప్రకటనలో కోరారు.



## తైక్వాండో క్రీడలతో ఉద్యోగ, అభివృద్ధికి దోహదం..

**మాస్టర్ మనోహర్ కు ప్రత్యేకంగా అబినందనలు..**

**జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మురళి కృష్ణగౌడ్..**

**తాండూరు జనవరి 14(జనంసాక్షి)**
తైక్వాండో క్రీడలతో ఉద్యోగ, అభివృద్ధికి దోహదపడుతుం దని జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మురళి కృష్ణగౌడ్ పేర్కొన్నారు.ఆదివారం తైక్వాండో కొరియన్ బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్ , మెమెంటోలని తాండూర్ కు చెందిన క్రీడాకారుడు మధుసూదన్ గౌడ్ కి జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మురళి కృష్ణగౌడ్ , మాస్టర్ మనోహర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ గౌడ్ మాట్లాడుతూ మాస్టర్ మనోహర్ 35 సంవత్సరాల పాటుగా క్రీడాకారులకి తైక్వాండో క్రీడను నేర్పిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేయడం అభినంద నీయమ న్నారు. అదేవిదంగా కీడాకారులకు ఉపాదితో పాటు వివిధ రంగాలలో ఉద్యోగ, అభివృద్ధికి ఈ క్రీడ దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతినిత్యం తైక్వాండో సాధన చేయడం వలన మన ఆరోగ్యం చురుకుగా ఉండడంతో పాటు భవిష్యత్ లో చదువులో కూడా ముందుండేందుకు దోహద పడుతుందన్నారు. అదేవిదంగా రానున్న రోజుల్లో క్రీడాకారులు అనేక రంగాలలో రాణించేలా కృషి చేస్తారని ఆకాంక్షించారు. తాండూర్ నుంచి ఎంతో మందిని తయారు చేసి వారి అభ్యున్నతికి కృషి చేసిన మాస్టర్ మనోహర్ ని ప్రత్యేకంగా అబినందించారు.



## ఊరెళ్లేవారు డబ్బు నగలు బ్యాంకు లాకర్ లో పెట్టి వెళ్ళండి

**శంషాబాద్, జనవరి 14 (జనంసాక్షి)**
సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని శంషాద్ పోలీసులు సంక్రాంతి పండుగకు ఊరెళ్ళి వారు ఇంట్లో నగదు నగలను బ్యాంకు లాకర్ లో భద్రపరిచి, పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వండి, తమ ఏరియా తమ కాలనీ డీటెయిల్స్ తెలపాలని కోరారు, శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు చైతన్యము కలిగించేలా ముందు జాగ్రత్తగా ప్యాసింజర్ ఆటోలకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి దొంగతనాల నివారణకు పోలీసులకు శంషాద్ మండల ప్రజలు సహకరించండి అంటూ ఆటోలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి వినూత్నమైన ప్రచారం చేపట్టారు. ఎలాంటి సంఘటనలు జరిగిన అనుమానాస్పదంగా మీ కాలనీలలో ఎవరైనా సంచరించిన డయల్ 100కు సమాచారం ఇవ్వాలని శంషాబాద్ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనాథ్ తెలిపారు.

## నిరుద్యోగకులు సొంత వ్యాపారంపై మొగ్గు చూపాలి

**జడ్పీ వైస్ చైర్మన్ బైండ్ల విజయకుమార్**



**వికారాబాద్ రూరల్ జనవరి 14 (జనం సాక్షి)**
గ్రామీణ ప్రాంతాల్లో చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాలపై ఆశలు పెట్టుకోకుండా సొంత వ్యాపారంపై ముగ్గు చూపి ముందుకు సాగాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బి విజయకుమార్ పేర్కొన్నారు ఆదివారం వికారాబాద్ నియోజకవర్గంలోని ధరూర్ మండలం కేరెల్లి గ్రామ శివారుల ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి అనంతగిరి పెల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగ అన్వేషణలు సమయం జీవితాలు నాశనం చేసుకుంటున్నారని ఉద్యోగంపై ఆశ పెట్టుకోకుండా స్వయం ఉపాధితో జీవనం సాధించుకుంటే తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు అర్జించవచ్చని ఆయన సూచించారు తెలంగాణ రాష్ట్రంలో అనేకమంది నిరుద్యోగ యువతీ యువకులు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎదురుచూసి నియోజకవర్గాన్ని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అనంతగిరి ఫిల్లింగ్ స్టేషన్ యాజమాన్యం మైపాల్ మంగళవారం మహేందర్ పప్పి ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు సిగ్గుజయంగా నడిపించు లాభాల్లో నడిపించాలని ఆయన సూచించారు ఈ యాజమాన్యానికి పెట్రోల్ బంక్ కేటాయించడం నటించదగ్గ విషయం అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసి సభ్యులు వివిధ పార్టీల నాయకులు క్రైస్తవ మత సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేటలో ఘనంగా భోగి వేడుకలు

### వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
దశాబ్దాలుగా దక్షిణ భారతదేశంలో తెలుగు ప్రజలతోపాటు మన చుట్టూ ఉన్న తమిళ, కన్నడ ప్రజలు,రైతులు జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగ అనీ మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట పట్టణంలోని పలు వార్డులలో భోగి వేడుకలలో పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి భోగి వేడుకలను ప్రారంభించారు.అనంతరం ప్రజలతో కలిసి సమాజంలో చెడు అంతమవ్వాలని భోగిమంటల చుట్టూ చప్పట్లు కోలాటాలతో సందడి చేశారు. చిన్నారులకు గాలిపటాలు బహుకరించారు. గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న పంటలు చేతికి వచ్చి ఆ పంటలను ఆహార ధాన్యాలుగా మార్చుకునే గొప్ప పండుగ సంక్రాంతి అన్నారు చెడు ఆలోచనలు, పీడలన్ని భోగిమంటల్లో కలిసిపోవాలని, మళ్లీ పంటలు వేసే ప్రయత్నంలో ఉన్న రైతన్నలకు అన్ని శుభాలు జరగాలని ఆకాంక్షించారు.పంటలు బాగా పండాలని, ప్రభుత్వ సహకారం ప్రజలకు సరైన రీతిలో అందాలని సూర్యాపేట నియోజకవర్గ, ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా కూనూరు మల్లేష్ జన్మదిన వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**రామన్నపేట, జనవరి 14 (జనంసాక్షి):**
మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కూనూరు మల్లేష్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గాదె శోభారాణి కృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉయ్యాల లక్ష్మీ నర్సు, అయ్యాడపు నర్సిరెడ్డి, కూనూరు శేఖర్, కంభంపాటి ఉప్పలయ్య, రమేష్ ,చిత్తలూరు మల్లేష్, మల్లేష్ ,అశోక్ రెడ్డి, కట్ట అరుణ్, సలీం, రవి, అక్రమ్, బాలకృష్ణ, ఉదయ్, కల్లూరు రవి, ఉయ్యాల బిక్షం, తాళ్లపల్లి దుర్గయ్య, యాదాసు దుర్గయ్య యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహాభావని పెంపొందిస్తాయి..

### పీసీసీ సభ్యులు జాల నర్సింహారెడ్డి..



**దేవరకొండ జనవరి 14 జనంసాక్షి**
క్రీడలు స్నేహాభావని పెంపొందిస్తాయని పీసీసీ సభ్యులు చిత్రీయల పిఏసీఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో గత పది రోజులుగా జరుగుతున్న కొర్ర రమేష్ నాయక్ స్మారక క్రికెట్ పోటీలు నేటితో ముగిశాయి.ఈ పోటీలో ప్రథమ బహుమతి మల్లెపల్లి కి చెందిన వారు గెలుపొందారు. ద్వితీయ బహుమతి రామన్న యూవసేన టీం మైనంపల్లి వారు గెలుపొంది బహుమతి పొందారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నేతలు కొండూరు పవన్. లెండల మోహన్. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్.మైనంపల్లి ఉప సర్పంచ్ వెంకట్.ఆర్గనైజింగ్ వారు మకట్. సుమన్.కుమార్.తిరుపతి. విజయ్.రాంజీ. సంతోష్. బద్దు. నగేష్. వెంకటేష్. కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## షిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కొండమల్లేపల్లి జనవరి 14 జనం సాక్షి :** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో గల షిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య మెగా శిబిరం ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హెూప్ హైదరాబాద్ వారి సహకారంతో జనవరి 16 మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం కొనసాగుతుందని షిలోహు మినిస్ట్రీస్ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు ఈ ఉచిత వైద్య శిబిరంలో ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా ప్రజలకు వైద్యుల పర్యవేక్షణలో మెడికల్ ల్యాబ్ టెస్టులు బి.పి, షుగర్ పరీక్షలు,ఈసీజీ, ఎక్సరే మరియు దంత పరీక్షలు,కంటి పరీక్షలు,జనరల్ పరీక్షలు అన్ని ఉచితంగా ప్రజలకు అందిస్తామని తెలిపారు ఇట్టి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు

# శివాలయాన్ని సందర్శించిన మంత్రి

మేళ్లచెరువు మండలం (జనంసాక్షి):
మేళ్లచెరువు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారి దేవాలయాన్ని నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖా మత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈరోజు సందర్శించి పూజలు చేశారు. మొదటగా ఆలయ మర్యాదలతో పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దేవాలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, పూలాలంకరణ చేశారు. అనంతరం స్వామివారి శేష వస్త్రంతో, పూలమాలతో మంత్రిని సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో దేవాలయ ఈ.వో గుజ్జుల కొండారెడ్డి, ఆలయ సిబ్బంది కొండా రెడ్డి, నరసింహా రెడ్డి,అర్చకులు కొంకపాక రాధాకృష్ణమూర్తి, విష్ణువర్ధన్ శర్మ, భక్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# సంక్రాంతి రాకతో సందడిగా మారిన గ్రామాలు

**సొంతూళ్లకు పెద్ద ఎత్తున చేరుకున్న ప్రజలు**

**సంక్రాంతి ముగ్గులతో క్రీడలతో మహిళల యువకుల సందడి**

**భోగి మంటలతో పిల్లల కేరింతలు**

**తుంగతుర్తి,జనవరి 14 (జనంసాక్షి)**
తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతి పండుగలో మొదటి రోజైన భోగిని మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామంలో మహిళలు యువకులు వృద్ధులు దూర ప్రాంతాల నుంచి తమ తమ సొంత ఊళ్ళకు తరలివచ్చి మిత్రులు, కుటుంబసభ్యులతో కలిసి భోగి మంటలు వేసుకుంటూ ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు మహిళలు సైతం. వేకువ జామునే లేచి తలంటి స్నానాలు ఆచరించి తమ తమ ఇళ్ళ ముందు రంగురంగుల ముగ్గులు వేసి సంతోషాలను వ్యక్తం చేశారు. అంతేకాక పండుగను పురస్కరించుకొని న.పిండి వంటల ఘుమఘుమలు, పసందైన ఆహారంతో బంధువులు, కుటుంబసభ్యుల సందడితో పల్లెలు శోభిల్లాయి. కుల, మతాలకు అతీతంగా రైతులు, వ్యవసాయ కూలీలు జరుపుకునే పండుగ కావడంతో సంక్రాంతి పర్వదినాన్ని అన్ని వర్గాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉద్యోగాలు, వ్యాపారాల నిమిత్తం వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారితో పాటు బంధువుల రాకతో గ్రామాల్లో సందడి



వాతావరణం నెలకుంది. పల్లెల్లో ముగ్గుల పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటకాలు, మ్యూజికల్ చైర్స్, యువకులు క్రికెట్ పోటీలు ఆయా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహించారు.మహిళలు తమ ఇళ్ల ముందు ఒకరికొకరు పోటీ పడి భోగి ముగ్గులతో తీర్చిదిద్దారు. ఆ ముగ్గులను గొబ్బెమ్మలతో అలంకరించారు. చిన్నా పెద్దా తేడా లేకుండా గాలి పటాలను ఎగుర వేసి ఆనందం వ్యక్తం చేశారు.

# చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం..

**చింతపల్లి జనవరి 14 (జనంసాక్షి):**
చింతపల్లి మండలకేంద్రంలోని శ్రీ సాయి సన్నిధి దేవాలయం లో ఆలయ కమిటీ చైర్మెన్ మంచికంటి ధనుంజయ ఆధ్వర్యంలో ఆదివారం "చిరుధాన్యలపై అవగహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు... ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా డాక్టర్ పద్మశ్రీ ఖాదర్ వలి హాజరైనారు.. ఆలయ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి






శాలువాతో సన్మానించి, సాయి చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.చిరుధాన్యాల వినియోగంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని డాక్టర్ పద్మశ్రీ ఖాదర్ వలి అన్నారు అల్లోపతి వైద్యులు యాంటీ బయోటిక్ మందులు ఇచ్చినన్నాళ్లు ఇస్తారు. అవి పనిచేయకపోతే, స్టెరాయిడ్స్ ఇస్తారు. అనారోగ్యం పెరుగుతుందే గాని, తగ్గదు. ఇది పరిష్కారం కాదు. మీకు దగ్గర్లోని హెూమియో వైద్యుడ్ని సంప్రదించి, హెూమియో/ ఆయుర్వేద మందులు వాడండి. జంతువుల పాలు తాగటం వెనువెంటనే ఆపెయ్యాలి. పాలు కలిపి తాగే టీ, కాఫీ, బూస్ట్, హార్లిక్స్.. అన్నీ ఆపెయ్యాలి. పెరుగు, మజ్జిగ తీసుకోవచ్చు. తిరిగి ఆరోగ్యం పొందడానికి ఇదే ముఖ్యం అన్నారు.. జంతువుల పాల వల్ల మీ దేహంలో హార్మోన్ అసమతుల్యత వస్తున్నదన్నారు..రోజువారీగా ప్రధాన ఆహారంగా చిరుధాన్యాలను తినండి. కొర్రలు, అండుకొర్రలు, సామలు, ఊదలు, అరికెలను రోజుకు ఒకటి చొప్పున తినండి. రోజులో ఉదయం, మధ్యాహ్నం, రాత్రి పూటలు కూడా ఒకే రకం చిరుధాన్యాన్ని తినండి. ఔషధ గుణాలతో అనారోగ్యాన్ని పారదోలి, పూర్తి ఆరోగ్యాన్ని అందించటం ఐదు రకాల సిరిధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమన్నారు.. ఈ కార్యక్రమం లో ఆలయసిబ్బంది, భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాల నుండి యువత ను కాపాడుదాం

**నో గంజాయి -నో డ్రగ్స్ పై ప్రతి చర్చిలో అవగాహన కల్పించాలి**

మధిర ఆర్.సి జనవరి 14 (జన్మసాక్షి)
మధిర పట్టణంలోని హనుమాన్ కాలనీ శివారులో ఉన్న యేసుక్రీస్తు కల్వరి ప్రార్ధనా మందిరంలో ఆదివారం సాయంత్రం మధిర మండల ఫాస్టర్ లు కమిటీ పెద్దల ప్రత్యేక సమావేశంలో మధిర డివిజన్ ఫాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ ఎన్ బాబురావు ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు గంజాయి పై సమాజంలో యువత ఎలా పెడతారో పడుతున్నారని అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక సేవకులు, మధిర ఆశమిత్ర లంకా కొండ య్యను ప్రత్యేకముగా ఆహ్వానించరు. లంకా కొండయ్యను క్రైస్తవ పెద్దలకు వివద పాస్టర్ లకు సాంఘీక సలహాదారునిగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సామాజిక సేవలు ప్రతి పాస్టర్ చేపట్టాలని, ప్రత్యేకముగా మధిర డివిజన్ లో గంజాయి, మత్తు పదార్థాలకు ప్రధానముగా యువత ఆకర్షితులు అవుతూ జీవితాలు పాడుచేసుకుంటున్నారనీ. కనుక ప్రతి ఒక్కరు యువత క్షణికావేశంలో చెడు వ్యసనాలకు గురి కాకుండా కాపాడి చైతన్య పరిచే బాధ్యత ప్రతి క్రైస్తవ పెద్దలకు (సేవకులుకు)ఉండాలి అని కొండ య్య సూచించారు. అనంతర%శీ% నో గంజాయి -నో డ్రగ్స్ బులెటిన్ పెద్దల చేతుల మీదుగా ప్రదర్శించినారు.




ఇలాంటి సమాజహిత కార్యక్రమంచేపట్టిన కొండయ్యను పాస్టర్ ఫెలో షిప్ కమిటీ పెద్దలు అభినందనలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో మధిర మండల పాస్టర్ ఫెలోషిప్ పెద్దలు ఎన్ బాబురావు, టి ఆనందరావు, జి దయాకర్, వి జాషువా, టీ జీవరత్నం, అజయ్ కుమార్, సత్యానంద%శీ%, కృష్ణమూర్తి, పాస్టర్ జాన్ పీటర్ పాల్, రెవరెండ్ దాసు, పాస్టర్ నతానియేలు, సౌల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రవరం దేవాలయ ప్రాంగణంలో ఘనంగా ముగ్గుల పోటీ

కోదాడ జనంసాక్షి:
కోదాడ మండలం ఎర్రవరం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ బాల ఉగ్ర లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం ప్రాంగణంలో ఆదివారం ముగ్గుల పోటీ నిర్వహించారు.పెండెం జానకి రాములు జ్ఞాపకార్థం వారి కుమారులు పెండెం వెంకటరావు,పెండెం తారకరాముడు విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షులు బూర సత్యనారాయణ,బెల్లంకొండ వెంకటేశ్వర్లు, భాష్యబోయిన బ్రహ్మం,బంటు పాపారావు,బంటు బాలకృష్ణ,బెల్లంకొండ నరేందర్,పెండెం మంగమ్మ పాల్గొన్నారు.



## సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపిన కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత హరిదీప్ రెడ్డి

**ఆత్మకూర్ (ఎం) జనవరి 14 (జనంసాక్షి):**
కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప రెడ్డి ఆత్మకూరు మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు సంక్రాంతి పండుగా రైతుల పండుగ మన అక్కచెల్లెళ్ల పండుగ మొత్తంగా మన సంస్కృతిని సంప్రదాయం చాటి చెప్పే అచ్చమైన తెలుగు పండుగ అని భోగి సంక్రాంతి కనుమ పండుగలను ప్రతి



గ్రామంలో ప్రతి కుటుంబం సంతోషంగా జరుపుకోవాలని ఈ మకర సంక్రాంతి రాష్ట్ర ప్రజల జీవితాల్లో అభివృద్ధిలో కూడిన మార్పును తీసుకురావాలని పండుగ తెచ్చే సంబరాలలో ప్రతి ఇంటిలోనూ ఆనందాలను సిరులను వెల్లి విరియాలనే తెలుగు ప్రజలు జరుపుకునే పండుగల్లో సంక్రాంతి పండుగ చాలా ప్రముఖమైనది తెలంగాణలోనే కాదు దేశంలోనే కాదు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా సరే సంక్రాంతి పండుగకు వారి సొంత ఊరికి వచ్చి కుటుంబ సభ్యులతో గ్రామస్తులతో పండుగను ఘనంగా జరుపుకుంటారు అని ఆయన తెలిపారు.

# రహదారుల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి

**మణుగూరు,జనవరి 14 (జనంసాక్షి):**
పినపాక నియోజకవర్గం లోని రహదారుల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి అధికారులతో రహదారుల మరమ్మతుల



గురించి చరవాణి లో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా భద్రాచలం నుంచి మణుగూరు, మణుగూరు నుంచి ఏటూరు నాగారం ప్రధాన రహదారుల తో పాటు, నియోజకవర్గంలోని ఇతర ప్రధాన రహదారులు, పూర్తిగా ధ్వంసం అయ్యాయి. గ్రామాలలో రహదారులపై ఉన్న గుంతలు పూడ్చి రహదారులకు మరమ్మతు పనులు వెంటనే చేయించాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని, గోతులు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మేడారం జాతర ప్రారంభమవుతున్న నేపథ్యంలో మణుగూరు, ఏటూరునాగారం ప్రధాన రహదారి పై వాహనాల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని త్వరితగతిన మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం కురిసిన భారీ వర్షాల కారణంగా గ్రామాలలో పలు చోట్ల రహదారులు కోతకు గురి కాగా, మరి కొన్ని చోట్ల వరద ప్రవాహానికి రహదారులు కొట్టుకుపోవడం జరిగిందని అలాంటి రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని అన్నారు.

## సులానగర్లో సంక్రాంతి సందడి

### కృపా కళాకారుల బృందంతో కోలాటం

**టేకులపల్లి, జనవరి 14(జనం సాక్షి):**
టేకులపల్లి మండలం సులానగర్ గ్రామంలో భోగి సంక్రాంతి పండుగ సందర్భంగా కృపా కళాకారుల బృందంచే కోలాటంతో నృత్యాలు



చేస్తూ గ్రామస్తులను ఆకట్టుకున్నారు. భోగి సంక్రాంతి పండుగ యొక్క సారాంశములు తెలియజేస్తూ పాటలు పాడుతూ కోలాటం వేశారు. ఈ సందర్భంగా కృపా కళాకారు బృందం వారు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలు నుండి ఒక బృందంగా ఏర్పాటు చేసుకొని అనేక పండుగలకు, శుభకార్యాలకు, రాజకీయ వేదికులకు మా కృపా కళాకారు బృందంచే అనేక ప్రదర్శనలు చేస్తున్నామని తెలిపారు. ఈ కృపా కళాకారుల బృందంకు చెందిన తామంతా దళితులమని, కడు పేదరికంలో జీవనం కొనసాగిస్తున్నామని మా కళను ప్రభుత్వం గుర్తించి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. సమాజంలో తమ కలను ప్రదర్శించుకుంటకు మాకు సరైన గుర్తింపు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఉండేటి దేవరాజు, వల్లాల దాసు, మీసాల ఆగయ్య, చింతమళ్ల రాములు, ఉండేటి ఇర్మియ, కర్లపూడి సామేలు, కందుకూరి బిక్షం, యాకోబు, కొట్టే మైకేల్తదితరులు పాల్గొన్నారు.

## ఇస్లావత్ రవి మృతి బాధాకరం

### నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**చందంపేట జనవరి 14 జనంసాక్షి :**
మోత్య తండాకు చెందిన ఇస్లావత్ శక్ర బావోజి కుమారుడు రవి మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం మోత్య తండాలో రవి కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. రవి మృతి పార్టీ లోటు అని ఆయన అన్నారు.ఆయన వెంట రైతు బంధు అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ శంకర్ నాయక్ మోహన్ కృష్ణ,సర్పంచ్ అర్జున్ సింగ్ తూలిసిరాం బాలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,తదితరులు ఉన్నారు.

## ఘనంగా భోగి వేడుకలు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలైన పండుగలను ఘనంగా జరుపుకోవాలని వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్, వాసవి క్లబ్ అధ్యక్షులు చల్లా లక్ష్మయ్య అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద గల వాసవి క్లబ్స్ బిల్డింగ్ నందు భోగి మంటల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవి క్లబ్స్ ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజల మన్ననలు పొందుతున్నట్లు తెలిపారు.2024లో ఎన్నికైన వాసవి క్లబ్స్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి, రాష్ట్రంలోని అన్ని క్లబ్స్ కంటే ముందంజలో ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి తోట రమేష్ , కోశాధికారి పాలవరపు శ్రీశైలం,గుండా శ్రీదేవి, మీలా వాసుదేవ్ ,పబ్బతి వేణుమాధవ్, గుండా శ్రీధర్, కలకోట లక్ష్మయ్య, బిక్కుమల్ల కృష్ణ, రాచకొండ శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, బెలిదే శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, కలకోట అనిత, రాచర్ల లక్ష్మి, చేపూరి సంతోషి భవాని, చల్లా శ్రీలక్ష్మి, మీలా వీరమణి తదితరులు పాల్గొన్నారు.



# 2023లో 21% తగ్గిన వాహన ఎగుమతులు



**దిల్లీ జనం సాక్షి:**
గత ఏడాది వాహన ఎగుమతులు 21 శాతం తగ్గినట్లు 'వాహన తయారీదార్ల సమాఖ్య' వెల్లడించింది. విదేశీ మార్కెట్లలో ఆర్థిక, భౌగోళిక రాజకీయ సంక్షోభాలు కొనసాగుతుండటమే దీనికి కారణమని పేర్కొంది. 2022లో 52,04,966 యూనిట్ల వాహనాలు ఎగుమతి కాగా.. గత ఏడాది అవి 42,85,809 యూనిట్లకు పరిమితమయ్యాయి. ప్రయాణికుల వాహన ఎగుమతులు 6,44,842 యూనిట్ల నుంచి అయిదు శాతం పెరిగి 6,77,956 యూనిట్లకు చేరాయి. ద్విచక్ర వాహన ఎగుమతులు వార్షిక ప్రాతిపదికన 2023లో 20 శాతం తగ్గి 32,43,673 యూనిట్లకు కుంగాయి. 2022లో 88,305 యూనిట్ల వాణిజ్య వాహనాలు విదేశాలకు సరఫరా కాగా.. ఆ సంఖ్య 2023లో 68,473 యూనిట్లకు తగ్గాయి. త్రిచక్ర వాహన ఎగుమతులు 30 శాతం తగ్గి 4,17,178 యూనిట్ల నుంచి 2,91,919 యూనిట్లకు చేరాయి. 2023లో కొత్త మోడళ్ల విడుదలబీ దక్షిణాఫ్రికా, గల్ఫ్ ప్రాంతంలో డిమాండ్ పుంజుకోవటం వంటి కారణాలు ప్రయాణికుల వాహనాల్లో ఎగుమతులు పెరగటానికి దోహదం చేసినట్లు సియామ్ డైరెక్టర్ జనరల్ రాజేశ్ మేనన్ తెలిపారు. సరఫరా గొలుసులో నెలకొన్న ఇబ్బందులు తొలగిపోవటం కూడా పెరుగుదలకు ఊతమిచ్చినట్లు వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్- డిసెంబర్ మధ్య మారుతీ సుజుకీ అత్యధికంగా 2,02,786 యూనిట్లు ఎగుమతి చేసినట్లు వెల్లడించారు. 2022 ఇదే కాలంతో పోలిస్తే ఆరు శాతం అధికం. అదే సమయంలో కియా ఇండియా ఎగుమతులు 33,872 యూనిట్ల నుంచి 47,792 యూనిట్లకు పెరిగాయి. నిస్సాన్ 31,678 యూనిట్లు, హోండా కార్స్ 20,262 యూనిట్లు ఎగుమతి చేసింది.



# బి న్యూ సంక్రాంతి ఆఫర్లు

**హైదరాబాద్ జనం సాక్షి:**
సంక్రాంతి సందర్భంగా ఆకర్షణీయ ఆఫర్లను అందిస్తున్నట్లు బి న్యూ సంస్థ తెలిపింది. ప్రతి స్మార్ట్‌ఫోన్ కొనుగోలుపై రూ.9,999 వరకు క్యాష్ బ్యాక్‌తో పాటు రూ.7,999 వరకు కచ్చితమైన బహుమతి ఇస్తామని సంస్థ సీఎండీ వై.డి.బాలాజీ చౌదరి, సీఈఓ సాయి నిఖిలేశ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు సాయి నితీశ్ తెలిపారు. బి న్యూ వినియోగదార్లకు బజాజ్ ఫైనాన్స్ ద్వారా కొనుగోలుపై రూ.9,000 వరకు క్యాష్ బ్యాక్‌బీ ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు కొనుగోలుపై రూ.5000 వరకు క్యాష్‌బ్యాక్ లభించనున్నాయి. ఎంపిక చేసిన టీవీ, ల్యాప్‌టాప్‌లపై రూ.17,999 విలువ గల 120 వాట్ సౌండ్ బార్‌ను ఉచితంగా ఇవ్వనున్నారు. బ్రాండెడ్ ఉత్పత్తులపై 80 శాతం వరకు రాయితీ కూడా లభిస్తుంది. ఐఫోన్లపైనా, వివో ఎక్స్100, రెడ్‌మీ నోట్ 13 సిరీస్‌లపైనా ఆఫర్లు ఉన్నాయని సంస్థ తెలిపింది.

# డీమార్ట్ లాభం రూ.690 కోట్లు

**న్యూఢిల్లీ జనం సాక్షి:**
డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో రిటైల్ చెయిన్ డీమార్ట్‌ను నిర్వహిస్తున్న అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్ నికర లాభం 17 శాతం వృద్ధి చెంది రూ.690.41 కోట్లుగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ లాభం రూ.589.64 కోట్లుగా ఉంది. త్రైమాసిక సమీక్షా కాలంలో కార్యకలాపాల నుంచి వచ్చిన ఆదాయం కూడా 17.31 శాతం వృద్ధితో రూ.13,572.47 కోట్లకు చేరుకుంది. ఈ కాలంలో మొత్తం వ్యయాలు రూ.12,656.46 కోట్లుగా ఉన్నట్లు అవెన్యూ సూపర్‌మార్ట్స్ పేర్కొంది. కాగా డిసెంబరు ముగిసే నాటికి మొత్తం స్టోర్ల సంఖ్య 341గా ఉందని తెలిపింది.

# టాటా కన్స్యూమర్ గూటికి 2 కంపెనీలు



## డీల్ విలువ రూ.7,000 కోట్లు

**న్యూఢిల్లీ, జనవరి 13 జనం సాక్షి:**
టాటా గ్రూప్‌నకు చెందిన టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (టీసీపీఎల్) ఒకేసారి రెండు కంపెనీలను కొనుగోలు చేసింది. చింగ్స్ సీక్రెట్, స్మిత్ అండ్ జోన్స్ బ్రాండ్ల ఉత్పత్తుల తయారీదారు క్యాపిటల్ ఫుడ్స్‌తో పాటు హెల్త్ అండ్ వెల్‌నెస్ ఉత్పత్తుల విక్రయ కంపెనీ ఆర్గానిక్ ఇండియాను టేకోవర్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ రెండు డీల్స్ మొత్తం విలువ రూ.7,000 కోట్లు. అందులో, క్యాపిటల్ ఫుడ్స్‌ను రూ.5,100 కోట్లకు, ఆర్గానిక్ ఇండియాను రూ.1,900 కోట్లకు దక్కించుకుంది. వేగంగా వృద్ధి చెందుతున్న, పోటీ అధికంగా ఉన్న ఈ రెండు సెగ్మెంట్లలో టీసీపీఎల్ నిలదొక్కుకునేందుకు ఈ కొనుగోళ్లు దోహదపడనున్నాయి. అంతేకాదు, ప్యాకేజ్డ్ ఆహార ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియో విస్తరణ ద్వారా టాటా కన్స్యూమర్ పూర్తి స్థాయి ఎఫ్‌ఎంసీజీ కంపెనీగా రూపాంతరం చెందేందుకు సైతం తోడ్పడనున్నాయి. క్యాపిటల్ ఫుడ్స్‌లో తొలుత 75 శాతం వాటా కొనుగోలుకు కంపెనీ ప్రమోటర్లు, ఇతర వాటాదారులతో టీసీపీఎల్ షేర్ల కొనుగోలు అగ్రిమెంట్ కుదుర్చుకుంది. ఈ లావాదేవీ పూర్తిగా నగదు రూపంలో జరగనుంది. మిగతా 25 శాతం వాటాను సైతం మూడేళ్లలో టేకోవర్ చేయనున్నట్లు టాటా కన్స్యూమర్ వెల్లడించింది. ఆర్గానిక్ ఇండియా కొనుగోలు లావాదేవీ సైతం పూర్తిగా నగదు రూపంలో జరగనుందని తెలిపింది. గత ఆర్థిక సంవత్సరం (2022-23)లో క్యాపిటల్ ఫుడ్స్ ఆదాయం రూ.705.5 కోట్లు, ఆర్గానిక్ ఇండి యా రెవెన్యూ రూ.324.4 కోట్లుగా నమోదైంది.

# 5జీకి అదనపు చార్జి

- వచ్చే క్యూ2లో టారిఫ్‌లు పెంచనున్న జియో, ఎయిర్‌టెల్
- మరో 10 శాతం చెల్లించాల్సిందే




**న్యూఢిల్లీ, జనవరి 13 జనం సాక్షి:**
వినియోగదారులకు కొత్తగా అందుబాటులోకి తెచ్చిన 5జీ సేవలపై.. 4జీతో పోలిస్తే మరో 10 శాతం అదనపు చార్జీలను వసూలు చేసేందుకు టెలికం కంపెనీలు సిద్ధమవుతున్నాయి. అంతేకాకుండా వచ్చే ఆర్థిక సంవత్సరం క్యూ2లో (జూలై-సెప్టెంబర్) మొత్తంగా మొబైల్ టారిఫ్‌లను కనీసం 20 శాతం మేర పెంచాలని యోచిస్తున్నాయి. అలాగే ప్రీమియం కస్టమర్లకు రిలయన్స్ జియో, భారతి ఎయిర్‌టెల్‌లు ప్రస్తుతం అందిస్తున్న అన్‌లిమిటెడ్ 5జీ డాటా ప్లాన్లను ఉపసంహరించి, 2024 ద్వితీయార్థంలో 4జీ ప్లాన్లకు వసూలు చేస్తున్న టారిఫ్‌లకు 5-10 శాతం అదనంగా 5జీ ప్లాన్లకు ధరల్ని ప్రతిపాదిస్తున్నట్టు సమాచారం. దాదాపు ఏడాదికాలంగా జియో, ఎయిర్‌టెల్‌లు 4జీ రేట్లకే 5జీ సర్వీసుల్ని అందించడంతో పాటు 4జీ వినియోగదారులు 5జీకి అప్‌గ్రేడ్ చేసుకునేలా ప్రోత్సహించడానికి అన్‌లిమిటెడ్ 5జీ డాటాను సైతం ఆఫర్ చేస్తున్నాయి.

### పెట్టుబడులపై రాబడి కోసం

దేశవ్యాప్తంగా 5జీ సర్వీసుల్ని ప్రవేశపెట్టడానికి, కస్టమర్లను సంపాదించుకోవడానికి చేసిన భారీ పెట్టుబడులకు తగిన రాబడుల్ని ఆర్జించేదిశగా జియో, ఎయిర్‌టెల్‌లు దృష్టి నిలిపాయని విశ్లేషకులు చెపుతున్నారు. 5జీ కవరేజ్ దాదాపు పూర్తికావొస్తున్నందున, అన్‌లిమిటెడ్ 5జీ డాటా ఆఫర్లను నిలిపివేసి, ఈ సర్వీసుల కోసం ప్రత్యేక ప్లాన్లను ఈ సంవత్సరం ద్వితీయార్థంలో ప్రవేశపెడతాయని అంతర్జాతీయ బ్రోకరేజ్ సంస్థ జెఫ్ఫరీస్ ఒక రీసెర్చ్ నోట్‌లో వివరించింది. ఎయిర్‌టెల్, జియోలు 4జీకంటే 5-10 శాతం అదనపు ధరతో 5జీ ప్లాన్లకు విడుదల చేస్తాయని అంచనా వేసింది. అయితే అటువంటి ప్లాన్ల వైపు వినియోగదారుల్ని ఆకర్షించేందుకు 30-40 శాతం డాటాను అదనంగా ఇచ్చే అవకాశం ఉన్నదని పేర్కొంది.

### 4జీకి మరింత బాదుడు

ప్రస్తుతం అధికశాతం వినియోగదారులు వాడుతున్న 4జీ సర్వీసుల ఛార్జీలను సైతం పెంచుతామంటూ పరిశ్రమ అధికారులు ఇప్పటికే సంకేతాలు ఇవ్వగా, జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో 20 శాతం వరకూ టారిఫ్‌లు పెరుగుతాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. తమకు యూజర్ల నుంచి వస్తున్న సగటు ఆదాయాన్ని (ఏపీఆర్‌యూ) పెంచుకోవడానికి సరైన సమయంలో మొబైల్ టారిఫ్‌లను అధికం చేయడానికి వెనుకాడబోమని ఇటీవల భారతి ఎయిర్‌టెల్ మేనేజింగ్ డైరెక్టర్ గోపాల్ విఠల్ చెప్పారు. ప్రస్తుతం రూ.200 ఉన్న ఏపీఆర్ యూను రూ.250 వరకూ పెంచుకోవాలన్నది ఎయిర్‌టెల్ ప్రణాళిక. ఎయిర్‌టెల్, జియోలకు ఒక్కో చందాదారుకు టెలికం కంపెనీలు చేస్తున్న నెట్‌వర్క్ నిర్వహణా వ్యయం ఇప్పటికే రూ.66కు చేరుకున్నదని, 5జీ సర్వీసులతో ఇది మరింత పెరుగుతుందని కోటక్ ఇనిస్టిట్యూషనల్ ఈక్విటీస్ పేర్కొంది. ఈ నేపథ్యంలో టారిఫ్‌లు పెరగక తప్పదని అంచనా వేసింది. లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాత టారిఫ్‌ల పెంపు కేంద్ర ప్రభుత్వానికీ ఆమోదయోగ్యంగానే ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు. వోడాఫోన్‌ఐడియాలో కేంద్రానికి 33 శాతం వాటా కూడా ఉన్నందున, 4జీ ప్లాన్ల ధరల పెంపును ప్రభుత్వం నిలువరించబోదని చెపుతున్నారు. భారత్‌లో మొబైల్ రంగ సంస్థల ఆదాయం రూ.2,77,300 కోట్ల(34 బిలియన్ డాలర్లు)కు చేరుకుంటుందని అంచనావేస్తున్నది. 2025-26 నాటికి ఇది రూ.3,07,800 కోట్లకు చేరుకోనున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇది రూ.2,46,800 కోట్లుగా ఉన్నది. ఇతర సంస్థలు దూసుకుపో తుంటే వొడాఫోన్ ఐడియా మాత్రం నెమ్మదిం చింది. రుణ సంక్షోభంలో కూరుకుపోయిన సంస్థ..5జీ సేవలు ఇప్పటికీ ప్రారంభించలేకపోయింది. దేశీయ టెలికం రంగం నుంచి వైదొలుగాలని కంపెనీ చూస్తున్నట్లు తెలుస్తున్నది. ఒక్కప్పుడు డజన్‌కు పైగా ఉన్న టెలికం సంస్థలు నిర్వహణ ఖర్చులు తడిసిమోపెడు కావడంతో తమ వ్యాపారాన్ని మూసివేశాయి

# జాతీయం అంతర్జాతీయం

# కాక్‌పిట్ అద్దంలో పగుళ్లు..

## మరో బోయింగ్ విమానం అత్యవసర ల్యాండింగ్



**టోక్యో జనం సాక్షి:**
అమెరికాలో గత వారం అలస్కా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమాన డోర్ ప్లగ్ గగనతలంలో ఊడిపోయిన తర్వాత.. బోయింగ్ 737 మ్యాక్స్‌లను అన్ని దేశాలు పక్కన పెట్టేశాయి. కానీ, ఆ సంస్థకు చెందిన ఇతర విమానాల్లో లోపాలు బయటపడుతూనే ఉన్నాయి. శనివారం జపాన్‌లో ఆల్ నిప్పాన్ ఎయిర్ వేస్‌కు చెందిన బోయింగ్ 737-800 కాక్‌పిట్ అద్దంలో పగుళ్లు గుర్తించిన పైలట్లు.. విమానాన్ని అత్యవసర ల్యాండింగ్ చేశారని సంస్థ తెలిపింది. "సపోరో-న్యూ చిటోస్ నుంచి తొయామకు బయల్దేరిన ఫ్లైట్ 1182 గాల్లోకి ఎగిరిన కొద్ది సేపటికే.. నాలుగు లేయర్లు కలిగిన కాక్‌పిట్ అద్దంలో పగుళ్లు వెలుగు చూశాయి. అప్రమత్తమైన పైలట్లు విమానాన్ని వెంటనే వెనక్కి మళ్లించారు. ఘటన జరిగిన సమయంలో విమానంలో ఆరుగురు సిబ్బంది సహా 59 మంది ప్రయాణికులు ఉన్నారు. ఇది బోయింగ్ 737 మ్యాక్స్ 9 శ్రేణిలోనిది కాదు" అని ఎయిర్‌లైన్స్ ఒక ప్రకటనలో తెలిపింది. అలస్కా విమాన ఘటన తర్వాత బోయింగ్ 737 మ్యాక్స్ 9 విమానాలను అమెరికాకు చెందిన ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ ఆకాశంలోకి ఎగరనీయకుండా కట్టడి చేసింది. తాజాగా వీటిపై ఆంక్షలను మరింత కాలం పొడగించింది. మరిన్ని భద్రతా పరీక్షల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భారత్‌లోనూ వైమానిక రంగ నియంత్రణ సంస్థ డీజీసీఏ దీనిపై దృష్టి పెట్టింది. అత్యవసర ద్వారాలను తక్షణమే తనిఖీ చేయాలని దేశీయ ఎయిర్‌లైన్స్ సంస్థలకు గత వారం మార్గదర్శకాలు జారీ చేసింది. దేశంలో ఈ రకం విమానాలు మొత్తం 40 ఉన్నాయి. వీటిని ఆకాశ ఎయిర్ (22), స్పైస్ జెట్ (9), ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ (9) నడుపుతున్నాయి.



# దాడి తప్ప మాకు మరో మార్గం లేదు: బ్రిటన్

ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలపై దాడుల విషయంలో హౌతీలపై సైనిక చర్య తప్ప తమకు మరో మార్గం లేదని బ్రిటన్ విదేశాంగ మంత్రి డేవిడ్ కామెరూన్ పేర్కొన్నారు. అమెరికాతో కలిసి దాడులు చేయడానికి ముందు.. హౌతీలను పలు మార్లు హెచ్చరించామని తెలిపారు. కీలకమైన జల రవాణా మార్గాన్ని హౌతీలు అడ్డుకుంటే.. యూకేలో నిత్యావసరాల ధరలు పెరిగిపోతాయన్నారు. స్వేచ్ఛాయుత సముద్రయానాన్ని రక్షించేందుకు తాము అమెరికాతో కలిసి దాడుల్లో పాల్గొన్నట్లు వివరించారు. "భవిష్యత్తులో హౌతీలు తీరు మార్చుకోకుండా దాడులు కొనసాగిస్తే.. బ్రిటన్ దళాలు మరోసారి యెమెన్‌పై దాడి చేయడానికి వెనుకాడవు. మా మిత్ర దేశాలతో చర్చలు జరుపుతున్నాం. మేం చెప్పిన మాటలను చేతల్లో కూడా చూపిస్తాం. హమాస్‌కు మద్దతుగా దాడులు చేస్తున్నామంటూ హౌతీలు చెప్పటం సరికాదు. ప్రపంచ దేశాలకు చెందిన అన్ని నౌకలపై వారు దాడులు చేస్తున్నారు. భవిష్యత్తులో కూడా మా సంకీర్ణ దళాల కార్యాచరణ ఇలాగే కొనసాగుతుంది. ఇరాన్ సాయంతో పెంచుకున్న హౌతీల సామర్థ్యాలను ధ్వంసం చేస్తాం" అని కామెరూన్ హెచ్చరించారు. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ అంతర్గతంగా వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. హౌతీలపై దాడుల విషయంలో ప్రభుత్వం పార్లమెంట్‌కు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని ప్రతిపక్షాలు విమర్శించాయి. ఈ దాడులపై సునాక్ సోమవారం ఎంపీల ఎదుట ప్రకటన చేయనున్నారు. ప్రపంచం చాలా అస్థిరతలో ఉందన్నారు. దాడులు చేయకుండా చూస్తూ ఊరుకొని.. ఆ తర్వాత పరిణామాలను ఎదుర్కొనే స్థితిలో బ్రిటన్ లేదన్నారు. మరోవైపు శనివారం అమెరికా దళాలు చేసిన దాడులు తమపై ఏమాత్రం ప్రభావం చూపలేదని హౌతీల ప్రతినిధి వెల్లడించారు.

# గబ్బిలాల్లో మానవులకు సోకే మరో వైరస్ గుర్తింపు: ఎకోహెల్త్



**జెనీవా జనం సాక్షి:**
గబ్బిలాల నుంచి మానవులకు సోకే ప్రమాదం ఉన్న మరో కొత్త వైరస్‌ను థాయ్‌లాండ్‌లో గుర్తించినట్లు న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న 'ఎకోహెల్త్ అలయన్స్' అనే పరిశోధనా సంస్థ తెలిపింది. దీన్ని ఇంతకు ముందెప్పుడూ చూడలేదని ఇటీవల జరిగిన 'ప్రపంచ ఆరోగ్య సంస్థ సమావేశంలో శాస్త్రవేత్త డాక్టర్ పీటర్ దస్జాక్ వెల్లడించారు. చైనాలోని వుహాన్ ల్యాబ్‌లో గతంలో పరిశోధనలు జరిపిన ఈ ఎకోహెల్త్‌పై గతంలో అనేక వివాదాలు చుట్టుముట్టాయి. ఈ ల్యాబ్ నుంచే కరోనావైరస్ లీకైందని వచ్చిన అనుమానాలనూ ఈ సంస్థ కొట్టిపారేసింది. కరోనా స్థాయిలో వ్యాపించే సామర్థ్యం తాజాగా గుర్తించిన కొత్త వైరస్‌కూ ఉందని పీటర్ తెలిపారు. థాయ్‌లాండ్‌లో ఓ గుహలోని గబ్బిలాల్లో దీన్ని గుర్తించినట్లు చెప్పారు. స్థానిక రైతులు ఈ గుహ నుంచి గబ్బిలాల ఎరువును పంట పొలాల్లో ఉపయోగిస్తున్నారని తెలిపారు. ఎరువులోనే ఆ వైరస్ ఉన్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో మనుషులతో తరచూ కాంటాక్ట్‌లోకి వస్తున్న ఈ వైరస్ భవిష్యత్‌లో అత్యవసర పరిస్థితులను తీసుకొచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. గత నెలలో ప్రపంచవ్యాప్తంగా కరోనా కేసులు పెరిగిన విషయం తెలిసిందే. డిసెంబర్‌లో దాదాపు 10 వేల మరణాలు నమోదయ్యాయని తెలిపింది. కొత్త ఉపవేరియంట్ 1 వ్యాప్తితో పాటు సెలవుల నేపథ్యంలో ప్రజలు గుమిగూడటమే అందుకు కారణమని వివరించింది. ఈ నేపథ్యంలో సంస్థ నిర్వహించిన అత్యవసర సమావేశంలో పీటర్ కొత్త వైరస్ గురించి వెల్లడించారు.



## ప్రధాని నిర్ణయించిన సమయానికే మిలింద్ రాజీనామా: కాంగ్రెస్

**దిల్లీ జనం సాక్షి:**
పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు కేంద్ర మాజీ మంత్రి మిలింద్ దేవ్‌రా ప్రకటించడంపై కాంగ్రెస్ స్పందించింది. ప్రధాని మోదీ నిర్ణయించిన సమయానికే ఆయన రాజీనామా చేశారని ఆరోపించింది. మిలింద్ తండ్రి మురళీ దేవ్‌రా ఎప్పుడూ కాంగ్రెస్ పక్షపాతిగానే ఉన్నారని పేర్కొంది. "దక్షిణ ముంబయి లోక్‌సభ స్థానం ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి కేటాయిస్తారనే వార్తల నేపథ్యంలో రాహుల్ గాంధీతో మాట్లాడాలని మిలింద్ శుక్రవారం నన్ను కోరారు. మీరు పార్టీ మారాలనుకుంటున్నారా..? అన్న ప్రశ్నకు ఇప్పుడు దాని గురించి మాట్లాడలేనని చెప్పారు. తర్వాత ఆయన పార్టీ నుంచి వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నారు. కానీ, ఆయన రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన సమయం మాత్రం కచ్చితంగా ప్రధాని మోదీ నిర్ణయించిందే" అని జైరాం రమేశ్ విమర్శించారు.

### కాంగ్రెస్ సీనియర్ నేత మిలింద్ దేవరా రాజీనామా

గత వారం దక్షిణ ముంబయి లోక్‌సభ స్థానం గురించి మిలింద్ ఓ వీడియోను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేశారు. "దేవ్‌రా కుటుంబం గత 50 ఏళ్లుగా కాంగ్రెస్ తరఫున ఆ ప్రాంతం నుంచి ప్రజలకు సేవ చేస్తోంది. పదవి, గాలి వాటంతో సంబంధం లేకుండా.. పనితీరు కారణంగా ఎన్నికయ్యాం. పొత్తులతో ఈ సారి పార్లమెంట్ ఎన్నికలు కఠినంగా ఉండబోతున్నాయి. పార్టీ కార్యకర్తలు బహిరంగంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దు" అని అందులో సూచించారు.

### ముందు పార్టీ నేతలకు న్యాయం చేయండి: భాజపా

కాంగ్రెస్ ఆరోపణలపై భాజపా విమర్శనాస్త్రాలు సంధించింది. రాహుల్ గాంధీ.. భారత్ జోడో న్యాయ్ యాత్ర చేసే ముందు పార్టీలోని నేతలకు న్యాయం చేయాలని భాజపా జాతీయ ఐటీ సెల్ అధ్యక్షుడు అమిత్ మాలవీయ ట్వీట్ చేశారు.





## కార్మికవాడలో ఘనంగా భోగి వేడుకలు

**యైటింక్లయిన్ కాలనీ జనవరి 14 (జనంసాక్షి) :** పారిశ్రామిక ప్రాంతంలో ఆదివారం భోగి పండుగను ఘనంగా భోగి పండుగను జరుపుకున్నారు. ఇంటి ముంగిట అందమైన రంగవల్లులు అద్ది వాటిపై గొబ్బెమ్మలు ఉంచి మహిళలు పూజలు నిర్వహించారు. భోగి పండుగ సందర్భంగా భోగి మంటలు వేస్తూ చలి కాచుకున్నారు. ఇంటి ముందర రంగురంగుల ముగ్గులు వేసి అలంకరణ చేసి గొబ్బెములతో పూజించి మహిళలు మూడు రోజులపాటు ఇంటి ముంగిట ముగ్గులు వేస్తారు. ఇంట్లో పిండి వంటలు చేసుకొని నువ్వుల రొట్టెలు, కలగూరగాయలతో పిండి వంటలు చేసుకొని ఆరగిస్తారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి, హనుమాన్, శివాలయం, అయ్యప్ప దేవాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు.

## సందీప్‌కుమార్ కుటుంబానికి మక్కాన్ చెక్కు అందజేత..

**గోదావరిఖని(జనంసాక్షి) :** నగరపాలక సంస్థలో పరిశుద్ధ విభాగంలో పనిచేసే కాకతీయనగర్‌కు చెందిన కార్మికుడు ఐలా సందీప్‌కుమార్ విద్యుత్‌ఘాతంతో మృతిచెందారు. ఆదివారం సందీప్‌కుమార్ భార్య ఐలా పావనికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేతులమీదుగా రూ.5లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే సతీమణి మనాలిఠాకూర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# సొంతింటి కలను సాకారం చెయ్యండి

**సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించండి**
**సీఎండీకి సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి వినతి**

**గోదావరిఖని(జనంసాక్షి) :** సింగరేణి సంస్థకు చైర్మన్ హోదాలో మొదటిసారి గోదావరిఖని రీజియ న్‌కు వచ్చి గనులలో దిగి పరిశీలించిన సీఎండీ బల రాంనాయక్‌కు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూ నియన్ (సీఐటీయూ ) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రా జారెడ్డి, రామగుండం ముఖ్య నాయకులతో కలిసి పూలమొక్క ఇచ్చి అభినందనలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా కార్మికుల కాలనీలలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపైన పోరాటం చేస్తు న్న విషయాలను వినతిపత్రం ద్వారా తెలిపారు. ము ఖ్యంగా సొంతింటి అమలుతోపాటు 2011 నుంచి కోల్ ఇండియాలో అమలు చేస్తున్న అలవెన్స్‌లపై ఒప్పందాన్ని సింగరేణిలో అధికారులకు ఇచ్చినట్లు కార్మికులకు అమలు చేయాలని లేఖలో పేర్కొన్నారు. ఆర్ఎల్‌సీ వద్ద అన్ని యూనియన్లుతో అగ్రిమెంట్ చేసుకుని విడుదలకానీ పలు పెండింగ్ సర్క్యూలర్లు విడుదల చేయాలని కోరారు. చాలా సంవత్సరాల కిందట సూపర్ స్పెషాలిటీ వైద్యం కొరకు చేసుకున్న నిమ్స్ టార్గెట్లను మళ్లీ ప్రస్తుత ధరలకు అనుగుణంగా అగ్రిమెంట్ చేసుకోవాలని, మెడికల్ బోర్డును నిర్వహించాలని అన్ని గనుల మీద రెస్ట్ హాల్స్ ఆధుని కరించాలన్నారు. హెల్మెట్, బూట్లు, దుస్తులు భద్రపరుచుకునేందుకు సేఫ్టీ లాకర్లు అందజేయాలని కోరారు. మహిళా కార్మికులు పనిచేస్తున్న చోట క్రష్ వాష్రూమ్స్ ఏర్పాటు చేయాలని, యువ కార్మికులు పెరుగుతున్నందున సింగరేణి పాఠశాలలో సిబిఎస్ సిలబస్ ప్రారంభించి పాఠశాలలను 190/240 మస్టర్స్ చేసిన బదిలీ వర్కర్లకు జనరల్ మజ్దూర్లు ఇచ్చేటప్పుడు ఇంక్రిమెంట్ ఇవ్వాలని, కోలిండియా మాదిరిగా ఇవ్వాలని, ప్రతి ఏరియాలో గ్రీవెన్స్‌డేను నిర్వహించాలని, క్వార్టర్ల రిపేరు తొందరగా చేయించేలా ఆదేశాలు ఇచ్చి, పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరచడం కొరకు చర్యలు తీసుకోవాలన్నారు. కా ర్మికుల కాలనీలకు పరిశుభ్రమైన త్రాగునీటిని సరఫరా చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. గత కొన్ని సంవత్సరాలుగా సిఐటియుగా సొంతింటి అమలుపై చేస్తున్న పోరాటాన్ని గమనిస్తున్న బలరాం మాట్లాడుతూ తుమ్మల రాజారెడ్డితో దాన్ని ఏ విధంగా అమలు చేయవచ్చుననే విషయంపై 20 నిమిషాలు ఏకాంతంగా మాట్లాడి వివరాలు సైతం తెలుసుకోవడం జరిగిందన్నారు. పై విషయాలన్నింటినీ చైర్మన్ అమలు కొరకు సాధ్యసాధ్యం పరిశీలించి ఆదేశాలు ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం-1, 2, 3 ఏరియాలతో పాటు శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాల అధ్యక్ష,కార్యదర్శులు, మేదరి సారయ్య, కుంట ప్రవీణ్, ఆల్లి రాజేందర్, ఆసరీ మహేష్, ఆరేపల్లి రాజమౌళి, నంది నారాయణ, అన్నం శ్రీనివాస్, తిప్పారపు రాజు, భీమా నాయక్, సాయి కృష్ణ, సాగర్, రవి, పి.శ్రీనివాస్, ఎస్.రవీందర్, దుర్గాప్రసాద్, మల్లేష్, రవితేజ, 60 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.





## కోలిండియా పోటీల్లో సింగరేణి జట్టు విజేత

**యైటింక్లయిన్ కాలనీ(జనంసాక్షి) :** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని ఎస్ఇసీఎల్ ఆధ్వర్యంలో జరుగుతున్న కోలిండియా స్థాయి లాన్‌టెన్నీస్ పోటీల్లో సింగరేణి జట్టు విజేతగా నిలించింది. గత నాలుగు రోజులుగా జరుగుతున్న ఈ పోటీల్లో సింగరేణి జట్టు పాల్గొంది. ల సిం గిల్స్, డబుల్స్ విభాగాల్లో ప్రతి మ్యాచ్‌లో తమ ఆదిపత్యాన్ని కొనసాగించి ప్రత్యర్థి జట్లపై సునా యసంగా విజయం సాధించారు. సింగిల్స్ విభా గంలో భూపాలపల్లికి చెందిన వై. తిరుమల ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3 ప్రాజెక్టులో ఆపరేటర్ అవ దూత వెంకటేశ్వర్లును ఫైనల్ పోటీల్లో ట్రైబ్రేకరలో ఓడించారు. డబుల్స్ ఫైనల్స్‌లో ఎంసీఎల్‌కు చెందిన పీకే మిశ్రా, సత్‌పతేను సింగరేణి చెందిన వి. చంద్రశేఖర్ రెడ్డి (ఓసీపీ-1), వై. తిరుమల్ జంట 6,4 తేడాతో ఓడించి విజేతగా నిలిచారు. టీం ఛాంపియన్‌షిప్‌లో సింగరేణి జట్టు సెమీఫైనల్‌లో ఓడింది. అలాగే వ్యక్తిగత సింగిల్స్‌లోను సింగరేణి జట్టుకు చెందిన క్రీడాకా రులు సెమిఫైనల్‌లో ఓడిపోయారు. విజేతలైన సింగరేణి క్రీడాకారులు ఎస్ఇసీఎల్ డైరెక్టర్ (పర్సనల్) దేబశీష్ ఆచార్య, జీఎం వెల్ఫేర్ రత్నేష్‌కుమార్ శ్రీవాత్సవ్, బట్‌గావ్, జీఎం జీ. ప్రదీప్ కుమార్‌లు చేతుల మీదుగా నగదుతోపాటు బహుమతులు అందుకున్నారు.

## శ్రీగోదారంగానాయక ధనుర్మాసా కళ్యాణ మహోత్సవం

**పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్-మనాలి దంపతులు..**

**రామగుండం(జనంసాక్షి) :** అంతర్గాం మండలం ఈ రోజు లింగాపూర్ గ్రామంలో గ్రామ ప్రజల ఆహ్వాన మేరకు శ్రీ గోదారంగ నాయక ధనుర్మాస కల్యాణ మహోత్సవంలో రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్-మనాలి దంపతులు పాల్గొన్నారు అనంతరం గ్రామ ప్రజలు ఎమ్మెల్యే దంపతులను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రమాదాలకు కారణమవుతున్న చైనామాంజను ఉపయోగించొద్దు



**ఎల్లారెడ్డి రూరల్ 14 జనవరి (జనంసాక్షి)** సంక్రాంతి పండగ వచ్చిందంటే పిల్లలు, యువత,పెద్దలు అని తేడా లేకుండా ఆసక్తి కలవారు అందరూ గాలిపటాలను పోటా పోటీగా ఎగరవేస్తుంటారని అయితే ఈ గాలిపటాలను ఎగురవేయడానికి ప్రమాదకరమైన మాంజా దారాన్ని ఉపయోగించవద్దని ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలిపటాలు ఎగరవేయడానికి సాధారణ దారాన్ని ఉపయోగిస్తే ఎటువంటి సమస్యలు ఉండవని, అనర్థాలు జరగవని కానీ ఇటీవల మార్కెట్లో దొరికే మాంజా పశువులు, పక్షులతోపాటు మనుషులకు ఎంతో ప్రమాదకరంగా మారుతుందని, గాల్లో విహరించే పక్షులు చెట్ల కొమ్మల్లో చిక్కుకున్న మాంజా వాటి కాళ్లకు, మెడకు,రెక్కలకు చుట్టుకుని ఎన్నో పక్షులు చనిపోతున్నాయన్నారు. రోడ్ల మీద ద్విచక్ర వాహనాలపై వెళ్లే మనుషుల మెడకు మాంజా దారం చుట్టుకొని చాలా రకాల ప్రమాదాలు జరిగిన ఘటనలు ఎన్నో ఇటీవల చూస్తున్నామని అన్నారు. కావున గాలిపటాలు ఎగురవేసేటప్పుడు సాధారణ దారాన్ని మాత్రమే ఉపయోగించాలని ప్రమాదకరమైన మాంజాను వాడవద్దని గాలిపటాలు ఎగిరేసేవారికి సూచించారు. జీవరాశులకు ప్రమాదం కలిగించకుండా వ్యవహరించే బాధ్యత ప్రతి పౌరునికి ఉంటుందని గుర్తు చేశారు.

## బీఆర్ఎస్, బీజేపీలు ఒక్కటే

అశాస్త్రీయంగా మందిర ప్రారంభం జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ అయోధ్య రామమందిర ప్రారంభానికి పోవద్దని ఎక్కడా చెప్పలేదు. రాముడి పేరుతో బీజేపీ మార్కెటింగ్ చేస్తోంది. రేషన్ బియ్యం తెచ్చి రాములోరి అక్షింతలంటున్నారు. ఎంపీగా బండిసంజయ్ కొండగట్టు, వేములవాడ కోసం నిధులు ఏమైనా తీసుకువచ్చాడా..? చెప్పాలి. బండిసంజయ్ ఇంటర్మీడియట్ ఫెయిల్ అయ్యాడు, పోనీ, జ్యోతిష్య శాస్త్రమూ చదువలేదు. బండిసంజయ్‌ని రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి కరెప్షన్ ఆరోపణలు రావడం వల్లే తొలగించారు. కరీంనగర్ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుంది. మాతో పోటి పడేది ఎవరో మిగిలిన పార్టీలే తేల్చుకోవాలి. బండిసంజయ్, వినోద్ కుమార్ ఇద్దరికీ కరీంనగర్‌లో ఓట్లు అడిగే హక్కు లేదు. కరీంనగర్ స్మార్ట్ సిటిలో అవినీతి జరిగితే మాజీ మంత్రి గంగుల కమలాకర్, బండిసంజయ్ ప్రేక్షక పాత్ర వహించారు. అవినీతి, అక్రమాలపై ఎంక్వైరీ నడుస్తోంది. త్వరలో అన్నీ బయటికి వస్తాయి' అని పొన్నం అన్నారు.

## బీజేపీ, కాంగ్రెస్ మళ్లీ కలిసి పని చేయబోతున్నాయి: కేటీఆర్

కోవర్టులు ఉన్నారని, కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణను అభివృద్ధి చేద్దామన్న విషయం తెలిసిందే. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు ఇటు బీజేపీ అటు కాంగ్రెస్ పార్టీల్లో కూడా చర్చనీయాంశంగా మారింది. తాజాగా బండి సంజయ్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే కేటీఆర్ 'ఎక్స్' ట్విటర్ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. 2018లో కరీంనగర్, నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లలో బీజేపీ గెలుపులో కాంగ్రెస్ కీలకపాత్ర పోషించిందని అన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ చెప్పినట్లుగా ఇరు పార్టీలు మళ్లీ కలిసి పని చేయబోతున్నట్లు తెలుస్తోందని అన్నారు. ఇక.. బండి సంజయ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ కౌంటర్ ఇచ్చిన విషయం తెలిసిందే. బండి సంజయ్ వ్యాఖ్యలతో బీఆర్ఎస్, బీజేపీలు ఒకటేనని మరోసారి బయటపడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ రెండుగా చీలిపోతుందని అన్నారు.

## ప్రపంచాన్ని వణికిస్తున్న మరో వైరస్

ఈ ల్యాబ్ నుంచే కరోనావైరస్ లీకైందని వచ్చిన అనుమానాలనూ ఈ సంస్థ కొట్టిపారేసింది. కరోనా స్థాయిలో వ్యాపించే సామర్థ్యం తాజాగా గుర్తించిన కొత్త వైరస్‌కూ ఉందని పీటర్ తెలిపారు. థాయ్‌లాండ్‌లో ఓ గుహలోని గబ్బిలాల్లో దీన్ని గుర్తించినట్లు చెప్పారు. స్థానిక రైతులు ఈ గుహ నుంచి గబ్బిలాల ఎరువును పంట పొలాల్లో ఉపయోగిస్తున్నారని తెలిపారు. ఎరువులోనే ఆ వైరస్ (ఎతితీబీబ) ఉన్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో మనుషులతో తరచూ కాంటాక్ట్‌లోకి వస్తున్న ఈ వైరస్ భవిష్యత్‌లో అత్యవసర పరిస్థితులను తీసుకొచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. గత నెలలో ప్రపంచవ్యాప్తంగా కరోనా కేసులు పెరిగిన విషయం తెలిసిందే. డిసెంబర్‌లో దాదాపు 10 వేల మరణాలు నమోదయ్యాయని చిఊూ తెలిపింది. కొత్త ఉపవేరియంట్ ఏఔ.1 వ్యాప్తితో పాటు సెలవుల నేపథ్యంలో ప్రజలు గుమిగూడటమే అందుకు కారణమని వివరించింది. ఈ నేపథ్యంలో సంస్థ నిర్వహించిన అత్యవసర సమావేశంలో పీటర్ కొత్త వైరస్ గురించి వెల్లడించారు.

## ఎంపీ ఎన్నికల్లో సత్తా చాటుతాం

ఇరిగేషన్ పనులు పునరుద్ధరించి సాగునీటిని మరింత విస్తరిస్తాం.. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు పెంచుతామని తెలిపారు. ప్రజలకిచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని మంత్రి చెప్పారు.

# కాంగ్రెస్‌ను కూల్చేందుకు కేసీఆర్ ప్రయత్నాలు

**ఎంపీ ఎన్నికల తరువాత ఎప్పుడైనా ప్రభుత్వం కూలే ప్రమాదం**

- భద్రాద్రికి తలంబ్రాలు తీసుకురాలేనోళ్లు బీజేపీపై విమర్శలా?
- గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో ఉండాల్సింది మోదీ సర్కారే
- ఎక్కువ మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తేనే తెలంగాణకు అధిక నిధులొస్తాయ్.
- రాష్ట్రం కోసం కాంగ్రెస్ సర్కార్‌కు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నాం
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు.
- బీజేపీలో చేరిన కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు.



**కరీంనగర్ బ్యూరో, జనవరి 14 (జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కేసీఆర్ పెద్ద ఎత్తున కుట్ర చేస్తున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. కాంగ్రెస్ లో కేసీఆర్ కు కోవర్టులున్నారని, గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు పెద్ద ఎత్తున నిధులు ఇచ్చారని ఆరోపించారు. ఆదివారం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ సమక్షంలో మానకొండురు నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు బీజేపీలో చేరారు. వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంజయ్ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ తెలుగు ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, కనుమ పండగ మీ ఇంట సుఖ సంతోషాలను, సిరిసంపదలను నింపాలని అమ్మవారిని వేడుకుంటున్నానని తెలిపారు. అనంతరం మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సంజయ్ బదులిచ్చారు.

**కేటీఆర్ వ్యాఖ్యలపై?**
యాదాద్రి అక్షింతలు పంచితే అధికారంలోకి వచ్చేవాళ్లమని కేటీఆర్ అంటున్నడు.. పంచొద్దని ఎవరు వద్దన్నరు? ఎవరైనా పంచకుండా ఆయనను ఆపారా? అయినా బీఆర్ఎస్ నేతలు కూల్చేటోళ్లు, అధికారంలో ఉన్నన్నాళ్లు కూల్చినోళ్లే? కానీ మేం నిర్మించేటోళ్లం? భద్రాద్రి రామాలయానికి తలంబ్రాలు కూడా తీసుకురానోడు, ఎములాడ రాజన్నకు, కొండగట్టుకు, ధర్మపురి ఆలయాలకు డబ్బులు ఇస్తానని మోసం చేసినోడు కేసీఆర్ అని మీకు బీజేపీని గురించి, హిందువుల గురించి మాట్లాడే అర్హతే లేదన్నారు. ప్రజలు కేసీఆర్ ను మర్చిపోయారు బయటకు వస్తే పట్టించుకునేదెవరు? ఆయన లోపల ఉన్నా, బయట ఉన్నా తేడా ఏముంది? బీఆర్ఎస్ జాతీయ పార్టీనా? ప్రాంతీయ పార్టీనా? స్పష్టత లేదని జాతీయ పార్టీ అన్నోళ్లు ఏ రాష్ట్రంలో ఎన్ని సీట్లలో పోటీ చేస్తున్నారో సమాధానం చెప్పాలని తెలంగాణలోనే క్యాండిడేట్లకు దిక్కులేదని ఇగ దేశంలో యాడ దొరుకుతరని హేద్దేవా చేశారు.

**కాంగ్రెస్ చేస్తున్న అప్పులపై...**
ప్రజలకు నేను చేసే విజ&ఝప్తి ఒక్కటే గల్లీలో ఎవరైనా అధికారంలో ఉండనీయండి, గల్లీలో ఎవరున్నా గాని ఢిల్లీలో ఉండాల్సింది మోదీనే?నని ప్రజలంతా భావిస్తున్నారు. రాష్ట్రానికి అప్పులు రావాలన్నా , అధిక నిధులు కావాలన్నా బీజేపీతోనే సాధ్యమని బీజేపీ ఎంపీలను గెలిపిస్తే మోదీ ప్రభుత్వాన్ని ఒప్పించి మెప్పించి నిధులు తీసుకొస్తామని పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు ఓట్లేస్తే అదనపు నిధుల సంగతి దేవుడెరుగు, కొత్త అప్పులు పుట్టే పరిస్థితి కూడా లేదనే విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.

**బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటనపై?**
బీఆర్ఎస్ పార్టీ యాడుంది? ఆ పార్టీ గుర్తుపై ఎంపీలుగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారా? ఆ పార్టీ నుండి పోటీ చేయబోయే 17 మంది అభ్యర్థుల జాబితాను వెంటనే ప్రకటించే దమ్ముందా? ఎంపీ ఎన్నికలకు బీజేపీ పూర్తిగా సన్నద్ధమైందన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వ మనుగడపై?**
కాంగ్రెస్ నుండి ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి కేసీఆర్ స్కెచ్ వేస్తున్నడని ఆ పార్టీ ఎమ్మెల్యేలు కేసీఆర్ తో టచ్ లో ఉన్నారు. కాంగ్రెస్ లో కేసీఆర్ కోవర్టులున్నారని వాళ్లతో బేరసారాలు చేస్తున్నరని గత ఎన్నికల్లో వాళ్లకు పెద్ద ఎత్తున పైసలిచ్చిండు. మందికి పుట్టినోళ్లు కూడా తన పిల్లలే అనుకునే బాపతు కేసీఆర్ కుట్రలు, కుతంత్రాలవల్ల పార్లమెంట్ ఎన్నికల తరువాత ఏదైనా జరగొచ్చునని ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసి ఆ బదనాంను బీజేపీపైకి నెట్టివేసినా ఆశ్చర్యం లేదన్నారు.

**రైతు బంధు నిధులు విడుదల చేయకపోవడంపై...**
రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేరాలంటే కేంద్రంలో బీజేపీ ఎంపీలు ఎక్కువగా గెలవాలని రాష్ట్రంలో అప్పులెలా తీరుస్తారు? రైతు బంధు అందక 48 లక్షల మంది రైతులు అల్లాడుతున్నరని కేంద్ర సాయం లేకుంటే వాటినెలా తీరుస్తారు? రాష్ట్రానికి అప్పులు రావాలన్నా, అధిక నిధులు రావాలన్నా మోదీ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్, బీజేపీ నేతలు కలిసి పనిచేస్తే తెలంగాణకు అత్యధిక నిధులు తీసుకొచ్చే అవకాశం ఉందని మోదీ ఎన్నికల వరకే రాజకీయాలు చేస్తారని ఎన్నికల తరువాత రాష్ట్రాల అభివృద్ధికే అత్యధిక ప్రాధాన్యతనిస్తారు.

**అయోధ్య రామమందిరం పూర్తికాకముందే పున: ప్రతిష్ట చేస్తున్నారనే ఆరోపణలపై?**
సాధు సంతువులు సూచించిన మంచి ముహూర్తం ప్రకారమే గ్రుహ ప్రవేశం చేస్తారే తప్ప దీనిపై రాజకీయాలు చేయడం సరికాదు. అయోధ్య రామ మందిరం రాజకీయాలకు అతీతంగా జరిగే కార్యక్రమని ప్రపంచమంతా ఎదురు చూస్తోందని దీనిపై రగడ ఎందుకు? అసలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రామ మందిర నిర్మాణానికి అనుకూలమా? వ్యతిరేకమా? సమాధానం చెప్పాలన్నారు. ఒకనాడు కాంగ్రెసోళ్లు అయోధ్యలోనే రాముడు పుట్టారనడానికి ఆధారాలేమిటని ఎద్దేవా చేశారు. వాళ్లను నేను అడిగేదొక్కటే మీరు మీ అమ్మ కడుపులోనే పుట్టరనడానికి ఆధారాలేమిటి? అక్కడున్న డాక్టర్లు, నర్సులు చెబితేనే కదా మీకు తెలిసింది. సుప్రీంకోర్టు తీర్పు వెలువడగానే ఈ దేశంలో విధ్వంసం జరగాలని కోరుకుంటున్న పార్టీ కాంగ్రెస్ కానీ దేశ ప్రజలు ప్రశాతంగా ఉంటూ కోర్టు తీర్పును స్వాగతించే సరికి జీర్ణించుకోలేక అడ్డగోలుగా మాట్లాడుతున్నారన్నారు. ఇక్కడున్న ప్రభుత్వం గత బీఆర్ఎస్ మాదిరిగా కేంద్రాన్ని తిట్టడానికి పరిమితమై సమయాన్ని వృధా చేయొద్దని అందరం కలిసి కేంద్రాన్ని ఒప్పించి అధిక నిధులు తీసుకొద్దామని కోరుకుంటున్నానని బండి సంజయ్ కుమార్ తెలిపారు.

## ప్రజలకు మకరసంక్రాంతి శుభాకాంక్షలు..

**రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..**

గోదావరిఖని(జనంసాక్షి) :నియోజకవర్గ ప్రజలకు నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం భోగి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపే కొత్త కాంతులు ఇంటింటా వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు. భోగభాగ్యాలను అందించే భోగి..కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి..కనుమ పండుగలు..అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారుపార్టీ కార్పొరేటర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# 'ఖని' ఆలయాల్లో 'గోదారంగస్వామి' కళ్యాణమహోత్సవం

**వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మక్కాన్ దంపతులు**



**గోదావరిఖని, జనవరి 14, (జనంసాక్షి) :** స్థానిక ఆర్టీసీ బస్టాండ్ డిపో ఆవరణలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో 'గోదారంగనాథ స్వామి' కళ్యాణ మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 11.50 గంటలకు గోదారంగనాథులస్వామి కళ్యాణ మహోత్సవాన్ని వేదపండితుల ఆధ్వర్యంలో కళ్యాణాన్ని కనుల పండుగగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని శోభాయమానంగా నిర్వంచారు. వేద బ్రాహ్మణులు జగన్నాథచార్యులు, కంచం వెంకటాచార్యు లు, సంపత్‌చారి, గోపాలచారి, గోదాదేవి రంగనాధుల కళ్యాణాన్ని విశిష్ట పూజలతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో వేంకటేశ్వర ఆలయ కమిటీ సభ్యులు అచ్చ వేణు, గోటిగర్ శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్, దేవి లచ్చయ్య, మిట్ట శంకరయ్య, నారగోని వెంకటేశ్వర్లు, బొజ్జ కొమురయ్య, శ్రీనివాస్, భీమరపు కోటేశ్వరరావు, రమేష్, అల్లం సత్యనారాయణ, సీనియర్ పాత్రికేయులు, గోదావరిఖని ప్రెస్‌క్లబ్ జాయింట్ సెక్రెటరీ ఇజయగిరి శ్యాం, సీనియర్ పాత్రికేయులు పైడాకుల బిక్షపతి, సందిటి నరేందర్‌రెడ్డి, ఆంధ్రాశక్తి రమేశ్, నముండ్ల శ్రీనివాస్, జిరాక్స్ రమేశ్, కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**కాకతీయనగర్ భక్తాంజనేయస్వామి ఆలయం:**
స్థానిక 46వ డివిజన్ కాకతీయనగర్ భక్తాంజనేయస్వామి ఆలయ ఆవరణంలో ప్రధాన పూజారులు బూర్ల గణేష్, నూతి అంబాదాసు ఆధ్వర్యంలో భోగి పండుగను పురస్కరించుకొని ఆదివారం అంగరంగ వైభవంగా గోదాదేవి శ్రీరంగనాథస్వామి కళ్యాణం వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య కళ్యాణం కమనీయం అనే రీతిలో కన్నుల పండుగగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు కుటుంబాల సమేతంగా పిల్లాపాపలు గోదాదేవిరంగనాథస్వామి చల్లగా చూడాలని తెలిపారు. గ్రామాలను పాలిస్తున్న నాయకులను, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధిలో ఉంచే విధంగా గోదాదేవి శ్రీరంగనాథ స్వామి చల్లగా చూడాలని భక్తులు వేడుకున్నారు. ప్రధాన పూజారులు బూర్ల గణేష్, నూతి అంబాదాసులు, కళ్యాణం విశిష్టత భక్తులకు వివరించారు. కళ్యాణంలో వేద పండితులు వకుళాభరణం శ్రీనివాస్, ములుకుంట్ల వెంకటాచార్యులు, నెల్లి లక్ష్మీనారాయణ, బండారి రాజమల్లు, సీనియర్ జర్నలిస్ట్, ప్రెస్‌క్లబ్ జాయింట్ సెక్రెటరీ దాట్ల జేమ్స్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు గొర్రె రంగారావు, గొర్రె శంకర్రావు, బస్తీ వాసులు మల్లమ్మ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**రంగనాథస్వామి కళ్యాణంలో ఎమ్మెల్యే మక్కాన్ దంపతులు..**
రామగుండం నగరపాలక సంస్థ పరిధి 8వ డివిజన్‌లోని రంగనాథస్వామి ఆలయంలో జరిగిన రంగనాథస్వామి కళ్యాణంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్-మనాలిఠాకూర్ పాల్గొన్నారు. ఆదివారం కళ్యాణం అంగరంగవైభవంగా నిర్వహించారు. వేదపండితులు మంత్రోచ్ఛరణలు మధ్య కళ్యాణం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ దంపతులను ఘనంగా శాలువాతో సన్మానించారు.

# ఆట

## జొకోకు గట్టి పోటీనిచ్చిన డినో ప్రిజిమిక్..

**కుర్రాడిపై విజయానికి చెమటోడ్చిన సెర్బియా స్టార్**

మెల్‌బోర్న్ వేదికగా అట్టహాసంగా మొదలైన ఆస్ట్రేలియా ఓపెన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ప్రపంచ నెంబర్ వన్ సీడ్ నొవాక్ జొకోవిచ్‌కు తొలి రౌండ్‌లోనే గట్టి పోటీ ఎదురైంది.క్రొయేషియాకు చెందిన 18 ఏండ్ల కుర్రాడు డినో ప్రిజిమిక్.. సెర్బియా ఆటగాడికి అంత ఈజీగా లొంగలేదు. మెల్‌బోర్న్‌లోని ప్రఖ్యాత రాడ్ లీవర్ ఎరీనాలో ఆదివారం జరిగిన పురుషుల తొలి రౌండ్ మ్యాచ్‌లో జొకోవిచ్.. 6-2, 6-7 (5), 6-3, 6-4 తేడాతో ప్రిజిమిక్‌ను ఓడించి రెండో రౌండ్‌కు దూసుకెళ్లాడు. తొలి సెట్ ఓడిపోయిన తర్వాత క్రొయేషియా కుర్రాడు పుంజుకుని అద్భుత పోరాటపటిమతో రెండో సెట్‌ను సొంతం చేసుకోవడంతో పాటు తర్వాత కూడా జొకోను పరుగులు పెట్టించాడు. జొకో గెలిచినా ప్రిజిమిక్ పోరాటం అభిమానులను కట్టిపడేసింది. సుమారు నాలుగు గంటల పాటు ఈ పోరు సాగడం గమనార్హం.25వ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌పై కన్నేసిన జొకో టెన్నిస్‌లో అరంగేట్రం (2003) చేసేనాటికి ఫ్రిజిమిక్ పుట్టనేలేదు. 2005లో జొకో గ్రాండ్‌స్లామ్ టోర్నీలలో తొలి మ్యాచ్ ఆడాడు. అప్పటికీ డినో వయసు సరిగ్గా ఏడు నెలలు మాత్రమే. తన అనుభవం కంటే తక్కువ వయసున్న కుర్రాడితో ఆడిన జొకో.. తొలి రౌండ్‌లో అందరూ ఊహించినట్టుగానే దూకుడుగా ఆడాడు. కానీ రెండో రౌండ్‌లో ఫ్రిజిమిక్ పుంజుకుని జొకోకు షాకిచ్చాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత జొకో.. ఫ్రిజిమిక్ పై ప్రశంసలు కురిపించడం విశేషం. అదీగాక ఫ్రిజిమిక్‌కు ఇదే తొలి గ్రాండ్ స్లామ్ మ్యాచ్ కావడం విశేషం.





## రోహిత్,హార్ధిక్‌ల మధ్య ఏ సమస్యాలేదు

టీమ్ఇండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబయి జట్టుకు మారి.. అనూహ్యంగా కెప్టెన్సీ స్వీకరించిన విషయం తెలిసిందే.దీంతో ఆ జట్టును ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలిపిన రోహిత్ శర్మ.. వచ్చే సీజన్‌లో హార్దిక్ సారథ్యంలో ఆడాలి. మరి ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య ఇగో సమస్యలు తలెత్తుతాయా..? అనే ప్రశ్న అభిమానుల్లో నెలకొంది. దీనిపై మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్‌సింగ్ స్పందించాడు.'ఇద్దరు ఆటగాళ్లు కలిసి ఆడినప్పుడు ఇలాంటివి జరుగుతాయి. వారికి ఏదైనా సమస్య ఉంటే తప్పకుండా చర్చించుకోవాలి. అలాంటి సమస్య ఉన్నట్లు నాకైతే కనిపించడం లేదు. హార్దిక్ ముంబయి జట్టుకు ఆడినప్పుడు అతడి నుంచి ఉత్తమ ప్రదర్శన వెలికితీసేందుకు రోహిత్ కీలక ప్రాత పోషించాడు. హార్దిక్ గుజరాత్ జట్టుకు ఆడినప్పుడు నాలుగో స్థానంలో మంచి బ్యాటింగ్ ప్రదర్శన చేశాడు" అని యువీ పేర్కొన్నాడు.వచ్చే టీ20 ప్రపంచకప్ టోర్నీలో కెప్టెన్‌గా హార్దిక్‌కు అవకాశం ఇస్తారా..? అన్న ప్రశ్నకు యువీ స్పందిస్తూ.. అది అతడి ఫిట్‌నెస్‌పై ఆధారపడి ఉంటుందన్నాడు. ఇది సెలెక్టర్లు నిర్ణయించాల్సిన అంశమని పేర్కొన్నాడు. 'రోహిత్ గొప్ప కెప్టెన్ అని నేను చెప్పగలను. ముంబయికి ఐదు ట్రోఫీలు అందించాడు. టీమ్ఇండియాను వన్డే ప్రపంచకప్ ఫైనల్ వరకూ తీసుకెళ్లాడు. ఐపీఎల్, టీమ్ఇండియాకు లభించిన గొప్ప సారథుల్లో అతడు ఒకడు. హార్దిక్ ఫిట్‌నెస్ గురించి నాకు తెలియదు. అది సెలక్టర్ల నిర్ణయం' అని చెప్పాడు.

## అశ్విన్‌కు జట్టులో ఉండే అర్హత లేదు

### యువరాజ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు



రవిచంద్రన్ అశ్విన్‌పై భారత మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. అశ్విన్ గొప్ప బౌలరే అయినప్పటికీ అతడికి పరిమిత ఓవర్ల క్రికెట్ జట్టులో ఉండే అర్హత లేదన్నాడు."అశ్విన్ గొప్ప బౌలర్. కానీ, వన్డే, టీ20 జట్టులో ఉండే అర్హత అతడికి లేదు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో బ్యాటర్‌గా, ఫీల్డర్‌గా అతడు ఏం ప్రభావం చూపగలడు? టెస్టుల్లో మాత్రం అతడు ఉండాల్సిందే. కానీ, వైట్‌బాల్ క్రికెట్ జట్టులో అతడికి చోటు అవసరం లేదు" అని యువీ వ్యాఖ్యానించాడు. అశ్విన్, యువరాజ్ చాలాకాలంపాటు కలిసి ఆడారు. టీమ్ఇండియా 2011 వన్డే ప్రపంచకప్ సాధించిన జట్టులోనూ ఉన్నారు.అశ్విన్ చాలా కాలంపాటు మూడు ఫార్మాట్లలో భారత జట్టుకు కీలక ఆటగాడిగా ఉన్నాడు. ప్రస్తుతం ఎక్కువగా టెస్టులపై ఫోకస్ పెట్టిన 37 ఏళ్ల అశ్విన్.. 2023 ప్రపంచకప్ జట్టులోనూ అనుహ్యంగా చోటు దక్కించుకున్నాడు. ఇప్పటికీ అన్ని ఫార్మాట్లలో కొనసాగుతున్నాడు. భారత్ తరఫున 95 టెస్టులు, 116 వన్డేలు, 65 టీ20లు ఆడాడు.

## టైటిల్‌కు అడుగు దూరంలో..

భారత షట్లర్లు సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టికి ఎదురేలేదు. జోరుమీదున్న ఈ స్టార్ జోడీ మలేసియా ఓపెన్ సూపర్ 1000 టోర్నీలో ప్రపంచ ఛాంపియన్ జంటకు షాకిచ్చి ఫైనల్‌కు దూసుకెళ్లింది.ఓపెన్ శకంలో భారత షట్లర్లు ఈ టోర్నీ ఫైనల్ చేరడం ఇదే తొలిసారి. హోరాహోరీగా సాగిన సెమీఫైనల్లో సాత్విక్, చిరాగ్ జంట 21-18, 22-20తో సియో సియింగ్, కాంగ్ మిన్ (కొరియా) జోడీని ఓడించి.. కెరీర్లో రెండో సూపర్ సిరీస్ టైటిల్‌కు చేరువైంది. సాత్విక్ జంట నిరుడు జూన్‌లో తొలి సూపర్ 1000 టైటిల్ (ఇండోనేషియా ఓపెన్) గెలిచింది.అప్పుడూ సెమీఫైనల్లో కాంగ్, సియోలను ఓడించి ఫైనల్‌కు వెళ్లడం విశేషం. వారిపై గెలుపోటముల రికార్డును భారత ద్వయం 3-1కు పెంచుకుంది. శనివారం సెమీఫైనల్ ఆరంభంలో సాత్విక్, చిరాగ్ జోడీ హవా సాగింది. ర్యాలీ ఆటతో ప్రత్యర్థిని ఇబ్బందిపెట్టిన భారత జంట 9-5 ఆధిక్యంలో దూసుకెళ్లింది.ప్రత్యర్థి వరుసగా నాలుగు పాయింట్లు సాధించి పుంజుకున్నా.. 11-9తో విరామానికి వెళ్లింది. కొరియా జోడీ కూడా దూకుడు ప్రదర్శించడంతో విరామానంతరం కొంతసేపు ఆట నువ్వానేనా అన్నట్టుగా సాగింది. ఆ సమయంలో సాత్విక్ పిడుగులాంటి స్మాష్, చిరాగ్ ఫ్లిక్ సర్వ్‌తో పాయింట్లు కొల్లగొట్టి ఆధిక్యంలోకి వెళ్లారు.అదే జోరులో తొలి గేమ్ గెలిచారు. రెండో గేమ్‌లో ప్రత్యర్థి జోడీ చెలరేగిపోయింది. ఆరంభం నుంచి పాయింట్ల వేటలో వారిదే ముందంజ. విరామానికి 11-6తో ఉన్న కొరియా షట్లర్లు ఆ తర్వాత 17-11తో గేమ్‌పై పట్టు కొనసాగించారు.20-14తో గేమ్‌కు ఒక్క పాయింటు దూరంలో నిలిచారు. కానీ భారత ఆటగాళ్లు వదల్లేదు. ప్రత్యర్థి జంట అతి జాగ్రత్తకు పోయి పదేపదే షటిల్‌ను నెట్‌కు కొట్టింది. అదే సమయంలో సాత్విక్, చిరాగ్ జోడీ చెలరేగిపోయి ప్రత్యర్థి జంటపై మరింత ఒత్తిడి పెంచింది. వరుసగా ఎనిమిది పాయింట్లు నెగ్గి గేమ్‌ను, మ్యాచ్‌ను సొంతంచేసుకుంది.



## రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఓపెనింగ్ చేయాలి

### భారత మాజీ క్రికెటర్

14 నెలల తర్వాత టీమ్ఇండియా సీనియర్లు రోహిత్ శర్మ విరాట్ కోహ్లీ టీ20 ఫార్మాట్లోకి పునరాగమనం చేసిన విషయం తెలిసిందే.అఫ్గాన్‌తో తొలి మ్యాచ్‌లో రోహిత్ ఆడగా.. వ్యక్తిగత కారణాలతో విరాట్ దూరమయ్యాడు. ఆదివారం జరిగే రెండో టీ20 మ్యాచ్‌లో వీరిద్దరూ ఆడనున్నారు. ఈ నేపథ్యంలో భారత మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా టీమ్ఇండియా మేనేజ్‌మెంట్‌కు కీలక సూచనలు చేశాడు. ఈ ఏడాది జరిగే టీ20 ప్రపంచకప్‌లో రోహిత్, కోహ్లీలను ఓపెనర్లుగా బరిలోకి దింపాలన్నాడు."ఈ ఏడాది జూన్‌లో వెస్టిండీస్, అమెరికాలో జరిగే పొట్టి ప్రపంచకప్‌లో రోహిత్‌తో కలిసి విరాట్ ఓపెనింగ్ చేయాలి. న్యూయార్క్, విండీస్ పిచ్‌లపై తొలి ఆరు ఓవర్లలో ఎక్కువ పరుగులు సాధించే అవకాశం ఉంటుంది. విరాట్ ఆటతీరును గమనిస్తే.. జాగ్రత్తగా ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన తర్వాత దూకుడు పెంచుతాడు. టీ20ల్లో గొప్ప స్ట్రైక్ రేట్‌తో ఆడే సత్తా అతడికి ఉంది. 150 స్ట్రైక్ రేట్‌తో అతడు ఆడాలంటే.. పవర్‌ప్లేలోనే అలా చేయగలడు. ఒకవేళ టీమ్ మేనేజ్‌మెంట్ రోహిత్-విరాట్‌లతో ఓపెనింగ్ చేయించాలనుకుంటే.. అఫ్గాన్‌తో జరుగుతున్న టీ20 సిరీస్ నుంచే ఆ విధానాన్ని మొదలెట్టాలి" అని చోప్రా సూచించాడు.

## ఓటీటీలో అదరగొడుతున్న 'టైగర్3'

### సల్మాన్-షారుక్ సీన్ తీశారిలా!

సల్మాన్‌ఖాన్ కథానాయకుడిగా మనీశ్ శర్మ దర్శకత్వంలో రూపొందిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'టైగర్3' కత్రినాకైఫ్ కథానాయిక. నవంబరు 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌నే తెచ్చుకుంది. ముఖ్యంగా సల్మాన్ అభిమానులతో పాటు, యాక్షన్ ప్రియులను అలరించింది. ఇటీవల ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న సంగతి తెలిసిందే. ఇక్కడ కూడా 'టైగర్3' దూసుకుపోతోంది. వివిధ దేశాల్లో రికార్డు స్థాయి వ్యూస్‌ను దక్కించుకుంటోంది. భారత్‌తో పాటు, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, యూఏఈ, సింగపూర్, మలేషియా, ఒమన్, ఖతార్ తదితర దేశాల్లో ఎక్కువ మంది వీక్షిస్తున్న టాప్-10 ఓటీటీ చిత్రాల్లో ఒకటిగా నిలిచింది.యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా వచ్చిన ఈ చిత్రంలో సల్మాన్ తన యాక్షన్‌తో అదరగొట్టారు. షారుక్‌ఖాన్ కూడా అతిథి పాత్రలో మెరిశారు. ఇద్దరూ కలిసి నటించిన యాక్షన్ సీన్స్ సినిమాకే హైలైట్. ఈ క్రమంలో ఇందుకు సంబంధించిన వీఎఫ్ఎక్స్ బ్రేక్ డౌన్ వీడియోను కూడా యశ్ రాజ్‌ఫిల్మ్ ఇటీవల విడుదల చేసింది. సల్మాన్-షారుక్‌ల మధ్య సన్నివేశాలను ఎలా చిత్రీకరించారు? వాటికి వీఎఫ్ఎక్స్ జోడించిన తర్వాత ఎంత థ్రిల్లింగ్‌గా మారాయి? తదితర అంశాలతో కూడిన వీడియో ఆద్యంతం అలరిస్తోంది.మరోవైపు సినీ ప్రేక్షకులు అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్న మూవీ 'టైగర్ వర్సెస్ పఠాన్' సల్మాన్-షారుక్ ఇద్దరూ కలిసి నటించే సినిమా ఇది. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో రూపొందనున్న ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్







## ప్రతి సంక్రాంతికి ఒక మూవీ

హైదరాబాద్: ఇక నుంచి ప్రతి సంక్రాంతికి ఒక సూపర్ హీరో మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తామని దర్శకుడు ప్రశాంత్ వర్మ తెలిపారు. ఆయన దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'హను-మాన్' తేజ సజ్జా కథానాయకుడు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేసి, కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. ఈ సందర్భంగా 'హను-మాన్' విశేషాలతో పాటు, తన తర్వాతి ప్రాజెక్ట్‌ల గురించి ఆసక్తికర విషయాలను ప్రశాంత్ వర్మ ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు."హను-మాన్' చుట్టూ చాలా ఉపకథలు ఉంటాయి. 'నేను ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా' అని ఈ మూవీలో సముద్రఖని పాత్ర చెబుతుంది. మరి హనుమంతుడు రాముడికి ఇచ్చిన మాట ఏంటి? అనేది తర్వాత పార్ట్‌లో చూస్తారు. 'హనుమాన్' కేవలం ఒక భాగం మాత్రమే. దీనికి సీక్వెల్స్, ప్రీక్వెల్స్ చేయాలనే ఆలోచన కూడా ఉంది. షూటింగ్ మొదలు పెట్టినప్పుడు సముద్రఖని పోషించిన విభీషణుడి పాత్ర లేదు. దీన్నొక ఫ్రాంఛైజీలా తీసుకురావాలనుకున్నప్పుడు ఈ పాత్రను క్రియేట్ చేశాం""నా దగ్గర ప్రస్తుతం 12మంది రచయితలు ఉన్నారు. రైటింగ్‌ను ఒక ప్రొఫెషన్‌గా మార్చి వాళ్లతో కలిసి పనిచేస్తున్నా. నాతో ఉన్న వాళ్లు ఎవరూ ఇబ్బంది పడకూడదనే అందరికీ పక్కాగా జీతాలు ఇస్తున్నా. కొన్నేళ్ల కిందటే ఈ పని చేశా. నాకు వచ్చిన ప్రతి ఐడియాను వాళ్లతో పంచుకుంటా. వాళ్లకు వచ్చిన ఆలోచనలను చర్చించి, ది బెస్ట్‌ను సెలక్ట్ చేసుకుంటాం. ఈ ప్రక్రియ నిరంతరం నడుస్తూనే ఉంటుంది. చివరిగా ఏదైతే తీయాలనుకుంటున్నామో దాన్ని మాత్రమే తీస్తాం. ఒకవేళ షూట్ చేసిన తర్వాత దాని కన్నా ఉత్తమ ఆలోచన వస్తే, అది నిజంగా అవసరం అనిపిస్తేనే రీషూట్ చేస్తాం""హనుమాన్'లో విలన్ పాత్రను ఇంకా బాగా చూపించాల్సింది. అందుకోసం చాలా సీన్స్ అనుకున్నాం. బడ్జెట్ పరిమితితో పాటు, వచ్చే పార్ట్ కోసం వాటిని దాచి పెట్టాం. 'హనుమాన్' స్టోరీతో పోలిస్తే,' జై హనుమాన్' మరింత ప్రత్యేకంగా ఉంటుంది. తేజ ఉంటాడు కానీ, పూర్తిగా కనిపించడు. కొత్త పాత్రలు తెరపైకి వస్తాయి. అవేంటో తెలియాలంటే ఇంకొన్ని రోజులు వేచి చూడాలి. అసలు 'జై హనుమాన్' అన్నది వేరే కథ. 'హనుమాన్' ముందుగా తీసి, ఆ తర్వాత దాన్ని చేద్దామనుకున్నాం. ఈ మూవీ షూటింగ్ మొదలైన తర్వాత రెండు కథలను కలి పాం""నేను దర్శకత్వం వహించే ఏ సినిమా అయినా చిత్రీకరణ పూర్తయ్యే వరకూ రిలీజ్ డేట్ ప్రకటించొద్దని నిర్మా తకు చెబుతా. 'కల్కి' విషయంలో జరిగిన పొరపాటు కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నా. ఎందుకంటే ముందు గానే రిలీజ్ డేట్ చెప్పేస్తే, నేను అందుకు తగినట్లు పనిచే యడం కష్టం. అలాగే, 'హను-మాన్' వచ్చే వరకూ 'ప్రశాంత్ సినిమాటిక్ యూనివర్స్' గురించి ప్రకటించకూడదనుకున్నా. ఈ యూనివర్స్‌కు సంబంధించి మొత్తం 20 స్క్రిప్ట్‌లు ఉన్నా యి. ఫస్ట్ ఫేజ్‌లో ఆరుగురు సూపర్ హీరోల సినిమాలు తీస్తాం. అందుకు సంబంధించిన వివరాలు చెప్పడానికి ఇంకా స్త సమయం ఉంది. నాతో పాటు కొత్త దర్శకులు కూడా పరిచయమవుతారు. ప్రశాంత్ సినిమాటిక్ యూనివర్స్ నుంచి ప్రతి సంక్రాంతికి ఒక మూవీ వస్తుంది. 'జై హనుమాన్', 'అధీర'తో పాటు సూపర్ విమెన్ కథలు కూడా వస్తాయి. ప్రస్తుతం మూడు సినిమాలను రెడీ చేస్తున్నాం. అసలు ఈ యూనివర్స్‌తో సంబంధం లేకుండా వేరే సినిమా కూడా ఒకటి చేశా. అది 90శాతం చిత్రీకరణ పూర్తయింది. మరో నెలరోజుల్లో దాన్ని పూర్తి చేసి, ఆ వివరాలు కూడా చెబుతా"

# జనంసాక్షి సినిమా

## హాలీవుడ్‌లో బిజీగా మారిన టాలీవుడ్ చైల్డ్ ఆర్టిస్ట్

మహేశ్ బాబు హీరోగా తెరకెక్కిన 'బ్రహ్మోత్సవం' సినిమాతో చైల్డ్ ఆర్టిస్టుగా పరిచయమై ఆకట్టుకుంది అవంతిక వందనపు.ఆ సినిమాలో ఆయనకు చెల్లిగా నటించిన ఆమె అప్పట్లో మహేశ్‌ను ఇంటర్వ్యూ చేసి గుర్తింపు తెచ్చుకుంది. ఆతర్వాత పలు సినీ వేడుకల్లో వ్యాఖ్యతగా కూడా కనిపించింది. ప్రస్తుతం అవంతిక హాలీవుడ్‌లో వరుస అవకాశాలు సొంతం చేసుకుంటూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. దీంతో ఈ పేరు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఆమెకు సంబంధించిన తెలుగు వీడియోలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి.తెలుగు సినిమాలతో పాటు పలు ప్రకటనల్లో కనిపించిన అవంతిక హాలీవుడ్‌లో సత్తా చాటుతోంది. ఇప్పటికే అక్కడ మంచి గుర్తింపు తెచ్చుకోగా తాజాగా 'మీన్ గర్ల్స్-ది మ్యూజికల్' అనే సినిమాలో కీలకపాత్ర పోషించి అలరించింది. ఈ చిత్రంలో ఆమె నటనను విమర్శకులు ప్రశంసించారు. టీన్ కామెడీ చిత్రంగా 'మీన్ గర్ల్స్-ది మ్యూజికల్' జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో హాలీవుడ్ ప్రముఖ నటులతో కలిసి అవంతిక నటించింది. ఓ పాటలో ఆమె పలికించిన హావభావాలు బాగున్నాయని సినీ ప్రముఖులు పోస్ట్‌లు పెడుతున్నారు. ప్రస్తుతం ఆమె నటించిన మరో రెండు హాలీవుడ్ చిత్రాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. వీటితో పాటు మూడు వెబ్ సిరీస్‌ల్లోనూ అవంతిక నటిస్తోంది.అమెరికాలోని కాలిఫోర్నియాలో పెరిగిన అవంతిక 2014లో ఓ టీవీ ఛానల్ నిర్వహించిన డ్యాన్స్ కార్యక్రమంలో రెండో విజేతగా నిలిచింది. దీంతో ఆమెకు 'బ్రహ్మోత్సవం'లో అవకాశం వచ్చింది. ఆ తర్వాత 'ప్రేమమ్', 'రారండోయ్ వేడుక చూద్దాం', 'బాలకృష్ణుడు', 'అజ్ఞాతవాసి' సినిమాల్లో కనిపించింది.



## బొకే అందుకోవాలంటే భయమేస్తోంది: సమంత

స్టార్ హీరోయిన్ సమంత నటనకు విరామం ప్రకటించి ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ పెట్టారు. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఆమె తాజాగా ఓ అందమైన ఫొటోను షేర్ చేశారు.పువ్వుల బొకే అందుకుంటున్నట్లు ఉన్న చిత్రాన్ని పంచుకున్న సమంత.. వాటిని తాకాలంటే భయమేస్తోందని పేర్కొన్నారు. 'ఇలాంటి బొకేలు చూసినప్పుడు మిశ్రమ భావనలు కలుగుతాయి. ఎందుకంటే నేను పువ్వులను ఇష్టపడతాను. కానీ నా శరీరానికి వీటి వల్ల ఎలర్జీ వస్తుంది. గతంలో ఈ పువ్వుల కారణంగానే నేను ఎమర్జెన్సీ రూమ్‌కు వెళ్లాల్సొచ్చింది. అందుకే వీటిని చూస్తే భయమేస్తుంది' అని రాశారు. ఇది వైరల్‌గా మారడంతో దీన్ని చూసిన వారంతా ఇందులో సమంత చాలా క్యూట్‌గా ఉన్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. గతేడాది 'ఖుషి' తో అలరించిన సమంత త్వరలో 'సిటాడెల్' (ఇండియన్ వెర్షన్) వెబ్‌సిరీస్‌తో సందడి చేయనున్నారు. బాలీవుడ్ నటుడు వరుణ్ ధావన్ మరో కీలక పాత్రధారి. రాజ్, డీకే దర్శకత్వం వహించారు. మరోవైపు, సమంత కొన్ని రోజుల క్రితం నిర్మాతగానూ మారిన సంగతి తెలిసిందే. 'ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్' పేరుతో నిర్మాణ సంస్థను ప్రారంభించినట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. కొత్త ప్రతిభను ప్రోత్సాహిస్తూ.. అర్థవంతమైన, ప్రామాణికమైన, విశ్వజనీనమైన కథల్ని ఈ వేదికపై నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆమెకు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో జోరుగా ప్రచారమవుతోంది. అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'పుష్ప2'లో ఆమె మరోసారి ఐటెమ్ సాంగ్ చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.



# కేటీఆర్‌ను తిడితే పొన్నం ఫీలయితుండు!

- ఎవరి కోసం కరీంనగర్ వదిలి హుస్నాబాద్ వచ్చావ్?
- నిర్మాణాత్మకంగా మాట్లాడితే మాపై వ్యక్తిగత దూషణలు చేస్తారా?
- మంత్రి పొన్నం వ్యాఖ్యలపై బండి సంజయ్ కౌంటర్
- కొత్తకొండ వీరభద్రస్వామిని దర్శించుకున్న బండి సంజయ్
- ఆలయ అభివృద్ధి ఎంపీ నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటన



**భీమదేవరపల్లి, జనవరి 15 (జనంసాక్షి)** : తాను కేటీఆర్ ను తిడితే మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎందుకు కోపం వస్తోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. కేటీఆర్ నోట వెలువడే మాటలే పొన్నం ప్రభాకర మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఎవరి చెబితే కరీంనగర్ ను వదిలి హుస్నాబాద్ పారిపోయారో అందరికీ తెలుసునని వ్యాఖ్యానించారు. తాను నిర్మాణాత్మకంగా సలహా ఇస్తుంటే వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదన్నారు. తను ఓపికను పరీక్షించొద్దని హెచ్చరించారు. ఆదివారం కొత్తకొండ కోరమీసాల వీరభద్రస్వామి ఆలయానికి విచ్చేసిన బండి సంజయ్ కుమార్ కు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. పూజారుల వేద మంత్రోచ్చారణలు, ఆశీర్వాదలయాలో ఆలయంలోకి అడుగుపెట్టిన బండి సంజయ్ వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కొత్తకొండ ఆలయ అభివృద్ధి కోసం ఎంపీ నిధుల నుండి రూ. 5 లక్షలు మంజూరు చేస్తున్నానని, సరిపోకపోతే మరో రూ.5 లక్షలిస్తానని తెలిపారు. అయోధ్య అక్షింతలను రాజకీయం చేయడం తగదన్నారు. పొన్నం విమర్శలకు జవాభిస్తూ పొన్నం మితిమీరిపోతున్నడని, కేటీఆర్ ను తిడితే పొన్నంకు ఎందుకు కోపం వస్తుంది? అని ప్రశ్నించారు. 'కరీంనగర్‌ను వదిలి హుస్నాబాద్‌కు ఎందుకు పోయిండు? ఎవరు చెబితే పోయిండో తెల్వదా? బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏం మాట్లాడితే ఆయన అదే మాట్లాడుతున్నడు. కేటీఆర్ మాటల వల్ల బీఆర్ఎస్ నాశనమైతే.. పొన్నం వల్ల కాంగ్రెస్ నాశనమయ్యే పరిస్థితి. నేను కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే కుట్ర జరుగుతోంది.. జాగ్రత్తగా ఉండాలని నేను సలహా ఇస్తే.. అడ్డదిడ్డంగా మాట్లాడితే ఎట్లా? నేను నిర్మాణాత్మకంగా మాట్లాడితే వ్యక్తిగత ఆరోపణలు చేస్తారా? బండి సంజయ్ కొడుకు కొత్త బట్టలు వేసుకుంటున్నాడు. కొత్త బండి ఎట్ల కొనుక్కున్నడని దిగజారి మాట్లాడుతున్నరు. కటౌట్లు ఎట్లా కడుతున్నడని అంటున్నరు. ఇదేం పద్దతి? బండి సంజయ్ పిల్లలు బట్టలేసుకోవద్దు, బండి కొనద్దా? నేను ఎంపీని కాదా? కటౌట్లు కట్టుకోవద్దా? ఇంత దుర్మార్గమా?' అని ప్రశ్నించారు. 'వాళ్ల లెక్క నేను వ్యక్తిగత విమర్శలు చేయను. నేను సిద్ధాంతం కోసం, పార్టీ కోసం, ప్రజల కోసం కొట్లాడే వ్యక్తిని. ప్రజా సమస్యలపై కొట్లాడి జైలుకు పోయిన చరిత్ర నాది. అధికారంలో ఉన్నా పోయినా సమాజం గౌరవించేలా ఉండాలే అహంకారంతో మాట్లాడితే సమాజాం అసహ్యించుకుంటుందనే విషయాన్ని గుర్తుంచుకుని రాష్ట్రాభివృద్ధి కోసం ప్రజల కోసం పనిచేద్దామని నేను చెబుతుంటే అడ్డగోలుగా మాట్లాడతారా?' ఎంపీగా ఎక్కడి నుండి పోటీ చేస్తారనే ప్రశ్నకు.... 'నేను ఎక్కడ పోటీ చేయాలనేది బీజేపీ అధిష్టానం నిర్ణయం. పార్టీ నిర్ణయమే నాకు శిరోధార్యం. కేంద్రంలో మళ్లీ రాబోయేది బీజేపీ ప్రభుత్వమే. 350 సీట్లకుపైగా బీజేపీ కైవసం చేసుకోబోతోంది. ఎన్డీఏ పక్షాలతో కలిసి 400 వందల సీట్లకుపైగా గెలవబోతోంది. గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మోదీ ప్రభుత్వమే ఉండాలని ప్రజలంతా కోరుకుంటున్నా. కేంద్రంలో ఏర్పడేది మోదీ ప్రభుత్వమే కాబట్టి ప్రజలంతా బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుకుంటున్నా' కోరారు.

# ఉమ్మడి పాలమూర్ జిల్లాలో రామన్ పాడ్ ప్రాజెక్ట్ నీటిని విడుదల చేయండి




- రైతాంగం కోసం సత్వరం చర్యలు తీసుకోండి
- సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాలు
- రామన్ పాడ్ ప్రాజెక్ట్‌ను సందర్శించిన మంత్రి

**వనపర్తి బ్యూరో, జవనరి 14 (జనంసాక్షి)** : ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రైతాంగానికి ఖరీఫ్ పంట చివరి తడికి నీళ్లు అందించాలని, అందుకు అవసరమైన నీటిని రామన్ పాడ్ జలాశయం నుంచి విడుదల చేయాలని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ పంటకు సరిపడా నీరులేక పంటలు ఎండిపోతున్నాయని , కనీసం చివరి తడికైనా నీటిని విడుదల చేయాలని పలువురు రైతులు మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో ఆదివారం మంత్రి జూపల్లి కృష్ణారావు... రామన్ పాడ్ ప్రాజెక్ట్ ను సందర్శించి, జలాశయంలో నీటి లభ్యతపై నీటిపారుద శాఖ అధికారులను ఆరా తీశారు. వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా, పంట చివరి తడికి సాగు నీరందేలా సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. జూరాల నుంచి రామన్ పాడ్ - గోపాల్ దిన్నె వరకు అమరచింత, ఆత్మకూర్, మదనాపురం కొత్తకోట, పెబ్బేరు, శ్రీరంగపురం, వీపనగండ్ల, చిన్నంబావి మండలాలకు లెఫ్ట్ కెనాల్ ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీరు సమకూరుతుంది బీమా ఎత్తిపోతల పథకం ద్వారా కొత్తకోట, శ్రీరంగపురం, వీపనగండ్ల, చిన్నంబావి, పెంట్లవెల్లి మండలాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు సమకూరుతుంది. అయితే వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రాజెక్ట్ లో నీటి లభ్యత తక్కువగా ఉంది. దీంతో కనీసం చివరి తడికి నీరందంచాలని రైతులు కోరుతున్నారు. ఖరీఫ్ పంట చివరి తడికి నీటిని విడుదల చేయాలని మంత్రి అధికారులను ఆదేశించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సత్యశీల రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ ఆఖరి పంట వరకు సాగునీరు వదలండి

**వీపనగండ్ల, జనవరి 15(జనం సాక్షి)** : ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రైతాంగానికి ఖరీఫ్ పంట చివరి తడికి సాగునీరు అందించాలని, అందుకు అవసరమైన నీటిని రామన్ పాడ్ జలాశయం నుంచి విడుదల చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ పంటకు సరిపడా నీరులేక పంటలు ఎండిపోతున్నాయని , కనీసం చివరి తడికైనా నీటిని విడుదల చేయాలని పలువురు రైతులు మంత్రి దృష్టికి సమస్యను చెప్పడంతో రామన్ పార్ట్ ప్రాజెక్టు సందర్శించడం జరిగింది. ఆదివారం మంత్రి జూపల్లి కృష్ణారావు రామన్ పాడ్ ప్రాజెక్ట్ ను సందర్శించి, జలాశయంలో నీటి నిల్వ పై నీటిపారుద శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా, పంట చివరి తడికి సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. జూరాల నుంచి రామన్ పాడ్ - గోపల్ దిన్నె వరకు అమరచింత, ఆత్మకూర్, మదనాపురం కొత్తకోట, పెబ్బేరు, శ్రీరంగపురం, వీపనగండ్ల, చిన్నంబావి మండలాలకు లెఫ్ట్ కెనాల్ ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీరు సమకూరుతుంది అని,బీమా ఎత్తిపోతల పథకం ద్వారా కొత్తకోట, శ్రీరంగపురం, వీపనగండ్ల, చిన్నంబావి, పెంట్లవెల్లి మండలాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు సమకూరుతుంది, అయితే వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రాజెక్ట్ లో నీటి నిల్వ తక్కువగా ఉన్నందువలన రైతులక్కు అవసరం మేరకు నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ పంట చివరి తడికి నీటిని విడుదల చేయాలని మంత్రి అధికారులను ఆదేశించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సత్యశీల రెడ్డి, రామచంద్రారెడ్డి, బీచుపల్లి యాదవ్, కృష్ణ ప్రసాద్, ఈదన్న, ఆయా మండలాల ప్రజాప్రతినిధులు అధికారులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రిల్ హౌస్‌లో షవర్మ తిన్న నలుగురికి అస్వస్థత



**అల్వాల్, జనవరి 14 (జనంసాక్షి)** : లోతుకుంటలోని గ్రిల్ హౌస్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో షవర్మ తిని నలుగురు యువతి యువకులకు అస్వస్థతకు గురైన సంఘటన అల్వాల్ మున్సిపల్ పరిధిలో జరిగింది. షవర్మ తిన్న వినియోగదారులకు వాంతులు విరోచనాలు తీవ్రం అవ్వడంతో కొంపల్లిలోని హర్ష హాస్పిటల్ కు తరలించినట్లు బాధితులు తెలిపారు. ఇదే ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో గతంలో షవర్మా తిని ఒక వ్యక్తి మృతి చెందగా పలువురు ఫుడ్ పాయిజన్ తో ఆసుపత్రి పాలైన ఘటనలు కూడా ఉన్నాయని స్థానికులు ఆరోపించారు. ఈ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ (హెూటల్) మధ్య రాత్రి వరకు నడుస్తుందనే ఆరోపణలు పిర్యాదులు కూడా ఉన్నాయి.సంబంధిత అధికారులు పట్టించుకోని చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో వెన్నుపోటుదారులు!

- నా వెంటే ఉంటూ ప్రత్యర్థులతో చేతులు కలిపి నన్ను ఓడించాలని చూశారు!
- సంచలనం రేపిన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వాఖ్యలు



**మంథని, జనవరి 14 (జనంసాక్షి)** : కాంగ్రెస్ పార్టీలో వెన్నుపోటు దారులు ఉన్నారని.. తన వెంటే ఉంటూ ప్రత్యర్థులతో చేతులు కలిపి తనను ఓడించాలని చూశారని పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేసిన వాక్యాలు సంచలనంగా మారాయి. శనివారం రాత్రి మంథని నియోజక వర్గం పరిధిలోని తూర్పు డివిజన్ లోని కాటారం మల్హార్ మండలాల్లో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో ఉంటూ నాకే వెన్నుపోటు పొడవాలని చూసిన వారిని ఎవర్ని మర్చిపోలేనని, పేరు పేరు నా తెలుసు అల ఎవరు చేశారో అని అన్నారు. అయినప్పటికీ భగవంతుడు ఉన్నాడని... తమ నాయకత్వం పై నమ్మకంతో భారీ మెజార్టీతో తనను గెలిపించిన మంథని నియోజకవర్గ ప్రజలందరికీ మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఇది ఇలా ఉంటే కాంగ్రెస్ పార్టీలో వెన్నుపోటు దారులు ఎవరని, వారిపై మంత్రి శ్రీధర్ బాబు ఎలాంటి యాక్షన్ తీసుకుంటారో అన్నది హాట్ టాపిక్ గా మారింది.

# ప్రజా సమస్యలపై నిరంతరం గళమెత్తే 'జనంసాక్షి'

## ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా



**ఎల్బీనగర్, జనవరి 14 (జనంసాక్షి)** : నిజాన్ని నిర్భయంగా వ్రాసి సమస్యలను పరిష్కరించే దిశగా జనం కోసం జనం సాక్షి పత్రిక పనిచేస్తుందని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. ఆదివారం నాడు హైదరాబాదులోని నాగోల్ లో ఆయన స్వగృహంలో జనం సాక్షి నూతన ఆంగ్ల సంవత్సర - 2024 క్యాలెండర్,నీ , రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షులు నెల్లోజు సాల్వాచారి, జనం సాక్షి సీనియర్ జర్నలిస్ట్ బాణాల మధుసూదనా చారి లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస గుప్తా మాట్లాడుతూ దినపత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారధిగా ఉండి పని చేయాలని అన్నారు. జనం సాక్షి పత్రిక ప్రజలకు ఎంతో చేరువైందని పత్రికా రంగంలో నూతన ఉరవడికి శ్రీకారం చూపెట్టి పత్రికలో వస్తున్న కథనాలు అందరిని చదివించేలా కృషి చేస్తున్నాయన్నారు. రానున్న రోజులలో పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అదేవిధంగా సంక్రాంతి పండుగ పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు, కార్యకర్తలకు నాయకులకు శ్రేయోభిలాషులకు, మీడియా మిత్రులకు ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సరదాల సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సుఖశాంతులు వెలుగులు నెలకొల్పాలని భగవంతుని కోరుకున్నారు.

# నల్లమల్ల చెంచులతో ప్రధాని మోడీ వర్చువల్ సమావేశం

- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్



**అచ్చంపేట, జనవరి 14 (జనంసాక్షి)** : దేశవ్యాప్తంగా మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయమహా అభియాన్ యోజన పథకంలో భాగంగా సోమవారం 15వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గిరిజన ప్రాంత చెంచులతో వీడియో కాన్ఫరెన్స్ వర్చువల్ ద్వారా సమావేశం కానున్నారని ఆదివారంనాడు జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ తెలిపారు. ప్రధానమంత్రి వర్చువల్ సమావేశమ్ అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో సోమవారం ఉదయం 12 గంటల కు ప్రారంభం అవుతున్నందున సుమారు 88 గ్రామాలకు చెందిన చెంచు లబ్ధిదారులందరూ ఉదయం 10 గంటలకే మన్ననూరు వేదిక వద్దకు సకాలంలో హాజరు కావాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని వర్చువల్ సమావేశానికి మన్ననూర్ గురుకుల పాఠశాల ప్రాంగణంలో అవసరమైన సామగ్రి ఏర్పాట్లను గిరిజన సంక్షేమ అధికారులు ఏర్పాటు చేశారని తెలిపారు,ఈ సమావేశానికి జిల్లాలోని ప్రజాప్రతినిధులు అధికారులు హాజరవుతారని తెలిపారు.












Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105